# నవతెలంగాణ

## తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ప్రత్యేక సంచిక

హైదరాబాద్ | శుక్రవారం     12 పేజీలు | 02 జూన్ - 2023


# ఉద్యమ పోరాటాల ఫలితమే నేటి రాష్ట్ర అవతరణ దినోత్సవం




(ఐనేని భగవంత్ రావు)

ఆరు దశాబ్దాల కాలంగా మూడు దశలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాలకుల స్వార్ధ రాజకీయాలకు అన్నింటిలో వివక్షతకు గురి కావడంతో ఉద్యమాలను చేపట్టగా ఎంతోమంది ప్రాణ త్యాగాలు, పోరాటాల ఫలితమే నేడు మనం జరుపుకుంటున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి నేటితో 9 ఏండ్లు పూర్తి చేసుకుని వదో సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. సరిగ్గా ఇదే రోజు 2014 జూన్ 2న దేశంలో 29 వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది.

### మూడు దశల్లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం

1960 నుంచి 2014 వరకు పలు దశలలో జరిగిన తెలంగాణ ఉద్యమాల్లో వందలాదిమంది ప్రాణ త్యాగాలు చేశారు. భాషా ప్రాతిపదికన 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడే సమయంలో అందులో భాగమైన తెలంగాణ ప్రాంతం 58 ఏండ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయి ప్రత్యేకంగా ఏర్పడింది. అయితే ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రధానంగా మూడు దశలు కనిపిస్తాయి 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడే సమయంలోనే ఆంధ్రప్రదేశ్‌లో తమ ప్రాంతాన్ని కలపవద్దని అప్పట్లోనే వ్యతిరేకత వినిపించడం మొదటి దశ. ఇక 1960లో ముల్కీ నిబంధనలను ఉల్లంఘించి నందుకు అప్పుడు ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమం రెండో దశగా చెప్పుకోవచ్చు. ఇక 1990ల తర్వాత కనిపించిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మూడో దశగా చెబుతారు. మూడో దశలో జరిగిన తెలంగాణ ఉద్యమం కీలకంగా మారింది. అధికారంలో సరైన ప్రాధాన్యత, నిధుల కేటాయింపుల్లో వివక్షత, ప్రాంతీయ వెనుకబా టుతనం ఈ మూడు అంశాలు ప్రధాన కారణంగా నిలిచాయి. ఇక 2009లో నవంబర్ 29న ప్రస్తుత తెలంగాణ సీఎం కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది. ప్రజలలో రాష్ట్ర సాధన ఆకాంక్షను మరింత బలోపేతం చేసి సబ్బండ వర్ణాలు ఉద్యమించేలా చేసింది. విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, సామన్య ప్రజలు అంతా ఒక్కటై 'జై తెలంగాణ' నినాదంతో ముందుకు సాగారు. పలు రకాల కార్యక్రమాలతో ఉద్యమ వేడిని కొనసాగించారు. దాంతో 2010లో శ్రీకఅష్ణ కమిటీ ఏర్పాటై ఆరు ప్రతిపాదనలు చేసింది. అనంతరం 2013 జూలై 30న ప్రత్యేక తెలంగాణ కోసం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం చేయగా 2013 అక్టోబర్ 3న మంత్రి మండలి ఆమోదం లభించింది. 2014 ఫిబ్రవరి 18 తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు లోక్‌సభలో లోక్‌సభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభలో ఆమోదం పొందింది. అనంతరం మార్చి 1న రాష్ట్రపతి సంతకం చేశారు. దాంతో 2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నూతనంగా అవతరించింది.

### రాష్ట్ర ఏర్పాటు తర్వాత అభివృద్ధి

ఇక రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన రాజకీయ ఆర్థిక అభివఅద్ధికి, ప్రాంతీయ గుర్తింపులు ,అభివఅద్ధి ఆకాంక్షలు, వ్యవసాయం, నీటిపారుదల అభివఅద్ధి, ఉద్యోగ కల్పన, ప్రజా సాధికారత ప్రజాస్వామ్యాల ఆధారంగా విశ్లేషించుకోవాలి. ఉద్యమ నేపథ్యంలో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర సమితి( నేడు బీఆర్ఎస్) ప్రధాన రాజకీయ పార్టీగా ఆవిర్భవించింది. ప్రత్యేక రాష్ట్రంలో అధికారంలో వచ్చి 9 ఏండ్లుగా పాలన కొనసాగిస్తోంది. తెలంగాణ ఉద్యమం యావత్ సాంస్కఅతిక నేపథ్యంతో సాగింది. అలాగే ఉద్యమం అంతా పాటలు, కథల తో నిండిపోయింది. తెలంగాణ సాంస్కఅతి వైభవానికి బోనాలు, బతుకమ్మ పండగలు ప్రతీకలుగా మారిపోయాయి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగను పూర్తిస్థాయిలో రాష్ట్ర పండుగ గా మార్చేశారు. కేవలం తెలంగాణ ప్రాంతంలోనే కాకుండా తెలంగాణ ప్రాంత వాసులు నివసిస్తున్న ఇతర రాష్ట్రాలతో పాటు అమెరికా ,ఆస్ట్రేలియా ,న్యూజిలాండ్ దేశాలలో కూడా బతకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.

తెలంగాణలో సాగునీటి వనరులను పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయలాంటి నీటిపారుదల పథకాలకు శ్రీకారం చుట్టింది. చెరువుల మీద ఆధారపడే వ్యవసాయానికి ధన్నుగా నిలిచే క్రమంలో గ్రామీణ చెరువులను పూడిక తీయించడం మరమ్మత్తులు చేయించడం లాంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టింది. సమైక్య పాలకులు పాలనలో ఈ చెరువులను మిగతా 2వ పేజీలో..

# ఉద్యమ పోరాటాల ఫలితమే..

(మొదటి పేజీ తరువాయి)

పట్టించుకున్న పాపాన పోలేదని దీంతో తెలంగాణ ప్రాంతంలో కరువు కళా నృత్యం చేసింద నే ఆరోపణలు కూడా లేకపోలేదు.మిషన్ కాకతీయ వల్ల వ్యవసాయ ఉత్పత్తులలో భారీ పెరుగుదల కనిపిం చింది. అదేవిధంగా రైతుబంధు ,రైతు బీమా లాంటి పథకాలతో అన్నదాతలకు రాష్ట్రం అండగా నిలిచిందని చెప్పవచ్చు. కానీ కౌలు రైతులను కూడా ఈ పథకంలో భాగస్వాములను చేయలేకపోవడం, ధనిక వర్గాలకు కూడా ఈ పథకాల అమలు పరచడం లాంటి అంశాలు పలు విమర్శలకు దారితీస్తున్నాయి.

ఆర్థిక ప్రగతిని సాధించడం కోసం మౌలిక సదుపాయాల విస్తరణ పై కూడా ప్రభుత్వం దష్టి సారించింది. హైదరాబాద్ నగరం లో ఐటీ రంగానికి వెన్నెముకగా నిలుస్తుండగా వీటితోపాటు ఫార్మా ,టెక్స్టైల్ సిటీలు పారిశ్రామిక అభివద్ధికి తోడ్పడుతున్నాయి. ఇక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణలో 10 జిల్లాలు ఉండగా పాలన వికేంద్రీ కరించడంతో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 33 జిల్లాలకు విభజించింది.

ప్రతీ పేదవాడికి విద్య వైద్యరంగం అందుబాటులో ఉండాలి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నా నేటికీ రాష్ట్రంలో



మెరుగైన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు లేకపోవడం పట్ల తెలంగాణ ప్రజలు కాస్త నిరాశ నిస్పహలకు లోనవుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్ష మేరకు ప్రతీ పేదవాడికి విద్య వైద్యరంగం అందుబాటులో ఉండే విధంగా, అదేవిధంగా ఉపాధి అవకాశాలకు పెద్దపీట వేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే మనం సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి సార్ధకత ఉంటుందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.




# రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు అంతా సిద్ధం



- కలెక్టర్ అమోయ్ కుమార్

**నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి అంతా సిద్ధం చేసినట్టు కలెక్టర్ అమోయ్ కుమార్ తెలిపారు. 2వ తేదీ (శుక్రవారం) నుంచి 22వ తేదీ వరకు 21 రోజుల అంగరంగ వైభవంగా రోజుకు ఒక కార్యక్రమం చొప్పున నిర్వహించేందుకు ఇప్పటికే పూర్తి కార్యాచరణ సిద్ధం చేసి అందుకు అధికారులకు అప్పగించినట్టు పేర్కన్నారు. ఈ మేరకు ఇప్పటికే జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం రంగురంగుల విద్యుద్దీ పాలతో అందంగా అలంకరించారు. శుక్రవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించనున్నారు. దీనికిగాను ఉదయం 8.20 గంటలకు కీసర చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్మారకచిహ్నాం వద్ద అమరవీ రులకు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం శామీర్‌పేట్ సమీకత జిల్లా అధికారుల కార్యాలయ ప్రాంగణం ఆవరణలో ఉదయం 9 గంటలకు మంత్రి మల్లారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించి దశాబ్ది ఉత్సవ సందేశం ఇస్తారన్నారు. అవార్డుల ప్రధానోత్సవం అనంతరం వందన సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.




# ఇక యూడీఐఎస్‌ఈ ప్లస్‌లోనే స్కూళ్ల సమగ్ర సమాచారం

- కొనసాగుతున్న డాటా అప్లోడింగ్ ప్రక్రియ

**నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్**

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పాఠశాలలు, వాటిలోని మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు సంబంధించిన సమగ్ర సమాచాం ాన్ని కేంద్ర ప్రభుత్వ ఆమోదిత వెబ్ సైట్ యూడీఐఎస్‌ఈ ప్లస్(యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడుకేషన్) లో పొందు పరిచే ప్రక్రియ చురుకుగా కొనసాగుతోంది. ఇప్పటికే జిల్లాలో దాదాపుగా 59 శాతం శాతం డాటా అప్లోడింగ్ ప్రక్రియ పూర్తికాగా మిగిలిన డాటాను త్వరగా పొందు పరిచేందుకు విద్యా శాఖ చర్యలు తీసుకుంటోంది.

**యూడీఐఎస్‌ఈ ప్లస్ ఉద్దేశం**

జిల్లాలోని పాఠశాలలు, వాటిలో అందుబాటులో ఉన్న సదుపా యాలు, విద్యార్థులకు సంభందించిన మొత్తం వివరాలను ఒకే వెబ్‌సైట్ లో పొందుపరచటం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందుబాటులోకి తీసుకురావాలన్నదే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఇంతకు ముందు ఈ వివరాలన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సర్వర్ లో అందుబాటులో ఉండేవి. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని అమలులోకి తీసుకువస్తున్న నేపథ్యంలో భాగంగా ఈ నూతన వెబ్ సైటును తీసుకువచ్చినట్టు స్పష్టమౌతోంది. దీనితో అన్ని వివరాలు ఈ వెబ్‌సైట్‌లోనే లభించే అవకాశం ఉంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ వెబ్ సైట్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి ఉపయోగించుకునే అవకాశం ఉంది.

**మౌలిక సదుపాయాల అప్లోడింగ్ పూర్తి**

కాగా, జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాల వివరాలను యూడీఐఎస్‌ఈ ప్లస్‌లో పొందు పరిచే ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. ఇందులో తరగతి గదులు, డ్యుయల్ డెస్కులు, టాయ్ లెట్‌లు, డిజిటల్ బోర్డ్స్, కంప్యూటర్స్‌కు తదితర వివరాలు ఉన్నాయి.

**స్కూళ్ల సమాచారం - అప్లోడింగ్**

మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు స్కూళ్లు అన్ని కలిపి మొత్తం 2,214 ఉన్నాయి. ఇందులో ఇప్పటివరకు 917 స్కూళ్లకు సంభందించిన వివరాలను వెబ్ సెట్ లో పొందుపరిచారు. ప్రస్తుతం మరో 720 స్కూళ్ల వివరాలను పొందుపరిచే ప్రక్రియ సాగుతోంది. మిగిలిన వాటిని కూడా ఆ వెంటనే మొదలు పెట్టనున్నారు.

**విద్యార్థులకు సంబంధించిన వివరాలు**

జిల్లాలో ప్రయివేట్ ప్రభుత్వ పాఠశాలల్లో కలిపి మొత్తం 7,61,107 మంది విద్యార్థులున్నారు. ఇందులో ఇప్పటివరకు 4,47,469 మంది విద్యార్థులకు సంబందించిన సమాచారం ముఖ్యంగా పేర్లు,ఆధార్ వివరాలు, సెల్ ఫోన్ నెంబర్, తో సహా ఉపాధ్యాయులు, ఇతర వనరుల సంభందించిన సమాచారం ఈ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తున్నారు.

**పనిలో సిబ్బంది**

జిల్లా విద్యా శాఖ లోని హెడ్ మాస్టర్లు, సీఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్స్, ఎం.ఐ. ఎస్. కో ఆర్డినేటర్ ఈ డాటాను పొందు పరిచే కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారు.

**వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉపయోగం**

కేంద్ర మానవ వనరుల శాఖ ప్రతి ఏటా దేశ వ్యాప్తంగా విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులు చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా విద్యారంగ అభివృద్ధికి చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ఎక్కడ ఏది అవసరమో ఈ యూడీఐఎస్‌ఈ ప్లస్ వెబ్ సైట్ సమాచారాన్ని ఉపయోగించుకునే నిధులు కేటాయించే అవకాశం ఉంది. ముఖ్యంగా అదనపు తరగతి గదులు, ఉపాధ్యాయ పోస్టులు, టాయిలెట్లు, బాత్ రూంలు, ఇతర మౌలిక సదుపాయాలు అన్ని కూడా ఇందులో పొందుపరిచిన సమాచారం ఆధారంగానే కేటాయించే అవకాశం ఉందని విద్యా శాఖ అధికారుల అభిప్రాయం.

### ప్రక్రియ చురుకుగా కొనసాగుతోంది.



జిల్లాలో పాఠశాలలకు చెందిన సమగ్ర సమాచారం యూడీఐఎస్‌ఈ ప్లస్‌లో నిక్షిప్తం చేసి ప్రక్రియ చురుకుగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు దాదాపుగా 59 నుంచి 60 శాతం డాటాను పొందు పరిచారు. మిగిలిన సమాచారం త్వరలో పొందు పరుస్తాం. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ యూడీఐఎస్‌ఈ ప్లస్ డాటా ఆధారంగానే విద్యార్థులకు బుక్స్, యూనిఫాంలు, అదనపు తరగతి గదులు, గ్రాంట్స్ మంజూరు చేసే అవకాశం ఉంది. **- జిల్లా విద్యా శాఖ అధికారి ఐ.విజయ కుమారి**




# భాగ్యనగర్‌లో అద్భుతాలు



(రత్నాకర్)

తెలంగాణ వచ్చిన తర్వాత గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు శివారు ప్రాంతాలల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తోపాటు టూరిజం గతంలో ఎన్నడూ లేని విధంగా శరవేగంగా మారుతోంది. హైదరాబాద్‌లో అనేక పర్యాటక



ఆకర్షణలు, ఎకో పార్కులు, కొత్త ఐటీ పార్కులు, వంతెనలు, సబ్‌వేలు, ఫ్లైఓవర్‌లతో కొత్త ఆకర్షణలు రూపుదిద్దుకున్నాయి.

1) తెలంగాణకు ప్రధాన ఆకర్షణ, హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద తెలంగాణ సచివాలయం.

2) 125 ఫీట్ల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

3) బన్సీలాల్‌పేట్‌లోని 17వ శతాబ్దపు పాత స్టెప్‌వెల్ అద్భుతమైన మేక్‌ఓవర్, లైట్లతో పునరుద్ధరించారు.

4) రాయదుర్గం సరస్సును గ్రీన్ పార్కుతో పునరుద్ధరించారు. దీనికి



'మల్కం చెరువు పార్కు' అని పేరు పెట్టింది. ఈ పార్క్ పిల్లల కోసం కొన్ని కార్యకలాపాలు, వాకింగ్ కు ఉపయోగిస్తున్నారు.

5) మైండ్ స్పేస్ జంక్షన్‌కి ఆనుకుని, కొత్త 'ఐటీ' స్పేస్‌ను అభివృద్ధి చేశారు. దీనికి నాలెడ్జ్ సిటీ అని పేరు పెట్టారు. ఇక్కడే లైటింగ్‌తో కొత్త 'టీ-హబ్' ఉంది.

6) రహేజా ఐటీ పార్క్ అని కూడా పిలువబడే మైండ్ స్పేస్ గత 3 సంవత్సరాలలో చాలా అభివృద్ధి చెందింది.'ఐక్యా' స్టోర్ ఒక ప్రధాన ఆకర్షణ, మైండ్ స్పేస్ జంక్షన్‌లో అండర్‌పాస్, ఎలివేటెడ్ రోడ్లతోపాటు



మెట్రిక్ సింక్రోనీ రైల్వే స్టేషన్ ఉన్నాయి.

7) దుర్గం చెరువు లేక్ పార్క్ వద్ద ఉన్న కేబుల్ బ్రిడ్జ్ హైదరాబాద్‌లోనే అద్భుతం.

8) కమాండ్ కంట్రోల్ సెంటర్ హైదరాబాద్‌లో చూడాల్సిన మరో అద్భుతం.







# సకల సౌకర్యాలతో వైకుంఠదామాలు

స్మశాన వాటిక అంటే ప్రతి ఒక్కరికీ భయం, గుబులు పుట్టిస్తుంది. ఇది ఒకప్పటి మాట తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా వైకుంఠధామాలను తీర్చిదిద్దారు. మానవుల చివరి మజిలీలో పాల్గొనే వారికి సకల వసతులు కల్పిస్తూ ఆధునిక పద్ధతిలో పచ్చదనంతోపాటు సకల సౌకర్యాలతో నగరంలో వైకుంఠదామాలను ఆహ్లాదకరంగా ఉండేలా సుందరీకరించారు.



# ఎల్బీనగర్ చౌరస్తాకు శ్రీకాంతాచారి పేరు



తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆత్మహత్య చేసుకున్న శ్రీకాంతాచారి పేరును ఎల్బీనగర్ చౌరస్తాకు, అదే విధంగా ఎల్బీనగర్ కుడి వైపు ఫ్లైఓవర్‌కు మాల్ మైసమ్మ పేరును పెడుతున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు ఫ్లై ఓవర్‌ను రాష్ట్ర మున్సిపల్, పరిపాలన పట్టణ అభివద్ధి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు ప్రారంభిం చారు. ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్య అధిగమించేందుకు ఫ్లైఓవర్, ప్రజారవాణాను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్ వరకు మెట్రో రైలు పొడిగించడం అదేవిధంగా హయత్ నగర్ వరకు మెట్రో రైలు మార్గాన్ని నిర్మాణం, అక్కడి నుండి శంషాబాద్ విమానాశ్రయం వరకు కలపడం జరుగుతుందన్నారు.

## నాగారం మున్సిపాలీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



**నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్**

నాగారం మున్సిపాల్టీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. మున్సిపల్ పరిధిలో మూడేండ్లలో ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. నాగారం మున్సిపల్ పాలకవర్గం ఏర్ప డిన మూడేండ్లలో రూ. 66 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని, మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలోని పలు కాలనీల్లో రూ. 8 కోట్లతో సీసీ రోడ్లు, రూ. 7 కోట్లతో అంతర్గత మురికి కాలువలు, రూ.5 కోట్లతో బీటీ రోడ్లును నిర్మించి ప్రజల ఇబ్బందులు తొలగించామని అన్నారు. రూ.15 కోట్లతో పార్కులు, కమ్యూనిటీ హాళ్లకు ప్రహరీలు చేపట్టి వివిధ కాలనీల వాసులకు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. మున్సిపాల్టీలో రూ. 4.5 కోట్లతో నిర్మించనున్న మార్కెట్ పనులు జరుగుతున్నాయని, నాగారం, రాంపల్లిలో నాలుగు చోట్లు రూ. 3 కోట్లతో వైకుంఠదామాల అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. చెత్త సేకరణకు రూ. కోటి 32 లక్షలతో ట్రాక్టర్లు, ఆటోలు కొనుగోలు, రూ. 50 లక్షలతో చేపట్టిన జంక్షన్ పనులు పూర్తి చేశామని చెప్పారు. రూ.13 కోట్లతో హరితహారం, స్వచ్ఛ సర్వేక్షణ్, ఇతర పనులు చేసినట్టు తెలిపారు. బాక్స్ డ్రైన్ పనులకు రూ. 8 కోట్లు, సీసీ రోడ్లకు రూ. కోటి 30 లక్షలు, అంతర్గత మురికి కాలువ పనులకు హెచ్ఎండీఏ రూ. 60 లక్షలు నిధులు కేటాయించగా పనులు త్వరలో మొదలు కాను న్నాయని, మున్సిపాల్టీలో రూ. 8.5 లక్షలతో స్వర్గలోక వాహనాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మున్సిపాల్టీలో నిరంతరం నిఘా కోసం రూ.32 లక్షలతో సీసీ కెమెరాలు ఏర్పాటు, ఐకాం కంపెనీ సహకారంతో స్వీపింగ్ మెషన్ కోనుగోలు చేశామని అన్నారు. రూ.40 లక్షలలో మున్సిపాల్టీలలో నాలుగు బస్తీ దవాఖానల ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.

## సోనియా గాంధీ కల నెరవేరుస్తాం

- కాంగ్రెస్ దమ్మాయిగూడ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాస్ రెడ్డి



**నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్**

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన గొప్ప వ్యక్తి సోనియా గాంధీ అని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చినందుకు గాను రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ దమ్మాయిగూడ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. దమ్మాయిగూడ మున్సిపాల్టీ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తున్నదని దుయ్యబట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నాయని పేర్కొన్నారు .రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద , మధ్య తరగతి ప్రజల బతుకులు బాగుపడతాయని అన్నారు . కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు కార్యకర్తలు అందరూ కష్టపడి పని చేయాలన్నారు. సోనియా గాంధీ కల నెరవేరుస్తామన్నారు.

## గ్రేటర్ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం

(రత్నాకర్)



గ్రేటర్ హైదరాబాద్ నగర వ్యాప్తంగా పచ్చదనంతో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేందుకు విస్తతంగా మొక్కలు నాటడం మూలంగా పచ్చదనం పెరిగింది. ట్రీ సిటీ ఆఫ్ హైదరాబాద్ అవార్డ్ లభించింది. 23 శాతం నుంచి ,33 శాతం అటవీ విస్తీర్ణం పెరిగింది. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా నగరంలో ప్రతీ సంవత్సరం మొక్కలు నాటి నగర వాసులకు చక్కిటి వాతావరణం అందిస్తున్నారు.పచ్చదనంతో నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణతో పాటు వినోద భరీత ప్రయోజనాలు కల్పించేందుకు నగర్ వ్యాప్తంగా పలుథీమ్ పార్కులను జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసింది. నగర వ్యాప్తంగా 132 కోట్ల రూపాయల వ్యయం తో 57 థీమ్ పార్కుల ను చేపట్టారు. ఎల్‌బీనగర్, చార్మినార్, ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, సికింద్రాబాద్ 6 థీమ్ పార్కులు అందుబాటులోకి వచ్చాయి. ఈ థీమ్ పార్క్‌లు వినోదం, పచ్చదనం అందుస్తునే, ప్రజల ఉత్తేజకరమైన ఆనందం వినోదాన్ని అందిస్తోంది. అలాగే పట్టణ పౌరులకు ట్రీ పార్క్‌లను జీహెచ్ఎంసీ పరిధిలో అందుబాటులోక తీసుకొచ్చారు. సహజ వాతావరణాన్ని, పకతినీ అనుభవించేందుకు అవకాశం ఏర్పడింది. దీంతో నగర వాసులకు ఆరోగ్యం, సాధారణ శ్రేయస్సు మెరుగు పడే అవకాశాలు మెండుగా ఉంటాయి. 406 ట్రీ పార్క్ లను ఏర్పాటు చేశారు.

# రవాణాశాఖ సేవలు అదుర్స్..!

- నూతన సంస్కరణలతో దూసుకెళ్తోన్న వైనం..
- 59 సేవల్లో 18 ఇంటి నుంచే పూర్తి చేసుకునే అవకాశం
- వాహనదారులకు దళారుల బెడద లేకుండా పటిష్ట చర్యలు



నవతెలంగాణ - సిటీబ్యూరో

వాహనదారులకు మెరుగైన సేవలను అందించడమే లక్ష్యంగా రవాణాశాఖ ముందుకు సాగుతోంది. ఎప్పటికప్పుడు కొత్త సంస్కరణలను ప్రవేశపెడుతూ పారదర్శకతకు పెద్దపీట వేస్తోంది. తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. అంతేగాక వాటిని ఒక్కొక్కటిగా పట్టాలకెక్కించే ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతానికి రవాణాశాఖ 59 రకాల పౌం సేవలను ఆన్‌లైన్‌లో అందిస్తోంది. వీటిలో సుమారు 18 రకాల సేవలను ఎనీవేర్-ఎనీ టైం పద్ధతిలో ప్రజలు ఇంటి నుంచే పూర్తిచేసుకునే విధంగా సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసి.. వాహనదారులకు అందుబాటులోకి తెచ్చింది. ఇది విజయవంతంగా కొనసాగుతోంది. భవిష్యత్‌లో మరికొన్ని సేవలను ఆన్‌లైన్‌లోకి ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. తద్వారా వాహనాదారులు ఆర్టీఏ ఆఫీసులకు రాకుండా ఇంటి నుంచే సేవలను పొందవచ్చు. ఫ్యాన్సీ నెంబర్లపై ప్రజలకు ఉన్న మక్కువతో పాటు మధ్యవర్తుల ప్రమేయం ఉండకుండా వినియోగదారులు నేరుగా ఆన్‌లైన్‌లోనే నచ్చిన నంబర్‌ను కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టి సక్సెస్ అయింది. నూతన వాహన రిజిస్ట్రేషన్ అయిన వెంటనే నంబర్ ప్లేట్ బిగింపు కోసం ఆర్టీఏ ఆఫీస్‌ల చుట్టూ తిరగకుండా ఆ బాధ్యతలను డీలర్లకు అప్పగించింది. దీంతో కొన్నచోటే నంబర్ ప్లేట్ ఫిట్టింగ్ చేస్తున్నారు. ప్రజలకు సేవలు అందించడంతో పాటు పచ్చదనం పెంచడంలో రవాణాశాఖకు చెందిన అధికారులు గట్టి చర్యలు తీసుకోవడంతో అనేక ఉత్తమ పురస్కారాలను అందుకున్నారు. తెలంగాణ వచ్చిన ఈ పదేండ్ల కాలంలో రవాణాశాఖ అనేక సంస్కరణలు చేపట్టింది.

**పచ్చదనం పెంపుకోసం ప్రత్యేక చర్యలు**

తెలంగాణ ఆవిర్భావం 2014 తర్వాత సీఎం కేసీఆర్ ఆలోచన మేరకు కాలనుగుణంగా రవాణాశాఖ అనేక సంస్కరణలు చేపడుతూ వస్తుంది. ముఖ్యంగా ఆన్‌లైన్ సేవల్లోనే రాష్ట్రంలోనే అగ్రభాగాన రవాణాశాఖ నిలిచింది. ఆర్టీఏ కార్యాలయాల్లో పేపర్ వాడకాన్ని పూర్తిస్థాయిలో తగ్గించేలా చర్యలు చేపట్టింది. ఇక 2015 రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖైరతాబాద్ సెంట్రల్ జోన్, నాగోల్ డ్రైవింగ్ ట్రాక్‌ల్లో 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమంలో భాగంగా గార్డెన్స్ స్టాఫ్, మొక్కల పెంపకం కార్యక్రమాన్ని నిరాటకంగా నిర్వహిస్తున్నామని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) జె.పాండురంగ నాయక్ తెలిపారు. 2014 నుంచి 2018 వరకు గార్డెన్ మెయింటెనెన్స్‌లో ఉత్తమ పురస్కారాలను అందుకున్నా మని చెప్పారు. అన్ని ఆర్టీఏ కార్యాలయాల్లో ఫ్రీ వెహికల్ పార్కింగ్ సదుపాయం, ఆఫీస్‌ల్లో ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడానికి ఆర్టీఏ స్టాఫ్ ఏర్పాటుతో పాటు పౌరుల భద్రత, రక్షణను మానిటరింగ్ చేసేందుకు వీలుగా సీసీటీవీ పర్యవేక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు జేటీసీ తెలిపారు. అన్ని ఆఫీసుల్లో పౌరులకు మార్గదర్శ నం చేసేందుకు వీలుగా హెల్ప్ డెస్క్‌లతో పాటు మొబైల్, పొల్యూష్యన్ టెస్టింగ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. అన్ని ఆర్టీఏ ప్రాంగణాలలో, సెంట్రల్ జోన్, నార్త్ జోన్‌లో మీ సేవా సౌకర్య ం, హైదరాబాద్ సెంట్రల్ జోన్ పరిధిలో డ్రైవిం గ్‌లో మెళకువల కోసం సిమ్యులేటర్‌పై శిక్షణ అందిస్తున్నారు. ఈ కేంద్రాన్ని రాష్ట్రంలోని ఖ మ్మంలో కూడా ఏర్పాటు చేశారు. ఎన్జీవో సహ యంతో ఖైరతాబాద్‌లో మినరల్ వాటర్ డ్రింకి ంగ్ సౌకర్యం, సెంట్రల్ జోన్‌లో సీనియర్ సిటిజన్స్, మహిళల కోసం ప్రత్యేక విండో ఏర్పాటు చేశారు. జనవరి 2020లో 31వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించగా.. జేటీసీ పాండురంగ నాయక్ ఆధ్వర్యంలో కారు స్కూల్ మాన్యువల్ ఫర్ ఇండియాను రవాణా మంత్రి, ముఖ్య కార్యదర్శి, ట్రాన్స్‌పోర్టు కమిషనర్, ఇతర ప్రతినిధులతో పాటుగా కలిసి లాంఛనంగా ప్రారంభించారు. 34వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా పౌరులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించే లక్ష్యంతో బైక్ ర్యాలీలు నిర్వహించి.. హెల్మెట్ ఉపయోగం గురించి వివరించి అవగాహన కల్పించారు. ఆర్టీఏ సెంట్రల్ జోన్, నార్త్ జోన్‌లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశా రు. రాజ్‌భవన్ రోడ్డులోని ప్రభుత్వ పాఠశాలలో కరోనా వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి.. 18వేల మంది ప్యాసింజర్, గూడ్స్ వెహికల్స్ డ్రైవర్లకు టీకాలు వేసినట్టు జేటీసీ తెలిపారు. దీనికితోడు రహదారులపై వాహనాల వేగానికి కళ్లెం వేసేందుకు స్పీడ్ గవర్నర్‌ల వ్యవస్థను గ్రేటర్‌తో పాటు రాష్ట్రంలోనూ అమలు చేస్తోంది. వేగ నియంత్రణ పరికరాలు ఉంటేనే వాహన సామర్థ్య పరీక్షల(ఫిట్‌నెస్)కు అనుమతి ఇస్తుంది. కరోనా తర్వాత తాజాగా స్పీడ్ గవర్నర్‌ల వ్యవస్థను పునరుద్ధరించింది. ఇవేకాక ఇతర ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతోంది. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడంలోనూ రవాణాశాఖ కీలక పాత్ర పోషిస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.6.285 కోట్లు రాబడి సాధించి రికార్డు సృష్టించింది.



## తెలంగాణ ఆవిర్భావ
## దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు



కవిపేరు : వాకిటి రామ్ రెడ్డి
(కవిగాయకుడు)
చరవాణి : 9000702093

నవతెలంగాణ - జగద్గిరిగుట్ట

**అంశం :** ప్రత్యేక తెలంగాణలో ప్రజాజీవితం
**శీర్షిక :** ఎండిన గుండెకు నిండిన ఆనందం

తడారిన మనస్సుకు తరికొలను దొరికినట్టు
తల్లడిల్లిన తంగేడు తలెత్తుకొని మురిసినట్టు
తండ్లాడిన తెలంగాణ తిరుమణివడమైనట్టు
తెప్పరిల్లిన జనము తూణీరమై మెరిసినట్టు

కరువుకోరలు తరమి ఎగిసినజలసిరులు
కారుమొగులై కర్షకులు కరిసనము చేసిరి
కండ్లముందు కొర్కెలు కొండాటమయ్యెను
కుందనమై తెలంగాణ కుంజమై వెలిసెను

అణువణువు చైతన్య అనుభూతి కలిగించి
అవసాన దశకు అమ్మల ఆసరై నిలించింది
ఎత్తిపోతలతో నీరు ఎదురుగడ్డలకుఎక్కితే
భగీరధుడు ఉండని గుండెగుండె మురిసే

ఏటేట తెలంగాణ అభివద్ధి నజరానా
ఐక్యతారాగమై వినిపించాలి నరనరాన
సర్వజనులకు అందాలి ఫలాలుసమాన
సుసంపన్నమై ఎదగాలి కిరీటమైభారతాన

# పేదలకు అండగా చిలుక ఉపేందర్ రెడ్డి



కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకుంటూ, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని తల్లి చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలను ప్రారంభించాడు. పదవి ఉన్నా లేకున్నా జనం గుండెల్లో ఉన్న నాయకుడు ఆయన. సమాజంలోని అసమానతలను విద్య ద్వారానే రూపుమాపగలమని బలంగా నమ్మి పేదవారికి, అనాథలకు వారి ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం చేస్తూ ఉంటాడు. నిస్వార్థంతో సేవ చేస్తే ప్రజలు గుర్తించి ఆదరిస్తారని అంటూ ఉంటాడు అతనే మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్‌కు చెందిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిలక ఉపేందర్ రెడ్డి.

**నవతెలంగాణ- చైతన్యపురి**

చిలుక ఉపేందర్ రెడ్డి రాజకీయ రంగంలో రాణిస్తూనే మరోవైపు సమాజ సేవ చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. సమాజంలోని నిరుపేదలకు, అన్ని వర్గాల ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ అందరి గుండెల్లో గూడు కట్టుకొని ఉన్నాడు. కులమతాలకతీతంగా సాయం కోరి వచ్చిన వారందరికీ తోచిన విధంగా సహాయం చేస్తూ ఉంటాడు. కరోనా కష్టకాలంలో కూడా ఎంతోమందికి నిత్యవసర వస్తువులు, మందులు అందించి వారిని ఆదుకున్నాడు. అటు సమాజ సేవ చేస్తూనే రాజకీయంలో తనదైన ముద్ర వేసుకున్నాడు. డివిజన్లో పనిచేసే జీహెచ్ఎంసీ కార్మికులకు బట్టలు, ఉంటాడు. గత నెలలో మునగనూరు గ్రామంలో పేద విద్యార్థినుల చదువు కోసం వారి తల్లి హైమావతికి వచ్చే పెన్షన్ నిధులనుండి రూ. 25 వేలను అందజేశారు. ఎన్టీఆర్ నగర్‌కు చెందిన 77 ఏళ్ల వృద్ధురాలికి కంటి ఆపరేషన్ చేయించారు. ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యత, పనిని అప్పగించినా ఆ పని పూర్తి అయ్యే వరకూ విశ్రమించకుండా ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసి చూపిస్తాడు. పిన్న వయసులోనే అటు సేవారంగం ఇటు రాజకీయరంగంలో



నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తూ వారికి అండగా ఉంటున్నాడు. దేవాలయాలకు తన వంతు ఆర్థిక సాయం చేస్తుంటాడు. పార్టీలకతీతంగా సేవ చేస్తూ..' అన్నా' అని పిలిస్తే వారికి అండగా ఉంటాడు. అంతేకాదు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల సదుపాయాలు, విద్యార్థులకు బ్యాగ్స్, పెన్స్ ఇతర వస్తువులను అందజేస్తూ రాణిస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. కష్టపడి పనిచేసి అనుకున్నది సాధించడంలో పట్టువదలని విక్రమార్కుడులా ఉంటాడు. సేవా కార్యక్రమంలో భాగంగా 1969లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను కూడా ఘనంగా సన్మానించాడు. జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీని కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా కలిసి మెమొంటోను బహూకరించాడు.





## వృద్ధురాలు అదృశ్యం



**నవతెలంగాణ-వనస్థలిపురం**

వాకింగ్‌కు వెళ్లిన ఓ వృద్ధురాలు అదృశ్యమైన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో గురువారం చోటుచేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురం సాయి శ్రీనివాస్ అపార్ట్మెంట్స్‌లో గార్లపాటి నర్సమ్మ (82) నివాసం ఉంటుంది. ఆమెకు ఇంకా వివాహం కాలేదు. తన తమ్ముడు గురునాథం ఇంట్లో ఉంటుంది. బుధవారం సాయంత్రం సుమారు 7:30 గంటల సమయంలో నర్సమ్మ ఇంట్లో వారికి వాకింగ్‌కు వెళ్తున్నానని చెప్పి వెళ్లింది. ఎంతసేపు చూసినా తను ఇంటికి రాలేదు. చుట్టూపక్కల, బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో నర్సమ్మ తమ్ముడు గురునాథం వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రత్యేక రాష్ట్రంలో అత్యుత్తమ పోలీసింగ్

**తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడి, ప్రభుత్వ పాలన ప్రారంభమైన 2 జూన్ 2014 నుంచి 2023 జూన్ 2 దాకా స్వయం పాలనలో పోలీస్ శాఖపై నవతెలంగాణ స్పెషల్...**

(ఇ.రత్నాకర్ )

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెనువెంటనే ప్రభుత్వం పోలీస్‌శాఖకు పెద్దపీఠ వేసింది. గతంలో ఎస్‌ఐగా ఉద్యోగంలో చేరినవారికి సైతం ఎస్పీలు, ఏస్పీలుగా, డీసీపీల వరకు పదోన్నతులు లభించాయి. ఇదిలావుండగా తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలీస్ శాఖకు భారీ సంఖ్యలో ఇన్నోవా కార్లను సమకూర్చింది. నూతన పోలీస్ స్టేషన్ల భవనాల నిర్మాణంతోపాటు కార్పొరేట్ సంస్థలాగా పోలీస్ స్టేషన్లు రూపుదిద్దుకున్నాయి. ఇక పోలీస్ శాఖలో అవినీతిని నియంత్రించేందుకు ఠాణాల నిర్వహణ (మెయింటెనెన్స్) కోసం నిధులు కేటాయించింది. పోలీస్ స్టేషన్లను ఏ, బీ, సీ గ్రేడ్లుగా విభజించారు.

కమిషనరేట్ పరిధిలోని స్టేషన్లు ఏ గ్రేడ్, జిల్లా హెడ్ క్వార్టర్లు, అర్బన్ స్టేషన్లు బీ గ్రేడ్, రూరల్, మారుమూల ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లు సీ గ్రేడ్‌గా విభజించారు. ఏ గ్రేడ్ ఠాణాలకు రూ.75 వేలు, బీ గ్రేడ్‌కు రూ.50 వేలు, సీ గ్రేడ్‌కు రూ.25 వేలు ప్రతీ నెలా నిధులు అందిస్తున్నారు.

**ట్రాఫిక్ పోలీసులకు పెరిగిన 30శాతం వేతనం**

రోజు రోజుకూ పెరుగుతున్న కాలుష్యంలో విధులు నిర్వహించడం వల్ల ట్రాఫిక్ పోలీసులకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. క్లిష్ట పరిస్థితుల్లో పనిచేస్తున్న వీరి కోసం ప్రభుత్వం కాలుష్య అలవెన్స్ ఇవ్వాలని 2016 జనవరి 2న జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించింది. వారి మూలవేతనం మీద 30 శాతం పెంచింది. ఇదిలావుండగా తెలంగాణ రాకముందు పోలీసులకు ఏడాదికోసారి ఇచ్చే యూనిఫాం అలవెన్స్ ఏ మూలకూ సరిపోయేది కాదు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ హామీ మేరకు ప్రభుత్వం 2018 ఫిబ్రవరి 20న యూనిఫాం అలవెన్స్‌ను రూ.3,500 నుంచి రూ. 7,500లకు పెంచుతూ ఉత్తర్వులిచ్చింది. ఇక రాష్ట్ర అవతరణకు ముందు హెూంగార్డులకు రోజుకి కేవలం రూ. 400 డ్యూటీ అలవెన్స్ ఉండేది. దీంతో మొత్తం నెలవారి వేతనంగా రూ. 12,000 లను వారు పొందేవారు. కానీ నేడు హెూంగార్డులు డైలీ డ్యూటీ అలవెన్స్ కింద రోజుకి రూ. 921 రూపాయలు పొందుతున్నారు. దీని ద్వారా 27,630 రూపాయలు ప్రతి నెల వారు వేతనం పొందుతున్నారు.

**35ఏండ్ల తర్వాత హైదరాబాద్ పోలీస్ పునర్ వ్యవస్థీకరణ**

**- హైదరాబాద్ పోలీస్ కమిషనరెట్‌లో 7జోన్లు, 78 పోలీస్ స్టేషన్ల ఏర్పాటు**

35 ఏండ్ల తర్వాత హైదరాబాద్ పోలీస్ పునర్ వ్యవస్థీకరణ జరిగింది. రాబోయే 15ఏండ్లకు సరిపడే విధంగా కమిషనరేట్‌ను పునర్ వ్యవస్థీకరణ చేశారు. బార్డర్ల సమస్యలు లేకుండా మూసీరివర్, చెరువులు, రోడ్‌మార్గాలతోపాటు ఇతర అన్ని అంశాలను




పరిశీలించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు ఐదు డీసీపీ జోన్లు, 17 డివినజన్లల్లో 60 పోలీస్‌స్టేషన్లు ఉండేవి. తాజాగా 2 కొత్త డీసీపీ జోన్లు, 11ఏసీపీ డివిజన్లు, 11కొత్త లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లతోపాటు 13 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు, 5 కొత్త ఉమెన్ పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు. దాంతోపాటు 7జోన్లు, 28 డివిజన్లు, 71 పోలీస్‌స్టేషన్లు, 31 ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లుగా ఏర్పాటు చేశారు. 7 మహిళా పోలీస్‌స్టేషన్లతోపాటు సీసీఎస్, డీడీ, సిట్ ఒక యూనిట్‌గా, సైబర్‌క్రైమ్ మరో యూనిట్‌గా ఏర్పాటు చేశారు. ఐసీసీసీతోపాటు సెక్రటేరియట్ కొత్త పోలీస్‌స్టేషన్, ఏడు బృందాలుగా టాస్క్‌ఫోర్సును చేశారు.

### బీఆర్ఎస్‌తోనే

# అందరికీ సంక్షేమ ఫలాలు

**బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాహేద్**



నవతెలంగాణ - చైతన్యపురి

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నా యని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాహేద్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందే విధంగా ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా మైనార్టీలకు షాదీ ముబారక్, మైనార్టీ గురుకుల పాఠశాల లాంటి పథకాలతో ఎంతో లబ్ది చేకూరిందని చెప్పారు. రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ముస్లిం కుటుంబానికి రంజాన్ తోఫాను అందజేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవ తోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ముఖ్యంగా నియోజక వర్గంలో ఫార్మసిటీ రాకతో రూపురేఖలే మారిపోయాయని హర్షం వ్యక్తం చేశారు. ఉద్యమ సమయం నుండి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. 2006లో టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శిగా, టీఎస్టీయూ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడిగా, ఆర్కేపురం డివిజన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆశీస్సులతో ప్రస్తుతం ఆర్కేపురం డివిజన్ ఉపాధ్యక్షుడిగా ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు వివరించారు. పార్టీ ఏ బాధ్యతలను అప్పగించిన విశ్రమించకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని చెప్పారు. ఉద్యమ సమయంలో పార్టీ పిలుపుమేరకు బైక్ ర్యాలీలు, ధర్నాలు పెద్ద ఎత్తున నిర్వహించామని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పథకాలను ఇంటింటికీ తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.



## తెలంగాణ ఉద్యమంలో ఓం ప్రకాశ్ కీలకపాత్ర



**నవతెలంగాణ-అంబర్‌పేట**

2002లో బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన డాక్టర్ ఓం ప్రకాష్ యాదవ్ నాడు కేసీఆర్, హరీష్ రావు, పద్మారావు గౌడ్ పిలుపు మేరకు బీఆర్ఎస్‌లో చేరి నేటి వరకు అదే పార్టీలో కొనసాగుతునాన్నరు. నిరంతరం పార్టీ అభివద్ధికి కషి చేస్తూ కరోనా టైంలో పేదలకు నిత్యావసర సరుకులు, సీసీఈ కిట్లు అందజేసి నిరుపేద కార్యకర్తలకు అండదండలుగా ఉంటూ వస్తున్నారు. 2021లో కార్పొరేటర్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుపున పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. అయినా కుంగిపోకుండా నిరంతరం ప్రజలు, కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ బలోపాతానికి చర్యలు తీసుకుంటూ వస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ కేంద్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపడుతూ ఉన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాటల్లో భాగ్యస్వామైన సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. కొంతమంది నాడు తాను తమ అన్న బదుల రవీందర్ యాదవ్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నప్పుడు అందరూ చిన్నచూపు చూసి తమను ఎగతాళి చేసేవారని తెలిపారు. 2002 కార్పొరేటర్ ఎన్నికల్లో తమ అన్న రవీందర్ యాదవ్ బీఆర్ఎస్ తరఫున పోటీ చేసి స్వల్ప ఓట్ల తో ఓటమిపాలయ్యారు. నేడు సీఎం కేసీఆర్ సమక్షంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవడం ఎంతో గొప్పగా ఉందనీ, ఇది మాటలతో వర్ణించలేనిది అని పేర్కొన్నారు. నాడు పోలీసు లాఠీ దెబ్బలు తిని, సమైక్యవాద పార్టీలతో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని అర్ధరాత్రి పోలీసులు పోలీస్ స్టేషన్‌లో తమను బందీలుగా ఉంచి ముందస్తు అరెస్టులు చేసినా ఎదురు నిలబడి రాష్ట్ర సాధనలో కేసీఆర్ వెంట ఉన్నందుకు గర్వ పడుతున్నామని తెలిపారు. అన్ని వర్గాలను సమన్వయం చేస్తూ అనేక మందిని ఉద్యమ బాటలో నడిపించారు. తెల్లవారక ముందే ఉద్యమ టెంట్లో ప్రత్యక్షమై రాత్రి వరకు వివిధ వర్గాలను సమన్వయం చేస్తూ ఉద్యమాన్ని ముందుకు నడపడంలో కీలకమయ్యారు. వ్యాపారం పక్కనపెట్టి ఆయన నిజాయితీగా పని చేశారన్నది స్థానిక ప్రజలు, అనుచరులు చెప్పుకునే మాటలు.

## రాష్ట్ర సాధనలో ఎడ్ల సుధాకర్‌రెడ్డి అలుపెరగని పోరాటం



**నవతెలంగాణ-అంబర్‌పేట**

2012లో జూన్ 2న నిజాం గ్రౌండ్స్‌లో నాడు బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరి నాటి నుంచి నేటి వరకు సీఎం కేసీఆర్‌ను నమ్ముకుని ఎడ్ల సుధాకర్‌రెడ్డి అంబర్‌పేట ఇన్‌చార్జిగా కొనసాగుతూ నియోజకవర్గంలో 2014 ఎన్నికల్లో పోటీ చేసి రెండో స్థానంలో నిలిచారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ కాలేరు వెంకటేశ్‌కి ఇస్తే ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ జెండాను ఎగరవేసి బీజేపీ కంచుకోటను బద్దలు కొట్టారు. నాటి నుంచి బీఆర్ఎస్ పార్టీని బలపరుస్తూ 2016లో ఐదు మంది కార్పొరేటర్లను గెలిపించి అపోజిషన్ పార్టీకి అవకాశం లేకుండా చేశారు. సీఎం కేసీఆర్ పిలుపు మేరకు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కార్యకర్తలు, మాజీ కార్పొరేటర్లని కలుపుకుని పోతూ ప్రతిపక్షాలపై తనదైన శైలిలో విమర్శలు చేస్తున్నారు. కార్యకర్తల్లో నూతన ఉత్తేజం కలిగిస్తూ నిరంతరం వారి కష్టసుఖాల్లో అండగా ఉంటున్నారు. స్వచ్ఛ హైదరాబాదులో భాగంగా సుందరీకరణలో భాగంగా మోహిన్ చెరువు పునర్ వైభవానికి నాటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావు సహకారంతో రూ.10 కోట్లు మంజూరు చేయించారు. అంబర్‌పేట నియోజకవర్గానికి ఫైర్ స్టేషన్ రావడానికి కషి చేశారు. కాచిగూడలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని నాటి విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దష్టికి తీసుకెళ్లారు. ఎంతోమందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులను అందజేశారు. ముస్లింల గ్రేవీ యార్డ్ కోసం నిరంతరం కషి చేశారు. కోవిడ్ సమయంలో నియోజకవర్గంలో పేద ప్రజల కోసం నిత్యావసర సరుకులు అందజేసి ఆస్పత్రుల్లో పీపీఈ కిట్లు, శానిటేషన్ మాస్కులు పంపిణీ చేశారు.

## నాడు టీఎన్జీవో అధ్యక్షులు.. నేడు టీజీవో అధ్యక్షులు



**నవతెలంగాణ-అంబర్‌పేట**

మలి దశ ఉద్యమంలో టీఎన్జీవో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, నేడు టీజీవో అధ్యక్షులు ఎంబీ కష్ణయాదవ్ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులతో సకలజనుల సమ్మె, ఆర్టీసీ సమ్మె, మిలియన్ మార్చ్ సాగర సంగమం, ప్రస్తుత క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు ప్రొఫెసర్ కోదండరాం, నాటి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు దేవిశ్రీప్రసాద్. ముజీబ్‌తో పాటు ఎంతోమంది మేధావులను ఎగతాటి పై తీసుకొచ్చి ప్రజాసంఘాల నాయకులను కలుపుకుని ఉద్యమంలో కిలక పాత్ర పోషించి రాష్ట్ర సాధన నాయకుల్లో ఎంబీ కష్ణ యాదవ్ పాత్ర మరువలేనిది. ఇప్పటికీ చాలామంది ఉద్యమకారులు ఎంబీ కష్ణ యాదవ్ గురించి ఉద్యమంలో ఉద్యోగంతో ఉద్యమ నాయకులకు సపోర్ట్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా యాదవ సంఘం నాయకులను ఏకతాతోపై తీసుకొచ్చి ప్రజా సంఘాల నాయకులతో కూడా భేటీలు జరిపి రాష్ట్రం రావడంలో కీలక పాత్ర పోషించారని చాలా మంది చెబుతుంటారు. నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి జీతాలు, ప్రమోషన్లు ఆపుతామని బెదిరించినా బెదరలేదు.

# వందేండ్లకు సరిపడా తాగునీరు..





- గ్రేటర్ వాసుల దాహార్తిని తీరుస్తున్న జలమండలి
- త్వరలో పూర్తికానున్న సుంకిశాల..

తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడిన, ప్రభుత్వ పాలన ప్రారంభమైన 2 జూన్ 2014 నుంచి 2023 జూన్ 2 దాకా స్వయం పాలనలో ఎంతో అభివృద్ధి సాధించింది. ఈ తరుణంలో తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకలు జూన్ 2 నుంచి 21 రోజులపాటు కొనసాగనున్నాయి.

### 50 ఏండ్ల ముందుచూపు

నగరంలో జలాభివృద్ధి జరిగిన తీరు అందు కోసం రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన కార్యాచరణ దృక్పథం దార్శనికత, ఎంత కష్ట పడితే ఒకనాడు తాగునీటికి తల్లడిల్లిన నగరంలో 50 ఏండ్ల ముందుచూపుతో సుంకిశాల ప్రాజెక్టును చేపట్టారు. సుంకిశాల ప్రాజెక్టు ద్వారా తాగునీటికే కాకుండా అవసరమైతే పారిశ్రామిక అవసరాలకు కూడా నీటిని వినియోగించుకునే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తైతే వరుసగా ఐదేండ్లు కరువొచ్చినా నీటికి కొరత ఉండదు. భవిష్యత్‌లో కృష్ణ ఫేజ్ 4, 5 కోసం ఇప్పుడే సివిల్ వర్కులు చేపట్టారు. ప్రస్తుతం నగరానికి 37 టీఎంసీల నీరు అవసరం పడుతోందనీ, 2072 నాటికి 71 టీఎంసీల నీరు అవసరం పడుతుందని అంచనా వేశారు. భవిష్యత్ అవసరాలకు సరిపోయేలా కొత్త ప్రాజెక్టులు చేపట్టారు. సుంకిశాలతో పాటు కాళేశ్వరం ద్వారా హైదరాబాద్ నగర తల మీద 60 టీఎంసీల నీరు అందుబాటులో ఉంటుంది.

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా జలమండలి విస్తరించింది. 2014లో తెలంగాణ ఏర్పాటు కావడం, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర రావు జల మండలికి ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు ప్రతి బడ్జెట్‌లో జలమండలికి నిధులు కేటాయిస్తూ వస్తున్నారు. సీఎం కేసీఆర్ దిశానిర్దేశం, మంత్రి కేటీఆర్ మార్గదర్శకత్వం, మేనేజింగ్ డైరెక్టర్ దానకిశోర్ నాయకత్వంలో అటు తాగు నీటి సరఫరాతో పాటు మురుగు నీటి శుద్ధిని సమర్థంగా నిర్వహిస్తూ జలమండలి అందరి మన్ననలు అందుకుంటోంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ రింగురోడ్డు లోపలి గ్రామాలకు తాగునీరు అందిస్తూ, నగర శివారు ప్రాంతాల్లో సీవరేజి నిర్వహణ బాధ్యతలు చేపట్టింది.

### 12 లక్షలకుపైగా కనెక్షన్లు

గ్రేటర్‌లో దాదాపు 12 లక్షలకుపైగా నల్లా కనెక్షలున్నాయి. ఉమ్మడి రాష్ట్రం వేసవిలో సరిపడా తాగునీరు లేక జనం అల్లాడిపోయే దశ నుంచి నేడు నగరంతో పాటు శివారు గ్రామాలకు సైతం నీరందించే స్థితికి జలమండలి చేరుకుంది. తెలంగాణ తిరుపతిగా పేరొందిన యాదాద్రి లక్ష్మీ నరసింస్వామి ఆలయం, యాదగిరిగుట్ట మున్సిపాల్టీ పరిసరాల్లో భూగర్భ డ్రయినేజీ, వరద నీటి కాలువ వ్యవస్థల నిర్మాణ బహత్తర ప్రణాళికను రూపకల్పన చేసింది. ఎప్పటికప్పుడు అధునాతన సాంకేతికను అందిపుచ్చుకుంటూ వినియోగదారులకు పారదర్శకంగా సేవలు అందిస్తోంది.

### అత్యాధునిక టెక్నాలేజీతో ఎస్టీపీలు

నగరంలో ప్రస్తుతం 25 సివరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)లున్నాయి. నగరంలో రోజూ ఉత్పత్తయేయ్యే మురుగు నీటిని వంద శాతం శుద్ధి చేసేందుకు ఇప్పటికే 25 సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్(ఎస్టీపీ) ఉన్నాయి. అధునాతన సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీతో జలమండలి గ్రేటర్ హైదరాబాద్ పరిదిలో మొత్తం మూడు ప్యాకేజీల కింద రూ.3, 866.41 కోట్లతో మరో 31 మురుగు నీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీ) నిర్మిస్తోంది. మొత్తం 5 సర్కిళ్లలో నిర్మిస్తుండగా నిత్యం 1257.50 ఎమ్మెల్డీల (మిలియన్ లీటర్ పర్ డే) మురుగు నీరు శుద్ధి చేయవచ్చు. ఎస్టీపీ ప్రాంగణంలో ఆహ్లాదకర వాతావరణం, పచ్చదనం కోసం గార్డెనింగ్, అవసరమైన మొక్కలు నాటుతున్నారు. నిర్ణీత సమయంలో పనులు 100 శాతం పూర్తి చేసి ఆగస్టులో అందుబాటులోకి తీసుకువస్తామని ఎండీ దానకిషోర్, ఈడీ సత్యనారాయణ, శ్రీధర్‌బాబు ధీమా వ్యక్తం చేశారు.

### హడ్కో ప్రాజెక్టు ద్వారా లక్ష నల్లాలు మంజూరు

అర్బన్ మిషన్ భగీరథలో భాగంగా శివారు మున్సిపల్ సర్కిళ్లలో రూ.1900 కోటతో 56 సర్వీస్ రిజర్వాయర్లు, 2వేల కిలో మీటర్ల పైపులైన్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. హడ్కో ప్రాజెక్టు ద్వారా లక్ష నల్లాలు మంజూరు చేసింది.

### ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న గృహ వినియోగదారులకు రూ.1కే నల్లా కనెక్షన్ జలమండలి ఇచ్చింది. దాదాపు రూ.4వేల కోట్లతో రింగ్‌మెయిన్ –2 ప్రాజెక్టు డీపీఆర్‌లు రూపొందించారు. ఈ రింగ్ మెయిన్ అందుబాటులోకి వస్తే నీటి లభ్యతను బట్టి కృష్ణా, గోదావరి, మంజీరా నీటిని ఒక్క ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి సులభంగా సరఫరా చేయవచ్చు.

### మంచినీటిని పొదుపు చేసేందుకు..

నగరంలో వృథాగా పోతున్న మంచినీటిని పొదుపు చేసేందుకు జలమండలి నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జల నాయకత్వం – నీటి సంరక్షణ (వాక్ ) కార్యక్రమాన్ని ప్రారంభించింది. హైదరా బాద్ మహానగర పాలక సంస్థ లోని 150 వార్డుల్లో వార్డుకు కనీసం వంద మంది వాలంటీర్స్ చొప్పున అన్ని జోనల్ కమీషనర్స్ పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాల్లో అవగాహన కల్పించింది.

### నెలకు 20 వేల లీటర్ల ఉచిత తాగునీరు

2020లో జరిగిన జీహెచ్ ఎంసీ ఎన్నికల్లో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ నగర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు 20 వేల లీటర్ల వరకు తాగు నీటిని జలమండలి ఉచితంగా సరఫరా చేస్తుంది. 2021 జనవరి నుంచి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నది. ఈ పథకం వల్ల నగరంలో మొత్తం దాదాపు 97 శాతం కుటుంబాలు లబ్ది పొందుతున్నాయి.

### హైడ్రాలిక్ కార్గో వాహనాల ప్రారంభం

నీటి శుద్ధి కేంద్రాలు, రిజర్వాయర్ల వద్ద భారీ క్లోరిన్ సిలిండర్లను చేరవేసి, అమర్చడానికి ప్రత్యేక హైడ్రాలిక్ కార్గో వాహనాలను జలమండలి అందుబాటులోకి తెచ్చింది. వీటివల్ల నీటి శుద్ధి కేంద్రాలు, మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లతోపాటు ఇతర రిజర్వాయర్ల వద్ద లోడింగ్, అన్లోడింగ్, రవాణా ప్రక్రియ సులభతరం అవుతుంది.

### సుంకిశాలతో తీరనున్న తాగునీటి చింత

హైదరాబాద్ మహా నగరానికి తాగునీటి ఎద్దడి రాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా సుంకిశాల ప్రాజెక్టును చేపట్టింది. ఇప్పటికే కృష్ణా, గోదావరి వివిధ ఫేజుల్లో నగర ప్రజలకు జలమండలి ద్వారా తాగు నీరు అందుతోంది. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొం దించారు. గోదావరి నీటి కోసం కొండ పొచమ్మ సాగర్ వద్ద కేశవాపూర్ రిజర్వాయర్, కీష్ణా నీరు కోసం సుంకిశాల ప్రాజెక్టులు నిరి మ్మస్తోంది. నగరానికి వరుసగా అయిదేండ్లు కరవు వచ్చినా, వర్షాభావ పరిస్థితులు ఏర్పడినా, నాగార్జున సాగర్‌లో డెడ్ స్టోరేజీ ఉన్నా, ప్రజలకు తాగునీరు అందించే వీలుంటుంది. దీనికి 2022 మే 14న మంత్రి కేటీఆర్ శంకు స్థాపన చేసి పనులు ప్రారంభించారు. ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్తు అవసరాలకు సైతం సరిపోయేలా ప్రణాళికలు రచించారు.

### జలమండలికి అవార్డులు

జలమండలికి కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ 2021లో నిర్వహించిన రెండో నేషనల్ వాటర్, సానిటేషన్ సమ్మిట్‌లో ఎక్సలెన్స్ అవార్డుతో పాటు పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) నిర్వహించిన బెస్ట్ కమ్యూనికేషన్ క్యాంపెయిన్ విభాగంలో జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి లభించగా.. ఈ ఏడాది మరో నాలుగు అవార్డులు వచ్చాయి. ఇందులో రెండు జాతీయ స్థాయిలో రావడం విశేషం. బోర్డులో పని చేస్తున్న కార్మికుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తీసుకుంటున్న చర్యలు, మంచి పారిశ్రామిక సంబంధాలకుగానూ జలమండలికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ యాజమాన్య పురస్కారాన్ని అంతర్జాతీ య కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రకటిం చింది. ఈ అవార్డును ఎండీ దానకిశోర్ రవీంద్ర భారతిలో రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.

### వందేండ్లకు సరిపడా తాగునీరు

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజా సమస్యలను విస్తతంగా పరిష్కరించడానికి వార్డు వ్యవస్థ పని చేయనుంది. ప్రతి రోజూ సోషల్ మీడియా, వాట్సప్, హెల్ప్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా అందుతున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలోనే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం. వాటర్ వర్క్స్ నగరానికి వందేండ్లకు సరిపడా తాగునీటి సౌకర్యం, వంద శాతం సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నాం. వార్డు అధికారులు ప్రజలతో సామ రస్యంగా ఉండి కలిసికట్టుగా పని చేయాలి. **- జలమండలి ఎండీ దానకిషోర్**



## ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు



నవతెలంగాణ-అంబర్‌పేట

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో అంబర్‌పేట నియోజకవర్గంలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ శాఖల అధికారులు, కార్పోరేటర్ల సమన్వయంతో అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్‌తో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధన నుంచి ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధిని వివరించనున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు నియోజకవర్గంలో రూ.వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. పేదలకు వృద్ధాప్య పింఛన్లు, విడో పింఛన్లు, వికలాంగులకు పింఛన్లు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, దళిత బంధు, సీఎం రిలీఫ్ చెక్కు లాంటి పథకాలు నియోజకవర్గ ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇలాంటి సంక్షేమ పథకాలు ఎక్కడా అమలు కాలేదన్నారు. మతతత్వ, కుల రాజకీయాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## దమ్మాయిగూడ మున్సిపాల్టీ అభివృద్ధికి పెద్దపీట

- మున్సిపల్ చైర్‌పర్సన్ వసూపతి ప్రణీతా శ్రీకాంత్ గౌడ్
- మూడేండ్లలో మున్సిపాలిటీకి రూ.136 కోట్లు కేటాయింపు

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

దమ్మాయిగూడ మున్సిపాల్టీ అభివృద్ధికి పెద్ద పీట వేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నవతెలంగాణతో వారు ప్రత్యేకంగా మాట్లాడారు. దమ్మాయిగూడ, బండ్లగూడ, కుందన్‌పల్లి రాజీవ్ గృహ కల్ప కాలనీలతో కలిపి ఏర్పాటు చేసిన మున్సిపాల్టీలో 2020 జనవరిలో కొత్త పాలకవర్గం కొలువుదీరిందని.. మూడేండ్లలో రూ.138 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కార్మిక శాఖ మంత్రి మల్లా రెడ్డి పర్యవేక్షణ, సలహాలు, ప్రభుత్వ, ప్రత్యేక నిధులతో మున్సిపాల్టీని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నామన్నారు.

**మున్సిపల్ నిధులతో చేపట్టిన పనులు**

మున్సిపల్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు 1వ వార్డులో రూ.50 లక్షలు, 2వ వార్డులో రూ.87 లక్షలు, 3వ వార్డులో రూ.72 లక్షలు, 4వ వార్డులో రూ.8 కోట్లు 36 లక్షలు, 5వ వార్డులో రూ.90 లక్షలు, 6వ వార్డులో, వార్డులో రూ. కోటి 7 లక్షలు, 9వ వార్డులో రూ. 87 లక్షలు, 10వ వార్డులో రూ. 77లక్షలు, 11వ వార్డులో రూ. 81 లక్షలు, 12వ వార్డులో రూ.48 లక్షలు, 13వ వార్డులో రూ.81 లక్షలు, 14వ వార్డులో రూ. కోటి 7 లక్షలు, 15వ వార్డులో రూ. 77 లక్షలు, 16వ వార్డులో రూ.48 లక్షలు, 17వ వార్డులో రూ. 72 లక్షలు, 18వ వార్డులో రూ. 55 లక్షలతో మొత్తం 299 అభివద్ధి పనులు పూర్తి చేశారు. రూ. 7 కోట్ల 43 లక్షలతో 170 అభివృద్ధి పనులు చేశారు.

**హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ నిధులతో..**

మున్సిపల్ పరిధిలోని 18 వార్డులలో హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ నిధులతో పలు కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి పనులు. రూ.7:10కోట్లతో సీవరేజీ పైప్‌లైన్ పనులు పూర్తి చేశారు. 8, 10వ వార్డులలో పార్కుల అభివృద్ధికి రూ.49 కోట్లతో చేపట్టిన పనులు కొనసాగుతున్నాయి. రూ.38.18 కోట్లతో సీసీ రోడ్లు, రూ. 34.8 కోట్లతో రూ.70 లక్షలు. 7వ వార్డులో రూ.52 లక్షలు, 8వ చేపట్టారు. అంతర్గత మురికి కాలువలు, కోట్లు, నాసింగ్ చెరువు కట్టలతో బస్తీ దవాఖానను నిర్మించారు.

### మంత్రి మల్లారెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తున్నాం



మంత్రి మల్లారెడ్డి సహకారంతో దమ్మాయిగూడ మున్సిపాల్టీలో ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు. గతంలో చేయని ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. దమ్మాయిగూడ ప్రజల సహకారం, పాలకవర్గం కృషితో మరింత అభివృద్ధి చేస్తాం.

**మున్సిపల్ చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్**

### అభివృద్ధి కోసం కష్ట పడుతున్నాం



దమ్మాయిగూడ మున్సిపాలిటీ మరింత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తున్నాం. అభివృద్ధితో పాటు పరిశుభ్రత, పచ్చదనానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నాం. మూడేండ్లుగా మున్సిపాలిటీలో రూ.186 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. పలు అభివృద్ధి పనులు పూర్తి కాగా, ఇంకా కొన్ని కొనసాగుతున్నాయి.

**దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ స్వామి**

## ట్రీట్మెంట్ డిస్పోజల్ తరహా వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో రోజువారీగా సేకరిస్తున్న చెత్తను నిల్వ ఉంచకుండా ట్రీట్మెంట్ డిస్పోజల్ తరహాలో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్‌ల ఏర్పాటుకు జీహెచ్‌ఎంసీ విశేష కృషి చేస్తున్నది. జీహెచ్‌ఎంసీ పరిధిలో, చుట్టూ పక్కల నగర పాలక సంస్థల్లో సేకరిస్తున్న వ్యర్థాలను మొత్తాన్ని ఎప్పటికప్పుడు నిల్వ ఉండకుండా డిస్పోజల్ చేసే వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లను తీర్చిదిద్దారు. ప్రతిరోజూ సుమారు 7వేల నుంచి 7500 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరిస్తున్నారు. చెత్తను నిల్వ ఉంచకుండా ట్రీట్మెంట్ డిస్పోజల్ చేసే పక్రియకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నారు. తడి చెత్తను ద్వారా కంపోస్టు ఎరువుగా మార్చడం, బయో గ్యాస్ తయారు చేయడం, ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేయడం, పొడి చెత్తలో కాలే గుణం గల వ్యర్థాలను పోగు చేసి విద్యుత్ తయారుకు వినియోగిస్తారు.


తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు
తెలంగాణ రాష్ట్ర అవతరణ
దశాబ్ది ఉత్సవాలు
2014 - 2023
స్నేహశీలి, మృదుస్వభావి
మా అన్న మాగంటి గోపినాథ్
గారికి జన్మదిన శుభాకాంక్షలు
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, అధికారులకు,
నాయకులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు
తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా
హార్థిక శుభాకాంక్షలు
మాగంటి గోపినాథ్
జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే
తన్ను ఖాన్
బిఆర్ఎస్ పార్టీ సీనియర్
నాయకులు జూబ్లీహిల్స్
అప్పు ఖాన్
శ్రీనగర్ కాలనీ డివిజన్
బిఆర్ఎస్ అధ్యక్షులు
శ్రీనగర్ కాలనీ ఎల్లారెడ్డిగూడ హాస్టల్స్ యాజమాన్యం అసోసియేషన్-హైదరాబాద్


తెలంగాణ రాష్ట్ర అవతరణ
దశాబ్ది ఉత్సవాలు
2014 - 2023
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలకు,
నాయకులకు, కార్యకర్తలకు
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ
శుభాకాంక్షలు
శంభీపూర్ కృష్ణ B.com LLB
బిఆర్‌యస్ పార్టీ - కుత్బుల్లాపూర్ నియోజకవర్గం


తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, మా కస్టమర్లకు, అధికారులకు,
నాయకులకు,శ్రేయోభిలాషులకు, మిత్రులకు తెలంగాణ
దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హార్థిక శుభాకాంక్షలు
తెలంగాణ రాష్ట్ర అవతరణ
దశాబ్ది ఉత్సవాలు
2014 - 2023
SV
SRII VENKATESWARA
PG MENS HOSTEL
H.No. 8-3-721/1/16, Plot No.17, Subhash Nagar, Yellareddyguda, Ameerpet, Hyderabad-16. Cell: 8008289289, 9959965999
BRANCHE @ SR NAGAR | VENGAL RAO NAGAR | GACHIBOWLI
Free wifi | Mineral Water | Hygienic Food | Television | Hot Water | CCTV Camera | Dining Hall | Full Security

# నగరానికే తలమానికం మెట్రో

- పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మెట్రో సేవలు
- ఎయిర్‌పోర్టు ఎక్స్‌ప్రెస్ మెట్రో కారిడార్‌తో ప్రపంచ ఖ్యాతి!
- తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర ప్రజా రవాణా వ్యవస్థలో నూతన శకానికి హైదరాబాద్ మెట్రో రైలు శ్రీకారం చుట్టింది. మెట్రో రైలు ప్రారంభంతో నగర ప్రజల జీవనశైలిలో గణనీయమైన మార్పు వచ్చింది. అలాగే మెట్రో నిర్మాణాలు నగరానికి కొత్త అందాలను తెచ్చాయి.మెట్రో స్టేషన్లు ఆధునిక విమానాశ్రయాలను తలపిస్తున్నాయి. హైదరాబాద్ మెట్రోలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలికవసతులు కల్పించారు. ఆధునిక మౌలికవసతుల కల్పనలో హైదరాబాద్ మెట్రో ప్రపంచ దేశాల్లోని ప్రముఖ నగరాల సరసన నిలిచింది. మెట్రో రైలు ఎందరికో ట్రాఫిక్ కష్టాల నుంచి ఊరటనిచ్చింది. ప్రతి ఒక్కరూ తమ గమ్యాన్ని సరైన సమయానికి చేరుకుంటున్నారు. నగరంలో కాలుష్యం తగ్గడంతో పాటు వాహనాల ప్రమాదాలు తగ్గాయి. మెట్రోస్టేషన్లను అత్యంత సుందరంగా, స్థానికులు సేదతీరేలా అభివృద్ధి చేశారు. మెట్రో స్టేషన్ సమీపంలో విద్యుత్ కార్లు, చార్జింగ్ పాయింట్లు, బస్ బేలు, కార్లు, ద్విచక్ర వాహనాల పార్కింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉన్న అత్యాధునిక టెక్నాలజీ హైదరాబాద్ మెట్రోలో వినియోగించారు. హైదరాబాద్ మెట్రోరైలు ఢిల్లీ మెట్రో రైలు తర్వాత దేశంలోని రెండవ అతిపెద్ద మెట్రోగా గుర్తింపు పొందింది.

**పీపీపీ విధానంలో..**

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు ప్రయివేటు-పబ్లిక్ భాగస్వామ్యంలో నిర్మించిన ప్రపంచంలోనే అతిపెద్ద మెట్రో రైలు వ్యవస్థ. మొత్తం 69 కి.మీ పరిధిలో డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్(డీబీఎఫ్ఓటీ) విధానంలో మెట్రో రైలుమార్గాన్ని నిర్మించారు. మొత్తం ప్రాజెక్టు ఖర్చు రూ.22వేల కోట్లు. మూడు కారిడార్లు కలిపి 57 మెట్రో స్టేషన్లు ఉండగా.. 3 ఇంటర్ ఛేంజ్ స్టేషన్లు ఉన్నాయి. ఇందులో కారిడార్-1 మియాపూర్ నుంచి ఎల్బీనగర్ 29 కి.మీ.. 27 స్టేషన్లు.. కారిడార్-2 జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ వరకు..11 కి.మీ 8 స్టేషన్లు(పాతబస్తీ మెట్రో విస్తరణ పనులు పెండింగ్‌లో ఉన్నాయి.) ఇక కారిడార్-3 నాగోలు నుంచి రాయదుర్గ్ వరకు 29 కి.మీ 22 స్టేషన్లు ఉన్నాయి. ఈ మూడు కారిడార్లలో మెట్రో రైల్ సేవలు 2017 నుంచి విడుతల వారిగా నగరవాసులకు అందుబాటులోకి వచ్చాయి. మెట్రో స్టేషన్‌లలో ఉచిత వైఫై సౌకర్యం, మహిళలకు ప్రత్యేక సీట్లు కేటాయించారు. మెట్రోలో ప్రయాణిస్తున్న సీనియర్ సిటిజన్లు, మహిళలు, విద్యార్థులు, యువత, అధికారులు.. ఇతరులు ముక్తకంఠంతో తమ హర్షం వ్యక్తపరుస్తున్నారు.

**మెట్రో నంబర్ వన్**

మెట్రో స్టేషన్ల నిర్వాహణ, రైళ్ల సమయపాలనలో మూడేండ్ల క్రితం కియోలిస్ సంస్థ నిర్వహించిన అంతర్జాతీయ సర్వేలో హైదరాబాద్ మెట్రో లండన్, మెట్రర్స్ స్టాకరామ్, మాంచెస్టర్, బోస్టన్ వంటి 12 అంతర్జాతీయ నగరాలను అధిగమించి మొదటి స్థానంలో నిలిచింది. విశ్వనగరాలలో కంటే హైదరాబాద్ మెట్రో అత్యాధునిక, విశిష్ట, సేవలందిస్తోందని, ఇక్కడ ప్రయాణీకులు అత్యధిక శాతం మెట్రో సేవలతో సంతృప్తి చెందుతున్నారని కియోలిస్ ప్రకటించింది.

**సమయం ఆదా..!**

నగర ట్రాఫిక్‌లో ఏ వాహనాన్నైనా వేగంగా నడపటం అసాధ్యమైన విషయం. కానీ, మెట్రో ప్రయాణం సాఫీగా సాగిపోతుంది.. ఇలా.. ఎల్బీ నగర్ నుంచి మియాపూర్ మార్గంలో మెట్రో రైల్లో ప్రయాణిస్తే కేవలం 52 నిముషాల వ్యవధిలో గమ్యాన్ని చేరుకోవచ్చు. నాగోల్ నుంచి రాయదుర్గ్(29కి.మీ) మార్గంలో మెట్రో రైల్లో ప్రయాణిస్తే కేవలం 50 నిముషాల వ్యవధిలో గమ్యాన్ని చేరుకోవచ్చు.జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్(11 కి.మీ) మార్గంలో మెట్రోలో ప్రయాణిస్తే, కేవలం 16 నిముషాల్లోనే గమ్యాన్ని చేరుకోవచ్చు. మెట్రో ద్వారా ఈ రూట్లో ప్రయాణీకుల సమయం ఒక గంటకుపైగా ఆదా అవుతోంది. హైదరాబాద్ మెట్రో రైళ్లలో సగటున రోజుకి 4.5 లక్షలకు పైగా ప్రజలు ప్రయాణిస్తున్నారు.

**వేగంగా ఎయిర్‌పోర్టు మెట్రో పనులు..**



సీఎం కేసీఆర్ దార్శనిక నాయకత్వంలో రెండో దశలో ఎయిర్‌పోర్ట్‌కు అనుసంధానంగా 31కి.మీ మెట్రో రైలు మార్గ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఎయిర్‌పోర్ట్ మెట్రో కారిడార్-31 కి.మీ మెట్రో రైలు మార్గ నిర్మాణానికి 2022 డిసెంబర్ 9న సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఇందుకు సంబంధించిన పనులు చకాచకా సాగిపో తున్నాయి. ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టుకు ఈపీసీ కాంట్రాక్టర్ ఎంపిక కోసం(ఇంజనీరింగ్, సేకరణ, నిర్మాణం) హెచ్ఏఎంఎల్ గ్లోబల్ టెండర్లను ఆహ్వానించింది. ఈ ప్రాజెక్టు విలువ మొత్తం రూ.6,250 కోట్లు కాగా.. ఇందులో రూ.5,688 కోట్లు మెట్రో ఎక్స్‌ప్రెస్ ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణం కోసం వినియోగించగా.. మిగిలిన రూ.562 కోట్లు భూగర్భ సామర్థ్య పరీక్షలు, పెగ్ మార్కింగ్ తదితర పనుల కోసం ఖర్చు చేయనున్నారు. ఒక భూగర్భ మెట్రో స్టేషన్‌తో కలిపి మొత్తం 9 స్టేషన్లు ఉంటాయి. సీఎం కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా నగర శివార్లలో ఉండే మధ్య తరగతి వర్గాలవారి కోసం తక్కువ ఖర్చుతో నివాసయోగ్యాల అభివృద్ధిపరచి, అన్ని తరగతులవారు ఎయిర్‌పోర్ట్ మెట్రో లైన్ ద్వారా నగరంలోని వారి ఆఫీసు లకు చేరుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇక ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అవసరమైన ఈపీసీ టెండర్ డాక్యుమెంట్లను తయారు చేసేందుకు జనరల్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్‌గా సిస్ట్రా, రైట్స్ డీబీ ఇంజినీరింగ్ సంస్థల కన్సార్టియంను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. పలు విభాగాల్లో నిష్ణా తులైన 18మంది ఇంజినీరింగ్ నిపుణులు, క్షేత్రస్థాయిలో మరో 70మంది సీనియర్ ఇంజినీర్లు తదితర సిబ్బందిని కన్సార్టియం సమకూర్చుతుంది. ఇప్పటికే పనిని ప్రారంభించింది.

**'ప్రజారవాణా'లో మెట్రో కీ రోల్ :**

రాష్ట్రంలోనే మూడొంతుల జనాభా నగరం చుట్టుపక్కల నివస్తోంది. దానికి అనుగుణంగా ప్రజా రవాణా కల్పించడంలో మెట్రో రైల్ కీలక పాత్ర పోషిస్తుంది. త్వరలోనే శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు 31 కి.మీ మెట్రో ఎక్స్‌ప్రెస్ కారిడార్‌ను నిర్మిస్తాం. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాం.

ఎన్వీఎస్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ హెచ్ఎంఆర్ఎల్



హైదరాబాద్.. తెలంగాణ గుండెకాయ. ఆర్థిక కల్పతరువు. భౌగోళికంగా అత్యంత నివాసయోగిత ప్రాంతం. చారిత్రక నగరం. ఎటుచూసిన పచ్చదనం...ఇలా చెప్పకుంటూ పోతే విశిష్టతలెన్నో. చెట్టును సరైన రీతిలో సాకితే అద్భుత ఫలాలను అందించినట్టుగానే...ప్రతి వ్యక్తీ తన ఆరోగ్యంపై దృష్టి పెడితే పదేండ్లు ఎక్కువ బతికినట్టుగానే...రాష్ట్ర సర్కారు హైదరాబాద్ అభివృద్ధికి చేస్తున్న కృషి ఇప్పుడు ఫలాల రూపంలో కనిపిస్తున్నది. భావితరాలకు పచ్చనైన, స్వచ్ఛమైన, అందమైన, ఆధునికమైన నగరాన్ని తీర్చిదిద్దాలనే సీఎం కేసీ ఆర్ దృఢ సంకల్పం నెరవేరే దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఎటు చూసినా ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, చక్కటి రహదారులు, ఆహ్లాదకరమైన పార్కులు, ఆకట్టుకునేలా థీమ్ పార్కులు, మినీ ట్యాంక్ బండ్‌లుగా చెరువులు...దశాబ్ధకాలంలో ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో భాగ్యనగరం కాస్తా విశ్వన గరంగా ఆవిష్కృతమైంది. కరెంటు కోతలు కానరాకుండా పోయాయి. విద్యుత్ వెలుగులు విరజిమ్ముతు న్నాయి. గల్లీ గల్లీకో బస్తీదవాఖానాలు పుట్టుకొచ్చాయి. పట్నం బిడ్డల సంజీవనిలా మారాయి. ఎండాకాల మొస్తే చాలు తాగునీళ్ల కోసం అల్లాడే స్థాయిని దాటేసి ప్రజల గొంతులకు కృష్ణమ్మ నీళ్లను అందించి దాహార్తిని తీర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కింది. అంతర్జాతీయ పెట్టుబడులకు స్వర్గధామంలా తయారైంది. కొత్త పరిశ్రమలకు పుట్టినిల్లు అయ్యింది. లక్షలాది మంది ప్రజలకు ఉపాధినిచ్చే నీడైంది. ట్రాఫిక్ సమస్యకు ఎస్ఆర్‌డీపీ పరిష్కారం చూపింది. అత్యాధునిక పోలీసు వ్యవస్థతో భద్రత మరింత పెరిగింది. ఐటీ పరిశ్రమకు అమృత నగరంగా మారింది. తెలంగాణ సర్కారు దృఢమైన సంకల్పంతో పట్నం కీర్తి ఎల్లలు దాటి విశ్వవ్యాప్తమైంది. విశ్వనగరంగా మారింది.



## అరబిందో పరిశ్రమలో కెమికల్ లీక్.. పలువురికి అస్వస్థత

నవతెలంగాణ-దుండిగల్

బాచుపల్లి మండల పరిధిలో అరబిందో యూనిట్-3 రసాయన కంపెనీలో కెమికల్ లీక్ కావడంతో అక్కడ పనిచేస్తున్న పలువురు కార్మికులు అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం అరబిందో యూనిట్-3 లో ప్రాసెసింగ్ యూనిట్ -1 లో ముగ్గురు కార్మికులు రసాయన మిశ్రమం కలిపే క్రమంలో సాల్వెంట్ లీకై బయటకు రావడంతో ఒక్కసారిగా గ్యాస్ లీక్ కార్మికులు స్పృహ తప్పి ప్రాసెసింగ్ యూనిట్ లో పడిపోయారు. ఆ ఆ ముగ్గురిని రక్షించేందుకు మరో నలుగురు వెళ్లడం ఆ కార్మికులు సైతం రసాయన వాసనల కు గురై తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో వెంటనే యాజమాన్యం బాచుపల్లిలోని ఎస్ ఎల్ జి ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న వారిలో కార్మికులు ప్రేమ్ కుమార్, గౌరీనాథ్, ప్రసాద్ రాజు, విమల, గౌరీ, యాసిన్ అలీ, శ్రీనివాసరావులు ఉన్నారు. వీరిలో కొందరి ఆరోగ్య పరిస్థితి ఆందోళనలకరంగా ఉన్నట్టు సమాచారం ఈ మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బాలింతలు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వాలి

నవతెలంగాణ-బంజారాహిల్స్



పౌష్టికాహారం తరచు బాలింతలు, చిన్నపిల్లలకు పంపిణీ చేయాలని ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మహాభారత్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తున్న ఆరోగ్యలక్ష్మి పథకం కింద మన్న ట్రస్ట్ ద్వారా బాలింతలు, చిన్నపిల్లలకు ఆహార పదార్థాలు అన్నం, పప్పు, కూరగాయలు, గుడ్డు ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో అక్కడే వండి పెట్టాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆదేశాల మేరకు కార్పొరేటర్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో వండి పెట్టిన ఆహార పదార్థాలను స్వయంగా పిల్లలు, బాలింతలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ షీలావతి, అంగన్వాడీ టీచర్ పద్మావతి, స్థానిక బస్తీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడ్రన్ రైతు బజార్ పనుల పరిశీలన

నవతెలంగాణ-అంబర్‌పేట




మోడ్రన్ రైతు బజార్ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలనీ, అందుకు అధికారులు సంబంధించిన కాంట్రాక్టర్‌తో సమన్వయంతో కలిసి పని చేయాలని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ సూచించారు. గురువారం కాచిగూడ డివిజన్ పరిధిలోని నారాయణగూడలో నూతనంగా నిర్మిస్తున్న మోడ్రన్ రైతుబజార్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. చిన్న చిన్న లీకేజీ పనుల పట్ల జాగ్రత్త వహించాలని చెప్పారు.

# 111 జీవో పరిరక్షణకు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు మౌనం వీడి న్యాయ పోరాటం చేయాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి

నవతెలంగాణ-అడిక్‌మెట్



111 జీవో పరిరక్షణకు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు మౌనం వీడి న్యాయ పోరాటం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి కోరారు. గురువారం విద్యానగర్ బీసీ భవన్‌లో 111 జీవో పరిరక్షణకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ దీక్షలో ఆర్.కృష్ణయ్య, కోదండ రెడ్డి, టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ 111 జీవో పరిరక్షణ ప్రధాన ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ మరింత ధీటుగా పోరాడాలన్నారు. ఆ పార్టీలు సుప్రీంకోర్టు వరకు వెళ్లకపోతే తామే వెళ్లి ఈ జీవోలను రక్షిస్తామనీ, ప్రభుత్వ అవినీతిపై ప్రధానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. 111 జీఓ పై బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. 111 జీఓ పై కాంగ్రెస్ వైఖరి ఏంటో స్పష్టం చేయాలన్నారు. రూ.2 లక్షల కోట్ల అవినీతి జరిగే అవకాశం ఉందనీ, సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకులు చెరువులను కబ్జాలు చేస్తున్నారని తెలిపారు. 1995 ప్రాంతంలో జంట జలాశయాలు పర్యావరణ సమతుల్యత దెబ్బతినే నిర్మాణాలకు ఉపక్రమిస్తున్న తరుణంలో సుప్రీంకోర్టులో వచ్చిన వ్యాజ్యం నేపథ్యంలో నాటి ప్రభుత్వంకు వచ్చిన ఆదేశాల క్రమంలో పర్యావరణ, నీటిపారుదల నిపుణులు హైదరాబాద్ పరిరక్షణ కోణంలో నివేదిక అమలు ద్వారా 111 జీవో వచ్చిందని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు ఐదుగురు ముఖ్యమంత్రులు మారినప్పటికీ రూ.లక్ష కోట్ల ఆదాయం ఊరిస్తున్నా ఈ దుస్సాహసానికి ఒడిగట్టలేదని గుర్తు చేశారు. 7 మండలాలు, 84 గ్రామాలు ప్రత్యక్షంగా మరో 36 గ్రామాలు పరోక్షకంగా 1,30,000 ఎకరాల భూమి పరిధిని నిర్దేశించిన ఈ జీవో ద్వారా 400 ఏండ్ల హైదరాబాదు వైభవాన్ని సురక్షితంతో సుఫలమైందని తెలిపారు. అలాంటి 111 జీవోను పరిరక్షించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి మాట్లాడుతూ ఈ జీవో ద్వారా హైదరాబాద్ పరిరక్షించబడ్డ వైనం తెలియజేస్తూ ఎన్నికలకు నాలుగు నెలల ముందు ఈ ప్రభుత్వం ఈ ఎత్తివేత నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమని తెలిపారు. ప్రభుత్వం కేవలం అవినీతి కోసం రూ.లక్షల కోట్ల దోపిడీకి నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రభుత్వాధినేతలు, మంత్రులు ఐటీఐ పరిధిలో సొంత ఇండ్లు, ఫాం హౌస్ లు కట్టుకుని వరదలు వస్తే అధికారులను బెదిరించి తూములు వదులుతున్నారని తెలిపారు. ఈ దీక్షలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, లాల్ కృష్ణ, వేముల రామకృష్ణ, మల్లేష్, అంజి, సుధాకర్ ముదిరాజ్, అనంతయ్య, సతీష్, సత్తయ్య, హేమంత్, నాగ నగేష్, మోడీ రాందేవ్, భాస్కర్ ప్రజాపతి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పై కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందనీ, ఒక వైపు ప్రొఫెసర్ల రిక్రూట్మెంట్ లేదనీ, మరో వైపు విద్యార్థులను అన్యాయంగా ఫీజుల దోపిడీ చేస్తున్నారని ఓయూ పీహెచ్డీ విద్యార్థులు అన్నారు. ఇది ప్రభుత్వ విశ్వవిద్యాలయమా లేక ప్రైవేట్ విశ్వ విద్యాలయమా అని ప్రశ్నిస్తున్న విద్యార్థులను పోలీసు బలగాలతో అక్రమ అరెస్ట్ చేస్తున్నారనీ, విద్యార్థుల సమస్యలను వినకుండా అణచివేయడం కోసమే నవీన్ మిట్టల్‌ను ఈసీ మెంబెర్‌గా నియమించారన్నారు. ఇప్పటికీ అడ్మిషన్ పొంది 3 నెలలు అవుతున్నా హాస్టల్, మెస్ సౌకర్యం లేదన్నారు. వీసీ మొత్తంగా ప్రభుత్వ తొత్తుగా మారి విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా అణచివేత చర్యలకు దిగుతున్నారన్నారు. ఈ అసమర్థ వీసీని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌ను కేసీఆర్ ప్రగతి భవన్ లా మార్చారనీ, తక్షణమే తమ సమస్యలను పరిష్కరించకపోతే విద్యార్థుల సత్తా చూపిస్తామన్నారు. మొత్తం విద్యార్థి లోకాన్ని ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేసి అన్ని యూనివర్సిటీలను ఒకే తాటిపైకి తీసుకొచ్చి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తాం అన్నారు. పోలీసులు చర్యలకు కొంత మంది పరిశోధక విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. ఇన్ని రోజుల నుంచి విద్యార్థులు పోరాటం చేస్తున్నా, స్పందించకుండా మౌనం వహిస్తూ వైస్ ఛాన్సలర్ చర్యలను సమర్థిస్తున్న యూనివర్శిటీ ప్రొఫెసర్లందరూ ఈ విషయం పైన స్పందించాలనీ, పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో పరిశోధక విద్యార్థులు నెల్లి సత్య, అజాద్,అఖిల్, కిరణ్, మధు, ఉదయ్, ఆంజనేయులు, ప్రవీణ్, మహేష్, కురుమయ్య, మధు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఎలాంటి లోపాలు లేకుండా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. నియోజకవర్గం నుంచి జరగబోయే తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం ఫిల్మ్ నగర్ కల్చరల్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎలాంటి సమన్వయ లోపాలు లేకుండా అన్ని శాఖలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ప్రజలందరినీ భాగస్వామ్యం చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విస్తతంగా ప్రచారం చేస్తూ ప్రజలకు తెలియజేయాలని కార్పొరేటర్లకు, డివిజన్ అధ్యక్షులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, వెంకటేశ్వర కాలనీ కార్పొరేటర్ మన్నే కవిత గోవర్ధన్ రెడ్డి, సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, జీహెచ్ఎంసీ అన్ని శాఖల అధికారులు డీఎంసీలు, పోలీస్‌శాఖ బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట ఏసీపీ, ఇన్‌స్పెక్టర్లు, జలమండలి జీఎం, డీజీఎం, అధికారులు, విద్యుత్ ఏడీఈ, అధికారులు పాల్గొన్నారు.

## 4న సూర్యాపేటలో టీజేఎస్ మూడో ప్లీనరీ



నవతెలంగాణ-ఓయూ

ఈ నెల 4వ తేదీన సూర్యాపేటలో జరిగే తెలంగాణ జన సమితి మూడో ప్లీనరీని విజయవంతం చేయాలని టీజేఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ వినోద్ కుమార్ అన్నారు. గురువారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. ఎంతో మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు, పోరాటాల వల్ల సాధించుకున్న తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కేసీఆర్ పాలనపై విసుగెత్తి నేడు తెలంగాణ ప్రజలు తెలంగాణను కేసీఆర్ నిరంకుశ, కుటుంబ పాలన నుంచి విముక్తి చేయాలనే భావనలో ఉన్నారని తెలిపారు. కేసీఆర్ కుటుంబ పాలన నుంచి విముక్తి కోసం మరో పోరాటం చేద్దామన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను మనమే కాపాడుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం ఏర్పడిన టీజేఎస్‌ను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వీజేఎస్ నాయకులు నాగేష్, నరేందర్, కృష్ణ, రాము, బాలు, సతీష్, కిరణ్, అక్షయ్, ప్రవీణ, రేణుక, అనిత, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కేర్ హాస్పిటల్ వైద్యుడికి రాష్ట్రీయ చికిత్సా రతన్ అవార్డు

నవతెలంగాణ-బంజారాహిల్స్



బంజారాహిల్స్‌లోని కేర్ ఆస్పత్రి ఆర్థో రొబోటిక్ సర్జన్ డాక్టర్ మనోజ్ కుమార్ గుడ్లూరు అరుదైన పురస్కారాన్ని అందుకున్నారు. నేషనల్ అచీవర్స్ రికగ్నేషన్ ఫోరం ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో జరిగిన ఇండివిడ్యువల్ అచీవ్‌మెంట్స్, ఇంటలెక్చువల్ ఎక్సలెన్స్, నేషనల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా మనోజ్ తెలంగాణ తరఫున రాష్ట్రీయ చికిత్సా రతన్ అవార్డును విధాన సభ స్పీకర్ శ్రీరామ్ నివాస్ గోయెల్, కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి రాజ్‌కుమార్ ఆనంద్, ఢిల్లీ మేయర్ షెల్లీ ఒబేరాయ్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 24 విభాగాల్లో విశిష్ట సేవలు అందించిన వారిని గుర్తించి ఈ పురస్కారాలు ప్రధానం చేశారని తెలిపారు. తాను 8 వేలకుపైగా శస్త్రచికిత్సలు చేయడంతో పాటు 600లకు పైగా క్లిష్టమైన శస్త్ర చికిత్సలను చేశానని తెలిపారు. తన సేవలను గుర్తించి ఈ పురస్కారం అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు మరింత బాధ్యను పెంచిందనీ, మరింత మందికి సేవలు అందించేందుకు ప్రోత్సహించిందని తెలిపారు.

## 'హిమాయత్‌నగర్‌లో అల్లరి మూకల బెడద'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

హిమాయత్‌నగర్ డివిజన్‌లో సాయంత్రం, రాత్రి వేళల్లో అల్లరి మూకల బెడద ఎక్కువైందని డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి రామన్ గౌడ్ అన్నారు. గురువారం నారాయణగూడ సీఐ జి.శ్రీనివాసుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ డివిజన్‌లో ఎక్కువగా విద్యా సంస్థలు, ఇనిస్టిట్యూట్స్, గర్ల్స్ హాస్టల్స్ ఉన్నందున, ముత్యాల బాగ్, రాజమహల్లా, మేల్కోటే పార్క్, స్ట్రీట్ నెంబర్. 4, 7 తదితర ప్రాంతాల్లో సాయంత్రం, రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని ఆమె పోలీసులను కోరారు. డివిజన్‌లో కొందరు అల్లరి మూకలు విద్యార్థినులు, అమ్మాయిలను ఇబ్బందులకు గురి చేస్తూ, వేధిస్తున్నారని చెప్పారు. అలాంటి వారిని పోలీసులు వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, నేతలు శారద, పద్మజ, పూజ పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు ఎగ్జామ్స్ రద్దు చేయాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



ఆశా వర్కర్లకు ఎగ్జామ్ వెంటనే రద్దు చేయాలనీ, పారితోషికాలను రూ.18వేలకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలనీ, ఆశా వర్కర్ల ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆగాపుర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమేరా సమ్రీన్‌కు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ గోషామహల్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోషామహల్ సీఐటీయూ జోన్ కన్వీనర్ కె జంగయ్య మాట్లాడుతూ రాష్టంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతాల్లో 32 ఏండ్లుగా, మైదాన ప్రాంతంలో 18 ఏండ్లుగా పని చేస్తున్నారని చెప్పారు. ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్‌లు పొందినారు, రిజిష్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్ లైన్ పని చేయడం, ప్రజలకు బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులు ప్రజలకు అందజేస్తున్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు సేవ చేస్తున్నారు. ఇంత కష్టపడి పని చేస్తున్న ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు జి.ఆండాలు, పి.చంద్రకళ, ఎండి పర్వీన, ఎస్.నాగమణి, ఎం.రజిని, ఈ.రేణుక, డి.పద్మ పాల్గొన్నారు.

## నెరేళ్ల పద్మకు ఓయూ డాక్టరేట్

నవతెలంగాణ-ఓయూ



నెరేళ్ల పద్మకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ వచ్చింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రాచీన భారతీయ చరిత్ర సంస్కృతి. పురావస్తు విభాగంలోని ప్రొఫెసర్ ఎస్.ఆర్.గిరిధర్ పర్యవేక్షణలో నెరేళ్ల పద్మ " స్టడీ ఆఫ్ టెంపుల్స్ ఇన్ నిజామాబాద్ డిస్ట్రిక్ ఇన్ తెలంగాణ "అనే అంశంపై పరిశోధనా పత్రమును ( పీహెచ్డీ), సమర్పించినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రాచీన భారతీయ చరిత్ర సంస్కృతి, పురావస్తు శాస్త్రం విభాగం నెరేళ్ల పద్మకు డాక్టరేట్ ప్రకటించింది. ఈ సందర్భగా నెరేళ్ల పద్మ మాట్లాడుతూ ప్రొఫెసర్ ఎస్.ఆర్.గిరిధర్ రీసెర్చ్ గైడ్, సలహాలు సూచనలు మేరకు పరిశోధన సాగించినట్లు తెలిపారు. తనకి డాక్టరేట్ లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రొఫెసర్ ఎస్ ఆర్ గిరిధర్, స్నేహితులు, సీనియర్లు, యూనివర్శిటీ ప్రొఫెసర్స్‌కి ధన్యవాదాలు తెలిపారు. నెరేళ్ల పద్మను ప్రొఫెసర్లు, స్నేహితులు, స్వగ్రామం వారు అభినందించారు. అతి పేద కుటుంబంలో పుట్టిన పద్మ ఓయూలో డాక్టరేట్ పూర్తి చేయడం విశేషం.

## రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మెన్‌గా పులిమామిడి నారాయణ



- పదవి స్వీకారానికి హాజరైన మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-అడిక్‌మెట్

కార్మికశాఖ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌గా పులిమామిడి నారాయణ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పులిమామిడి నారాయణ హరి బాధ్యతలు స్వీకరించారు. హాజరైన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఇతర రాష్ట్రాల కార్మికులు మన రాష్ట్రానికి వచ్చి పనులు చేసుకుంటున్నారని చెప్పారు. పనుల కోసం మన కార్మికులు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవసరం తప్పిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మండల కార్యదర్శి శ్యాంసుందర్ జాజు, కార్మిక శాఖ రాష్ట్ర అదనపు కమిషనర్ డాక్టర్ గంగాధర్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖరం, జంట నగరాల జాయింట్ కమిషనర్ శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మా డబ్బులు మాకిప్పించి.. న్యాయం చేయండి



- నగర పోలీస్ కమిషనర్ సీవీ.ఆనంద్‌కు క్యూ నెట్ బాధితుల జేఏసీ వినతి

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఉద్యోగావకాశాలు కల్పిస్తామని మోసపూరిత హామీలిచ్చి రూ.కోట్లు దోచుకున్న క్యూ నెట్, విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యంపై నమోదు చేసిన కేసు దర్యాప్తు వేగవంతం చేసి తమ డబ్బులు తమకు ఇప్పించి న్యాయం చేయాలని క్యూ నెట్ బాధితుల జేఏసీ కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ నేతృత్వంలో క్యూ నెట్ బాధితులు బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 12లోని కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ సీవీ.ఆనంద్‌ను గురువారం ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఆర్థిక నేరాల సెల్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని క్యూ నెట్ నిందితులను అరెస్ట్ చేయడం, రూ.54 కోట్ల బ్యాంకు ఖాతాలు స్తంభింప చేయడంపై కమిషనర్ సీవీ.ఆనంద్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు. బాధితులు కన్నీరు మున్నీరై ఉద్యోగాల కోసం దాదాపు 300 మంది నిరుద్యోగులు అప్పులు చేసి క్యూ నెట్ సంస్థలో డిపాజిట్ చేశామనీ, తమ డబ్బులు తమకు ఇప్పించి న్యాయం చేయాలనీ కోరారు. కమిషనర్ సీవీ.ఆనంద్ స్పందించి దర్యాప్తును మరింత వేగవంతం చేసి, న్యాయం జరిగేలా చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆప్ తెలంగాణ కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, నేతలు జావేద్ షరీఫ్, టి.రాకేష్ సింగ్, బాధితులు దీపిక, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-అంబర్‌పేట

అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్‌లో బీజేపీ నాయకులు చేరుతున్నట్టు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. అంబర్ పేట నియోజకవర్గంలో జరుగుతున్న అభి వృద్ధికి ఆకర్షితులై బాగ్ అంబర్ పేట డివిజన్ సీఈ కాలనీకి చెందిన బీజేపీ నాయకులు క్రాంతి కుమార్, సతీష్, శ్రీకర్‌తో పాటు 100 మంది వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాభివృద్ధికి ప్రతి ఇంటికీ చేరుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో కూడా దశాబ్దాల పాటు పెండింగ్‌లో ఉన్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్, పులిజాల గెల్వయ్య, కనివేట నర్సింగ్ రావు, రమేష్ నాయక్, కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి ఏరియా హాస్పిటల్‌లో మెరుగైన వైద్య సేవలు

- నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్
- వైద్యులకు ఎమ్మెల్యే అభినందనలు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెహారాజ్ అన్నారు. గురువారం నాంపల్లి ఏరియా హాస్పిటల్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్స్‌లోని వార్డుల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హాస్పిటల్‌లో రోగులకు వైద్యులు అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తున్నారని చెప్పారు. వైద్యులు, పారామెడికల్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిహిల్స్ కార్పొరేటర్ ఆరిఫ్ రిజ్వాన్. నాంపల్లి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీత, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ గిరిధర్, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ జకెర్ హుస్సేయన్, డాక్టర్ అబ్దుల్ రావుఫ్, బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్స్ డాక్టర్ అరుణ పద్మావతి, డాక్టర్ శ్రీలత, నర్సింగ్ సూపరింటెండెంట్ స్నేహలత, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ ఇన్‌చార్జి ఎం.సదానంద్, వై.శ్రీనివాస్, స్టాఫ్ నర్సులు, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పాలనలో దక్షిణ భారతదేశం దగా

నవతెలంగాణ-ఓయూ

బీజేపీ పాలనలో అడుగడుగునా దగా పడుతున్న దక్షిణాదిపై కేటీఆర్ స్పందనను స్వాగతిస్తున్నానని దక్షిణ భారత సమితి కన్వీనర్ ప్రొ.గాలి వినోద్ కుమార్ తెలిపారు. గురువారం తన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 2026లో డీలిమిటేషన్ సందర్భంగా దక్షిణాదిలో పార్లమెంటు సీట్లు తగ్గుతాయన్న కేటీఆర్ ప్రకటన వాస్తవం అనీ, దేశ జనాభాలో సుమారు 25శాతం ఉన్న దక్షిణాది ప్రజలు 35శాతం దేశాభివృద్ధిలో తమ వాటా చెల్లిస్తుంటే 80 శాతం జనాభా గల ఉత్తరాది రాష్ట్రాలు కేవలం 40 శాతం కూడా దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావడం లేదన్నారు. ఉత్తరాది రాజధాని ఢిల్లీకి కేటాయిస్తున్న నిధులు మొత్తం దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానులకు కేటాయిస్తున్న నిధులతో సమానమని తెలిపారు. హైదరాబాద్ దేశ రెండో రాజధానైతే ఢిల్లీతో సమానంగా దక్షిణాదికి నిధులు వస్తాయన్నారు.

## వీధిలైట్లు ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-మెహిదీపట్నం

గుడిమల్కాపూర్ బుడిగె జంగం బస్తీలో కొత్తగా ఏర్పాటు చేసిన కరెంటు స్తంభాలకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) నాంపల్లి జోన్ కమిటీ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాంపల్లి జోన్ కన్వీనర్ సి.మల్లేష్, బస్తీవాసులు శివటి సిద్దయ్య, కడమంచి రామచందర్, కె.లక్ష్మణ్, వి.కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం

- కార్పొరేటర్ కొలుకుల జగన్

**నవతెలంగాణ-జగద్గిరిగుట్ట**



డివిజన్ ప్రజల భాగస్వామ్యంతోనే ప్రతి ప్రాంతంలో అభివృద్ధి సాధ్య పడుతుందని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. గురువారం గాజుల రామారం సర్కిల్, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజయ్ పూరి కాలనీలో అభివృద్ధి పనుల్లో భాగంగా సుమారు రూ .17 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను స్థానిక బస్తీ వాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం సంజయ్ పూరి కాలనీలో నవోదయ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ వారు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దూడల పాపయ్య గౌడ్, చుండూరు దాసు, నవోదయ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎన్ .కృష్ణ, కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, రాము, అరుణ్ రెడ్డి, కిరణ్ ,షౌకత్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గర్జనను విజయవంతం చేయాలి

**నవతెలంగాణ-జగద్గిరిగుట్ట**




ఈనెల 4 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పట్టణ ప్రాంతంలో జరగబోయే సీపీఐ ప్రజా గర్జనను విజయవంతం చేయాలని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్షులు ఉజ్జిని హరినాధరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్‌లు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గాంధీనగర్‌లోని ఏఐటీయూసీ కార్యాలయ ఆవరణలో సీపీఐ కార్యకర్తలతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఉండగడుతూ ప్రజలను చైతన్యం చేయడంలో భాగంగా ఇంటింటికి సీపీఐ మహాసభలని తలపెట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ సహాయ కార్యదర్శి వంగాల శ్రీనివాస్, నాయకులు మహేందర్ ,జార్జ్ ,హరీష్ రెడ్డి, వీరన్న, రాజిరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో శాంతి భద్రతలు భేష్

- దేశానికే తెలంగాణ పోలీస్ నెంబర్ వన్

అత్యంత వేగంగా కాస్మోపాలిటన్ నగరంగా పురోగమిస్తున్న తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధన్యాతనిచ్చింది. పెరుగుతున్న జనాభా, నేరాలు, సైబర్ క్రైమ్ వంటి సాంకేతికతో ముడిపడి ఉన్న నేరాల వంటి సవాళ్ళను ఎదుర్కునేందుకు తెలంగాణ ప్రభుత్వం సర్వసన్నద్ధమై ఉంది. ఏ మూలన ఏం జరిగినా డేగ కళ్ళతో పర్యవేక్షించే వ్యవస్థ నేడు మన సొంతం. నేరస్తులు ఏ మూలన దాగినా సకాలంలో వాళ్ళను పట్టుకోవడంలో తెలంగాణ రాష్ట్ర పోలీసుల దేశవ్యాప్తంగా ఖ్యాతిని గడించారు.

**ఒకే గొడుకు కింద సేవలు.... కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్**

దేశంలోనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడుకున్న మొదటి పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను హైదరాబాద్‌లో నిర్మించింది. అన్ని సేవలను ఒకే గొడుకు కిందకు తీసుకొచ్చేందుకు బంజారాహిల్స్‌లో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన పోలీస్ ట్విన్‌టవర్స్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ 2022 ఆగష్టు4 ప్రారంభించారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో లక్ష కెమెరాల ఫుటేజీని ఒక్క నిమిషంలోనే పరిశీలించే ఆధునిక పరికరాలు, పరిజ్ఞానం అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీటీవీ కెమెరా దశ్యాలైనా సరే హైదరాబాద్‌లో ఉన్న ఈ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి వీక్షించవచ్చు. అత్యవసర సేవలు, సమావేశాల దష్ట్యా అన్నిశాఖల సమన్వయం చేసుకోవడం కోసం కూడా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సేవలు అందుబాటులో ఉన్నాయి.

**పోలీస్ రిక్రూట్ మెంట్**

గత ఏడు సంవత్సరాల్లో 28,277 మంది పోలీస్ సిబ్బందిని ప్రభుత్వం భర్తీ చేసింది. దీంతో పాటు అదనంగా 17,516 పోలీస్ సిబ్బంది నియామకానికి నోటిఫికేషన్లను ప్రభుత్వం జారీ చేసింది.

**మహిళలకు అండగా షీ టీమ్స్**

పోకిరీలు, ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్టు వేస్తూ మహిళలకు అండగా షీ టీమ్స్ నిలుస్తున్నాయి. 2014 అక్టోబర్ 24న షీ టీములను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మహిళలు, యువతులు, విద్యార్థినులను రక్షించడం, వారి భద్రతకు ఈ బందాలను ఏర్పాటుచేసింది. షీ టీమ్స్ మహిళల గౌరవాన్ని, హక్కులను కాపాడుతున్నాయి. షీ టీమ్స్ సభ్యులైన పోలీసులు కాలేజీల్లోనూ, బస్టాండ్‌ల్లోనూ, రద్దీ ఉన్న ప్రదేశాలలో మఫ్టీలో సంచరిస్తారు. నగర కమిషనరేట్ పరిధిలో ప్రవేశపెట్టిన షీ టీం



ప్రయోగం సక్సెస్ కావడంతో తెలంగాణవ్యాప్తంగా ప్రభుత్వం షీ టీంలను రంగంలోకి తీసుకువచ్చింది. తెలంగాణను ఆదర్శంగా తీసుకొని చాలా రాష్ట్రాలు 'షీ టీమ్స్' ప్రవేశపెడుతున్నాయి. వేధింపులకు గురవుతున్న మహిళలు డయల్ 100కు ఫోన్ చేసి కానీ, ఈ మెయిల్, ఫేస్ బుక్, ట్విట్టర్, వాట్సాప్, హాక్ ఐ మొబైల్ యాప్ ద్వారా ఫిర్యాదులు అందిస్తున్నారు. ఫిర్యాదు అందిన వెంటనే షీ టీమ్స్ స్పందిస్తున్నాయి.

**భరోసా కేంద్రాలు**

వేధింపులకు గురైన మహిళలు, పిల్లల సమస్యల్ని పరిష్కరించి, వారికి భద్రత కల్పించడానికి ప్రభుత్వం భరోసా కేంద్రాన్ని నగరంలో 2016, మేలో ప్రారంభించింది. ఈ సెంటర్ బాధితులకు న్యాయం చేకూర్చడంతో పాటు, వారికి ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే, న్యాయం కోసం బాధితులు వివిధ ఏజెన్సీల చుట్టూ తిరుగకుండా ఒకే వేదికపైకి తెచ్చి సత్వర న్యాయం అందిస్తున్నారు. లైంగిక వేధింపుల ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. బాధితులను ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. సైకాలజిస్టులు, లీగల్ కౌన్సెలర్లతో కౌన్సెలింగ్ ఇప్పిస్తున్నారు.

**గ్యాంబ్లింగ్ సెంటర్లు, పేకాట క్లబ్బుల మూసివేత**

ఉమ్మడి పాలనలో పేకాట క్లబ్బులకు బానిసలుగా మారిన అనేక నిరుపేదల కుటుంబాల జీవితాలు దుర్భరంగా వుండేవి. ఈ విషయాన్ని సీరియస్ గా పరిగణించిన రాష్ట్ర ప్రభుత్వం పేకాట క్లబ్బులను మూసివేసింది. అయితే ఆన్‌లైన్‌లో గేమింగ్, గ్యాంబ్లింగ్ జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఆన్‌లైన్‌లో రమ్మీ, పేకాట ఆడటాన్ని నిషేధించాలని 2017 జూన్17న కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు గ్యాంబ్లింగ్, గేమింగ్ చట్టానికి సవరణ చేస్తూ ఆర్డినెన్స్ తీసుకొ చ్చారు. అప్పటినుంచి తెలంగాణలో ఆన్‌లైన్ పేకాట ఆడటం సైతం రద్దయ్యింది.

**సీసీ కెమెరాల ఏర్పాటు**

తెలంగాణ రాష్ట్రంలోని పల్లెలు, పట్టణాల్లో శాంతి భద్రతలను పటిష్ఠ పరిచేందుకు సీసీ కెమెరాలను మే 2023 నాటికి రాష్ట్రంలో మొత్తం 10 లక్షల 66 వేల 792 సీసీ కెమెరాలను వినియోగిస్తున్నారు. ప్రతీ వెయ్యి మంది పౌరులకు 30 క్లోజ్డ్ సర్క్యూట్ టీవీ (సీసీటీవీ) సర్వైలెన్స్ అందుబాటులోకి తేవడం ద్వారా దేశంలోనే తెలంగాణ రాజధాని టాప్ ప్లేస్‌లో నిలిచింది, ప్రపంచంలో 16వ స్థానం పొందింది.

**1) బాక్స్**

తెలంగాణలోని హైదరాబాదు నగరంలో స్థానిక చట్టాన్ని అమలుచేసే ఓ ప్రత్యేక సంస్థ ఉండేది. ఇది నగర పోలీసు కమిషనర్ లేదా కొత్వాల్ నేతత్వంలో ఉంటుంది. 1847, మార్చి 28న హైదరాబాద్ రాష్ట్రంలో ఈ సంస్థ స్థాపించబడింది. హైదరాబాదు నిజాం రాజు హైదరాబాద్ సివిల్ సర్వీస్ అధికార హెూదాలో ఉన్న పోలీసు కమిషనర్లను నియమించేవాడు. పరిపాలన విషయాలకు సంబంధించినంత వరకు పోలీసు కమిషనర్ హెూంశాఖ పరిధిలో ఉండేవాడు. హైదరాబాదు నగరంలో జరిగే వివిధ విషయాలపై నేరుగా ఈ పోలీసు అధికారులు నిజాంకు వివరించేవారు. పోలీసు కమిషనర్‌ను "కొత్వాల్" అని పిలుస్తారు. శాంతిభద్రతల నిర్వహణ, నేరాలను గుర్తించడం, అరికట్టడం మొదలైన వాటికి బాధ్యత వహించేవారు. అయితే జనాభా వేగంగా పెరుగుతుండడంతో నేరాలు కూడా క్రమంగా పెరుగుతున్నాయి. దాన్ని దష్టిలో ఉంచుకొని 1981లో నగర పోలీసు వ్యవస్థను తిరిగి ఏర్పాటు చేశారు.

**2)బాక్స్**

తెలంగాణకు గుండెకాయలాంటి హైదరాబాద్ అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు బహుముఖ వ్యూహాలను అమలు చేస్తున్నారు. 8 ఏండ్లలో ఎంతో అభివృద్ధి చేశారు. హైదరాబాద్ నగరం మౌలిక వసతుల కల్పన, శాంతి భద్రతల పరిరక్షణ, సుస్థిర పాలనతో ముందుకు దూసుకెళుతున్నది. మెరుగైన ప్రజా రవాణా కోసం హైదరాబాద్‌లో ఎన్నో అద్భుత ప్రాజెక్టులు చేపట్టి నిర్మాణాత్మకమైన అభివద్ధి సాధించింది. ఇపుడు తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తున్నది.



## బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో బస్తీల్లో మెరుగైన సౌకర్యాలు

- ఎమ్మెల్యే వివేకానంద
- జగద్గిరిగుట్ట డివిజన్ షిర్డీ హిల్స్ ఏ, బీలలో పాదయాత్ర
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**నవతెలంగాణ-జగద్గిరిగుట్ట**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజల సహాయ సహకారాలతో బస్తీల్లో మెరుగైన సౌకర్యాలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని షిర్డీ హిల్స్-ఏ, బి ,లలో ప్రగతి యాత్ర'లో భాగంగా గురువారం 74వ రోజు ఎమ్మెల్యే బస్తీ వాసులు, నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పాదయాత్ర చేస్తూ, పూర్తి చేసిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మిగిలి ఉన్న పనులు తెలుసుకొని అక్కడే ఉన్న అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాటిపై చర్యలు తీసుకొని వేగంగా శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. అదే విధంగా షిర్డీ హిల్స్-బిలో ఎస్.డి.ఎఫ్ నిధులతో నూతనంగా చేపడుతున్న కమిటీ హాల్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. బుద్ధ భవన్ కంపౌండ్ వాల్ పనులకు, సంజయ్ పురి కాలనీలో భూగర్భడ్రైనేజీ పనులకు ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల హయాంలో గుర్తించని అనేక బస్తీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బస్తీల రూపు రేఖలు మారాయన్నారు. ప్రజల సౌకర్యాల కల్పనకు ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్, ఓరుగంటి కృష్ణ గౌడ్, నల్ల గోపుల బాబు గౌడ్, వేణు యాదవ్, గుజ్జుల పాపిరెడ్డి, బండ మహేందర్, చుండూరుదాసు పాల్గొన్నారు.

## రోడ్డు పనుల్లో నాణ్యత పాటిస్తూ, పనులు వేగవంతం చేయాలి

- ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**నవతెలంగాణ-కూకట్‌పల్లి**

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీలోని న్యూ హెచ్ఐజి మార్కెట్ రోడ్డు లో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానికులతో కలిసి పర్యవేక్షించారు. రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. ఈ సంద్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ హెచ్ఐజి మార్కెట్ రోడ్డు నిర్మాణం నిమిత్తం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని కోరగా రూ. 40 లక్షల అంచనా వ్యయంతో నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో కోట్ల రూపాయల వ్యయంతో ఫతేనగర్ డివిజన్ లో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని డివిజన్ కార్పొరేటర్ స్థానికులకు తెలియజేశారు. అనంతరం స్థానికంగా నెలకొన్న



సమస్యలను స్థానిక నాయకులతో కలిసి బస్తీలలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు నాలా రిటైనింగ్ వాల్, కమ్యూనిటీ హాల్ పునరు ద్ధరణ పనులును కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా దీనిపై స్పందించిన కార్పొరేటర్ వెంటనే ఎమ్మెల్యేతో చర్చించి పనులు త్వరితగతిన ప్రారంభమ య్యేలా చూస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సురేష్ నాయుడు, సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, కిరణ్ రంబద్రి, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజల చూపు

- రాచమల్ల శేఖర్ గౌడ్

**నవతెలంగాణ-కూకట్‌పల్లి**

నీళ్లు, నిధులు, నియామ కాలు స్వరాష్ట్రం తోనే సాధ్యమని బీఅర్ఎస్ అధికారం చేజిక్కించు కుని, స్వరాష్ట్రం ఏర్పడి పదేళ్ల గడి చినా నియా మకాలు జరగ'డంలేదని, తన ఆవేదన వ్యక్తం చేశారు. మూసాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాచమల్ల శేఖర్ గౌడ్, ముందుగా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయి తేనే మన బతుకులు మారుతాయని, విద్యార్థులు ,యువకులు, ఉద్యమ కారులు, రాష్ట్రం కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్నారు. వారి మరణాలు చూసి చలించి పోయిన, సోనియా గాంధీ ఇలాంటి బలి దానాలు మరిన్ని కుటుంబాల్లో జరగ కూడదని ఆకాంక్షిం చింది. తెలంగాణ బిడ్డల ఆత్మబలి దానాలు చూసిన సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే, పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం ఒకే కుటుంబం చేతిలో బందీగా ఉండిపోయిందని. ప్రజలు కోరుకున్న తెలంగాణ రాష్ట్రం మాత్రం ప్రజలు చూడలేకపోతున్నారని, నీళ్ల ,నిధులు ,నియామకాలు స్వరాష్ట్రంతోనే సాధ్యమని అధికారం చేజిక్కించుకుని, యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో అలసత్వం వహిస్తూ



నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా చలించకుండా ,మొద్దు నిద్రలో నేటి రాష్ట్ర ప్రభుత్వం ఉందంటూ ప్రజా సమస్యలను గాలికొదిలేసి ,నేటి పాలన కొనసాగిస్తున్నారని ఈ పాలనలో ప్రజలు అసంతృప్తిలో ఉన్నారని, రానున్న రోజుల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, తెలంగాణ ప్రజల అభ్యున్నతికై పాటు పడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని మూసాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాచమల్ల శేఖర్ గౌడ్ తెలిపారు.

## ఇందిరానగర్‌లో ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు కృషి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**నవతెలంగాణ-బాలానగర్**

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ ఇందిరానగర్ పారిశ్రామిక వాడలో ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలసి అవుల రవీందర్ రెడ్డి పాదయాత్ర చేశారు. ప్రజలు త్రాగు నీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి వెంటనే నిధులు మంజూరు చేయాలన్నారు. నెల గడువులోనే పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇందిరానగర్ ప్రాంతంలో నిరుపేదలు నివాస ముంటున్నారు. కానీ ఇంతవరకు వారిని పట్టించుకున్న నాధుడే లేడన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ వారి సమస్యలను గుర్తించి అడిగిన వెంటనే ఈ ప్రాంతానికి రోడ్లు, విద్యుత్ దీపాలు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. అక్కడక్కడ పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిని పూర్తి చేసేందుకు, పాదయాత్ర నిర్వహించామని తెలిపారు.

## దశాబ్ది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకుందాం

- కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్

**నవతెలంగాణ-బాలానగర్**

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను డివిజన్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి విజయ వంతంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కార్పొరేటర్ బీఆర్ఎస్ నాయకులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు వివరించు కోవాల్సిన తీరు తెన్నులను ఆయన వివరించారు. నేటి నుండి 22వ తేదీ వరకు రోజు వారీగా చేసుకోవాల్సిన కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ప్రతి సంక్షేమ పథకం అన్ని రాష్ట్రాలకు



ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధిని చూసి దేశ విదేశాల నాయకులు ప్రశంసలతో ముంచెత్తు తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శి ఇర్ఫాన్, ఉత్సవాల వివరాలను కార్యకర్తలకు కార్పొరేటర్ నర్సింహ యాదవ్ వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి మేకల హరినాథ్, సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, కర్రె జంగయ్య, సయ్యద్ ఏజాజ్, ఖాదీర్, జహంగీర్, మట్టి శ్రీను, రాజుగౌడ్, పోచయ్య లలిత తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి పెద్దపీట

- ఉచిత టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణ తరగతులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**నవతెలంగాణ-జగద్గిరిగుట్ట**



తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకా నంద అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ, భూదేవి హిల్స్ ప్రాంతలలో తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం కూకట్ పల్లి, హైదరాబాద్ వారిచే కిశోర బాలికల కోసం ఉచితంగా అందిస్తున్న టైలరింగ్ శిక్షణ తరగతులు, బ్యూటీషియన్ శిక్షణ తరగతులను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిశోర బాలికలకు టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణను ఉచితంగా అందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డిస్ట్రిక్ట్ మేనేజర్ లక్ష్మీ కుమారి, స్థానిక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్, ఓరుగంటి కృష్ణ గౌడ్, నల్ల గోపుల బాబు గౌడ్, వేణు యాదవ్, పాపిరెడ్డి, బండ మహేందర్, దాస్, శశిధర్, విఠల్, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట వరం సీఎంఆర్ఎఫ్

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**నవతెలంగాణ-కూకట్ పల్లి**



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, 18 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులు గురువారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఒకప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్ రావాలంటే ఏండ్ల తరబడి తిరిగే దుస్థితి ఉండేదని కానీ నేడు నిరుపేదలు, ఆపదలో ఉన్నాను అంటే ఆపన్న హస్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉంటున్నారని అన్నారు. అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధితో పాటు నిరుపేదలకు నేనున్నానని భరోసా కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అంటూ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చిలుక రాందాస్

**నవతెలంగాణ-బాలానగర్**



బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ (హెచ్ఏఎల్ టీ) అధ్యక్షుడిగా చిలుక రాందాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల మాజీ అధ్యక్షుడు అజయ్ కుమార్ ముదిరాజ్ అధ్వర్యంలో జరిగిన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాత కార్యవర్గాన్ని రద్దు చేసి, కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిలుక రాందాస్ పేరును అజయ్ కుమార్ ముదిరాజ్ ప్రతిపాదించగా, తాజా మాజీ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్ బలపర్చగా, మిగతా కార్యవర్గ సభ్యులు ఆమోదం తెలపడంతో అధ్యక్షుడిగా ఎన్నిక ఏకగ్రీవంగా ముగిసింది. అనంతరం ప్రధాన కార్యదర్శిగా క్రాంతి కుమార్, కోశాధికారిగా సంతోష్ కుమార్ సైతం ఏకగ్రీవంగా ఎన్నికైనారు. హెచ్ఏఎల్‌టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన చిలుక రాందాస్ మాట్లాడుతూ గత పద్నాలుగు సంవత్సరాల క్రితం తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే ధ్యేయంగా, తెలంగాణ ఉద్యమ శిఖరం కేసీఆర్ కు మద్దతుగా తెలంగాణ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా హెచ్ఏఎల్ తెలంగాణ ఎంప్లాంయస్ అసోసియేషన్‌ను స్థాపించామని తెలిపారు. ఇందుకు నాటి తెలంగాణ ఉద్యమ నాయకుడు, ప్రస్తుత బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నివిధాలా సహకరించి ముందుండి నడిపించారని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో దశాబ్ద కాలం తర్వాత తిరిగి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కార్యవర్గ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. హెచ్ఏఎల్ టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేసి, పూర్వవైభవాన్ని తీసుకువస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ అధ్యక్ష, కార్యదర్శులు అజయ్ కుమార్ ముదిరాజ్, మహేష్ గౌడ్, నాయకులు అనిల్ కుమార్, లక్ష్మణ్, సతీష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు



**నవతెలంగాణ-దుండిగల్**

ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు గురువారం శంభీపూర్‌లోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని పలువురు వినతి పత్రాలు అందజేసి కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ

**నవతెలంగాణ-దుండగల్**

కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ గామంలో విశ్వేశ్వర, శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ యంత్ర విగ్రహ స్థిర ప్రతిష్ఠ మహెూత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రత్యేక సమావేశం



**నవతెలంగాణ-దుండిగల్**

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం చేపట్టదలచిన దశాబ్ది ఉత్సవాలో భాగంగా తేదీ 03 రోజున రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలి. గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము లిమిటెడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. బౌరంపెట్‌లో రైతులు, సొసైటీ అధ్యక్షులు ఎం. బాల్ రెడ్డి దూలపల్లీ సొసైటీ అధ్యక్షులు జి. నరేందర్ , రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు ఎం.గోపాల్ రెడ్డి , దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్లు, ఎ.గోపాల్ రెడ్డి రైతు వేదిక సభ్యులందరు బౌరంపేట్ సొసైటీ ఉపాధ్యక్షులు నల్లూరి కృష్ణ, దులపల్లి ఉపాధ్యక్షులు ఏ రవీందర్ రెడ్డి, సంఘ డైరెక్టర్లు సంఘ కార్యాలయం బౌరంపెట్ లో సమావేశమై రైతు దినోత్సవం సందర్భంగా చేయవలసిన విధి విధానాలపై చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగినది. కావున రైతులందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని బౌరంపేట్ సొసైటీ అధ్యక్షులు ఏం.బాల్ రెడ్డి తెలిపారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**నవతెలంగాణ-కూకట్ పల్లి**

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని, దయర్ గూడలో, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నిధులతో, దాదాపుగా రూ.19 లక్షల అంచనా వ్యయంతో సీసి రోడ్డు నిర్మాణ పనుల ను చేపట్టడం జరిగిందని. స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఈ సందర్భంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తూ నాణ్యతలో రాజీ పడకుండా పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్, కూకట్ పల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు , దయర్ గూడ అధ్యక్షుడు శంకర్, సురేష్, నాగరాజు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు



## సింగరేణి కాలనీ రోడ్డులో మురుగు దుర్గంధం



నవతెలంగాణ - సంతోష్ నగర్

యాకుత్‌పురా నియోజకవర్గం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణి కాలనీ, సైదాబాద్ రోడ్ తిరుమల మొబైల్స్ వద్ద ప్రధాన రహదారిలో మురుగు రోడ్డు పక్కన మురుగు దుర్గంధం వెదజల్లోందని స్థానికులు వాపోతున్నారు. రెండేళ్లక్రితం ఏర్పాటు చేసిన రోడ్డు సమాంతరం లేక సామర్థ్యం సరిపోకపోవడంతో మురుగు రోడ్డుపై పారుతోంది. మురుగు కారణంగా వాహనదారులు, పాదచారులు, బ్యాంకుకు వచ్చే లబ్దదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## అర్హులకు గిరిజన బంధు ఇవ్వాలి



నవతెలంగాణ - చైతన్యపురి

అర్హులైన గిరిజనులకు గిరిజన బంధు ఇవ్వాలని గిరిజన సంఘం డిమాండ్ చేసింది. గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. గోపినాయక్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధర్మ నాయక్, ప్రదేశ్ ఎరుకుల సంఘం బి. రఘు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతి, బంజారా భవనం ఓపెనింగ్ రోజు మీడియా ముందు సీఎం కేసీఆర్ గిరిజనులకు గిరిజన బంధు ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. పేదలు, గిరిజనులకు ఇండ్లు, ఇంటి స్థలాలు ఉన్న వారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. బాలు నాయక్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆర్. రామవత్ పాండు నాయక్, వి.జగన్, కే.సువలి బాయి, ఎం. జానకి, కే బుజ్జి బాయి పాల్గొన్నారు.

## హయత్‌నగర్‌లో శ్రేయస్సు హాస్పిటల్ ప్రారంభం



నవతెలంగాణ -వనస్థలిపురం

హయత్ నగర్ డివిజన్‌లోని హై కోర్ట్ కాలనీలో గురువారం శ్రేయస్సు హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, వనస్థలిపురం ఏసీపీ పురుషోత్తంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ వాసులకు అతి చెరువులో హాస్పిటల్ ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నారు. నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని హాస్పిటల్ ఫీజు పరిమితిలో ఉండే విధంగా, ప్రతి పేదవానికి కూడా ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం అందేలా చూడాలని హాస్పిటల్ యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో శివశంకర్, పాండాల శ్రీధర్, బీజేపీ నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్‌పై ఆరోపణలు చేస్తే సహించేది లేదు



నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే సహించేది లేదని రాష్ట్ర గిరిజన విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు కే.బహుగుణ నాయక్ హెచ్చరించారు. బీఎస్పీ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిప్యూటీ మేయర్‌కు అవకాశ వాద రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదన్నారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేసిన సమయంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ దాడిని ఖండించిన విషయాన్ని మర్చిపోయారని గుర్తు చేశారు. ఒక పార్టీలో విజయం సాధించి అధికారం కోసం పార్టీ మారితే అది అవకాశ వాద రాజకీయాలు అవుతాయని చెప్పారు. గతంలో మా నాయకుడి సహకారంతోనే ఎంఐఎంతో కలిసి రాజకీయ పదవులు పొందిన విషయాన్ని మర్చిపోయారా అని ప్రశ్నించారు. ప్రోటోకాల్ విషయంలో సమస్యను పరిష్కారం చేయటానికి ప్రెస్‌మీట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సహకారంతో అణగారిన వర్గాల ప్రజలకు న్యాయం చేయడం, అభివృద్ధి కోసం ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీని ఎందుకు విమర్శించడం లేదని మండి పడ్డారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు లోపాయకారి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పార్టీలోకి రాని సమయంలోనే డిప్యూటీ మేయర్ పదవిలో ఉన్నారన్నారు. ఒక దళితుడు డిప్యూటీ మేయర్ పదవిలో ఉంటే ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీ.హెచ్. నర్సింహా, బాబురావు, సంజీవ, కర్రే.పవన్, రజినీకాంత్, చిర్ర సాయి, ఇబ్రాం యాదయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.

## 'అన్యాయంపై ప్రశ్నిస్తే ఆరోపణలా..'



నవతెలంగాణ-హయత్ నగర్

ఎమ్మెల్యే అండతో చెరువు స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారా లేదా అని మన్సూరాబాద్ బీజేపీ డివిజన్ అధ్యక్షుడు నాంపల్లి రామేశ్వర్ ప్రశ్నించారు. డివిజన్ పరిధిలోని బీజేపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కబ్జాలు, అవినీతిపై బీఆర్ఎస్ నేతలను ప్రశ్నిస్తే తిరిగి మన్సూరాబాద్ కార్పొరేటర్ పై ఏమాత్రం అవగాహన లేని వ్యక్తులు వ్యక్తిగత ఆరోపణలు చేయడమేంటని మండిపడ్డారు. చిన్న చెరువు కబ్జా వైనం గురించి అధికారుల దృష్టికి తీసుకుపోగా దానిని రీ సర్వే చేయమని రిపోర్ట్ చేశారని, అధికారాన్ని అడ్డం పెట్టుకొని అధికారులను రానివ్వట్లేదనే విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. స్థాయి మరచి చిన్న, పెద్ద లేకుండా కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి పై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే కబడ్దార్ అని హెచ్చరించారు. మేము కూడా వ్యక్తిగత దూషణలు చేస్తే మోహం ఎక్కడ పెట్టుకుంటారని మండి పడ్డారు. ఎమ్మెల్యే బస్తీ నిద్రలో భాగంగా సమస్యలుంటే పరిష్కరిస్తానని తిరగడమేంటని, ఇప్పుడు అవి గుర్తుకు వస్తున్నాయా..ప్రజల బాధలు, పక్కనే హత్తిగూడ చెరువు కబ్జా అవుతుంటే వెళ్లి ఎందుకు ఆ స్థలాన్ని పరిశీలించలేదని ప్రశ్నించారు. స్థానిక కార్పొరేటర్లపై దుష్ప్రచారం చేస్తున్న విషయం నిజం కాదా? కార్పొరేటర్ల వెంట అధికారులు తిరిగితే ఎన్ని రకాలుగా మానసికంగా ఎమ్మెల్యే వేధిస్తున్నాడో వారు చెప్పడం లేదా అని గుర్తు చేశారు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు కేవలం జీహెచ్ఎంసీ నిధులు మాత్రమేనని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి కొండల్ రెడ్డి, యంజాల జగన్, పాతూరి శ్రీధర్ గౌడ్, పోరెడ్డి కవిత, కడారి యాదగిరి, కోటయ్య, చింటు, పారంద సాయి, రమేష్ చారీ, చిన్న రామస్వామి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి




నవతెలంగాణ, బడంగ్‌పేట్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి కాంట్రాక్టర్‌కు సూచించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 32వ డివిజన్ లోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల అవరణంలో చేపడుతున్న సీసీ నిర్మాణ పనులను గురువారం కార్పొరేటర్ గౌర రమాదేవి శ్రీనివాస్, డీఈఈ అశోక్‌తో కలిసి మేయర్ పరిశీలించి మాట్లాడారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్‌ను ఆదర్శ మున్సిపల్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణతో ప్రజలకు నిరంతరం భరోసా

- నగర సీపీ సీవీ ఆనంద్ ప్రత్యేక ప్రణాళికతో నగరం ప్రశాంతం
- సిటీ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు ఎన్.శంకర్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అదుపుతో ప్రజలకు నిరంతరం భరోసా కల్పిస్తున్న పోలీస్‌శాఖ దేశానికే ఆదర్శంగా నిలిచిందని సిటీ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఎన్. శంకర్‌రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ.. 'పోలీస్ ఉద్యోగం అంటేనే రిస్క్‌తో కూడుకుంది. బందోబస్తులు, శాంతి భద్ర తల పర్యవేక్షణలో ఎప్పుడు ఎక్కడ విధులు నిర్వహిస్తారో తెలియదు. ఇక హైదరాబాద్ నగరంలో విధులు నిర్వహించాలంటే కత్తిమీద సాములాంటిది. నగరంలో నిత్యం వీవీఐపీల మూమెంట్, ధర్నాలు, ర్యాలీలు, ఇతర కార్యక్రమాలు అధికం. దీనికితోడు పండుగలు, శోభయాత్రలతోపాటు ఇతర ఈవెంట్స్‌కు భద్రతా చర్యలు తీసుకోవాల్సి వుంటుంది. అన్ని అంశాల్లో జాగ్రత్తగా ఉంటూ ప్రశాంతవాతావరణంలో అన్నిటిని పూర్తి చేసేందుకు ఎంతో కృషి అవసరం. అది మా సార్ సీవీ ఆనంద్ గారికి ఉంది. ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు చోటుచేసుకోకుండా సీపీ ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేస్తుంటారు. నగరంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తున్నారు. అయితే నేరస్తులతో ఫ్రెండ్లీ కాదు, ఫిర్యాదు దారులు, బాధితులు, నగర వాసులతో ఫ్రెండ్లీగా ఉండాని సీపీ క్షేత్రస్థాయిలో ఆదేశాలించారు. విధుల్లో ప్రతిభకన బరుస్తున్న పోలీస్ సిబ్బందికి క్యాష్ రివార్డులు, ప్రోత్సాహ కాలు అందిస్తున్నారు. సిబ్బందిని ఆరోగ్యంగా ఉంచేందుకు 'ఫిట్ క్యాప్'ను ప్రారంభించారు. ఆరోగ్యవంతమైన జీవితానికి ఆహార అలవాట్లలో మార్పుతోపాటు ఫిజికల్ యాక్టివిటీ ఉండాలని ప్రతి పోలీస్‌స్టేషన్లలో ఫిజికల్ యాక్టివిటీని మెరుగు పర్చారు. ఒక్కసారీఫిట్ క్యాప్ యాప్'ను డౌన్‌లోడ్ చేసుకుంటే అదే మానిటరింగ్ చేస్తుంది.

## 'దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుందాం'



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుందాం అని బీఆర్ఎస్ పార్టీ బోడుప్పల్ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. బోడుప్పల్‌లో ఆయన మీడియాతో గురువారం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పోరాటమే కాదు సాధించిన తెలంగాణలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. నేడు దేశం గర్వించే స్థాయిలో తెలంగాణ అభివృద్ధి పటాన్ని భారత దేశ చిత్ర పటంలో నిలిపిన అభివృద్ధి ప్రదాత కేసీఆర్ అన్నారు. నేడు దేశం లోని మెజారిటీ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేని అభివృద్ధి కేవలం తెలంగాణలో మాత్రమే సాధ్యమైంది అంటే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై కేసీఆర్ కు ఉన్న చిత్తశుద్ధి ఎంటో అర్థం చేసుకోవాలని అన్నారు. మన రాష్ట్రం ఏర్పాటై దశాబ్ద కాలం కావొస్తోన్న సంద ర్భంగా సీఎం పిలుపు మేరకు బోడుప్పల్ మున్సిపల్ కార్పో రేషన్ పరిధిలోని 28 డివిజన్లలో జూన్ 2 నుండి 22 వర కు అనేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు అట్టహాసంగా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలంతా భాగస్వామ్యం అయ్యేలా కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు.

# సీఎం కేసీఆర్ తెలంగాణ వైతాళికుడు

- నాడు ఏడు గంటలే.. నేడు 24 గంటలూ విద్యుత్
- అంతర్జాతీయ పెట్టుబడులకు స్వర్గధామం తెలంగాణ
- ఆరున్నర దశాబ్దాల అనచివేతకు... తొమ్మిదేండ్ల పరిపాలనే సమాధానం
- ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో... సహేతుకమని చాటిచెప్పేలా దశాబ్ది ఉత్సవాలు
- మేయర్ జక్క వెంకట్ రెడ్డి





(ఎల్లయ్య కల్మూరి)
నవతెలంగాణ-బోడుప్పల్

సీఎం కేసీఆర్ తెలంగాణ వైతాళికుడని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కొనియాడారు. నీళ్లు, నిధులు, నియామకాలలో ఉమ్మడి పాలకుల దోపిడీపై యావత్తు తెలంగాణను మేల్కొలిపిన పోరాట ఫలితమే నేటి బంగారు తెలంగాణ అన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో దశాబ్దన్నర పాటు పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అభివృద్ధిలో దేశానికే ఓ రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతున్నారని పేర్కొన్నారు.

సీఎం కేసీఆర్ 2023 జూన్ 2వ తేదీతో తొమ్మిదేండ్ల స్వపరిపాలనను పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించతలపెట్టిన దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై నవ తెలంగాణతో మాట్లాడిన పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పలు ఆసక్తికర అంశాలను వెల్లడించారు. అవి ఆయన మాటల్లోనే...

**స్వరాష్ట్ర కాంక్షకు ఊపిరిపోశారు...**

ప్రత్యేక తెలంగాణ కోసం గతంలో అనేక పోరాటాలు జరిగినా అవి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు కొనసాగలేదు. తత్ఫలితంగా తెలంగాణ ఆరున్నర దశాబ్దాలపాటు అనచివేతకు గురైంది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో అప్రటికత విద్యుత్ కోతలతో వ్యవసాయం కునారిల్లింది. నీళ్లు, నిధులు, నియామకాలలో వివక్ష చూపారు. వెరసి తెలంగాణ వ్యాప్తంగా కరువు వ్యాపించింది. పొట్టపోసుకునేందుకు అనేక మంది తెలంగాణ యువత సౌది వంటి దేశాలకు, ముంబాయి లాంటి పట్టణాలకు వలస పోవాల్సిన దుస్థితి దాపురించింది. ఈ క్రమంలోనే 2001 ఏప్రిల్ 27వ తేదీన తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కాంక్షకు మళ్లీ ఊపిరిపోశారు. సుమారు దశాబ్దన్నర కాలం పాటు కేసీఆర్ సారథ్యంలో నిర్విరామంగా సాగిన పోరాట ఫలితం కారణంగా 2014, జూన్ 2న భారతదేశ 29వ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది.

**ఉద్యమ సారథికే ప్రజల పట్టాభిషేకం...**

తెలంగాణ ఉద్యమాన్ని గాంధేయ మార్గంలో నడిపించిన ఉద్యమ సారథినే పరిపాలకుడిగా తెలంగాణ ప్రజలు పట్టాభిషేకం చేశారు. ప్రజల మద్దతును సమీకరించి మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పార్టీ అధినేత కే చంద్రశేఖర్రావు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయ్యారు. నాటి నుంచి నేటి వరకు అంటే సుమారు 9 యేండ్లుగా తెలంగాణ పునర్నిర్మాణంలో బంగారు తెలంగాణకు బాటలు వేస్తున్నారు. కేసీఆర్ పాలనలో సమ్మిళిత అభివృద్ధి, సకల సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పారిశ్రామికావృద్ధిలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. పెట్టుబడులు, ఆర్థిక అవకాశాలకు గమ్య స్థానంగా తెలంగాణ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సాధించుకున్నది. ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టడంతో తెలంగాణ నలు దిక్కులా అభివృద్ధి విస్తరించింది.

**పసిడి పంటలకు నెలవుగా...**

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ కరువు నేలగా ముద్రపడింది. కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పసిడి పంటలు పండుతున్నాయి. తెలంగాణ నేడు దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా మారింది. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి ప్రాముఖ్యాన్ని గుర్తించిన కేసీఆర్ వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టారు. రైతు కేంద్రీకృతంగా దేశంలో మరెక్కడా లేని విధంగా రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంటు వంటి పథకాలను అమలుచేసి వ్యవసాయరంగంలో సమూల మార్పులు తీసుకువచ్చారు. అలాగే జల వనరుల నిర్వహణ, నీటిపారుదల ప్రాజెక్టులు, రైతు సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రం మెరుగైన వ్యవసాయ ఉత్పాదకతను సాధించింది. ఇది గ్రామీణ జీవనోపాధిని ఎంతగానో మెరుగుపరిచింది. మిషన్ కాకతీయ కార్యక్రమం, నీటి సంరక్షణ, భూగర్భ జలాల సమృద్ధికి సహాయ పడింది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ తో పాటు అనేక భారీ ప్రాజెక్టులు చేపట్టడంతో వ్యవసాయ ఉత్పత్తుల్లో తెలంగాణలో గణనీయమైన మార్పు వచ్చింది. కాకతీయుల నాటి గొలుసుకట్టు నీటి వనరులైన నీటి కుంటలు, చెరువులు పూర్వవైభవాన్ని సంతరించుకున్నాయి. కాళేశ్వరానికి గానీ, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు గానీ కేంద్ర ప్రభుత్వం జాతీయ హెూదాను ఇవ్వలేదు. అలాగే ప్రతి పౌరుడికి రక్షిత తాగునీరు అందించాలనే సంకల్పంతో మిషన్ భగీరథ పథకంలో భాగంగా తెలంగాణలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన గోదావరి, కృష్ణ జలాలను అందిస్తుంది.

**విద్యకు ప్రాధాన్యత...**

తెలంగాణలో 100శాతం అక్షరాస్యత నమోదు చేయాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ విద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చారు. ఇందులో భాగంగా వందల సంఖ్యలో గురుకుల విద్యాలయాలను స్థాపించారు. 'మన ఊరు-మన బడి' ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించారు. ఉన్నత విద్య కోసం అనేక కొత్త కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, వృత్తి శిక్షణ కోర్సులను రూపక ల్పన చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 75 ఏండ్లలో 3 వైద్య కళాశాలలు ఏర్పాటైతే.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కేవలం 7 ఏండ్ల వ్యవధిలోనే ఏకంగా 33 వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తున్న ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానిది. దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా, తెలంగాణలో జిల్లాకు ఒకటి చొప్పున 33 ప్రభుత్వ వైద్య కళాశాలలు అందుబాటులోకి రాబోతున్నాయి.

**సింగిల్ విండో క్లియరెన్స్...**

పారిశ్రామిక అనుమతుల కోసం తెలంగాణ ప్రభుత్వం సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చిం పారిశ్రామిక వృద్ధికి నాంది పలికారు. అలాగే పెట్టుబడులకు అనువైన వసతులను కల్పిస్తుండటం వలన నేడు విదేశీ బహుళజాతీ పరిశ్రమలు తెలంగాణలో పెట్టుబడులను పెట్టేందుకు క్యూ కడుతున్నాయి. 2013-14లో అంటే రాష్ట్రం ఏర్పడటానికి ముందు రూ.5.05లక్షల కోట్లుగా ఉన్న రాష్ట్ర స్థూల ఉత్పత్తి ప్రస్తుతం 13.27 లక్షల కోట్లకు చేరింది. అలాగే తెలంగాణ జీఎస్‌డీపీ సగటు వార్షిక వృద్ధిరేటు 8.6శాతం ఉంది. 2014లో రాష్ట్ర తలసరి ఆదాయం 1,24,104 ఉండగా, నేడు 3,08,732తో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. ఈ లెక్కలన్నీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలు కావు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాలే.

**ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ...**

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ భారతదేశాన్ని రాష్ట్రాల సమాఖ్యగా అభివర్ణించారు. కానీ ప్రధాని నరేంద్రమోదీ తీరు పార్లమెం టరీ ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బ తీసేలా వ్యవహరిస్తున్నారు. కేంద్రం ఫెడరల్ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాలను తమ భవిష్యత్‌ను తాము నిర్ణయించుకునేలా ప్రోత్సహించాలి. కానీ నేడు దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రాలపై కక్ష పెత్తానం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంది.

**తెలంగాణ గర్వించేలా...**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని చాటిచెప్తూ యావత్తు తెలంగాణ గర్వించేలా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నం. అలాగే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లోనూ సహేతుకం అని ఇప్పటికే అనేక రంగాల్లో నిరూపితమైంది. అందుక్కారణం...కేసీఆర్ రాజకీయ చతురత, సుస్థిర పరిపాలనా విధానం, ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొన్నాయి. అరవై ఏండ్ల తెలంగాణ ప్రజల గోసను దశాబ్దకాలంలో తీర్చిన కేసీఆర్ చిత్తశుద్ధి, ధృడసంకల్పం స్వర్ణ తెలంగాణ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 21 రోజుల పాటు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశాం. ఈ ఉత్సవాలలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేస్తారని ఆకాంక్షిస్తున్నా...

## అర్హులకు 'గిరిజన బంధు' ఇవ్వాలి



నవతెలంగాణ- సంతోష్ నగర్

అర్హులైన గిరిజనులకు 'గిరిజన బంధు' ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన సంఘం, ప్రదేశ్ ఎరుకుల సంఘం ఆధ్వర్యంలో సైదాబాద్ డివిజన్ ఖాజాబాగ్ కాలనీలో గురువారం ధర్నా నిర్వహించారు. తెలంగాణ గిరిజన సంఘం సహాయ కార్యదర్శి రాష్ట్ర ఎం. బాలు నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. ధర్మానాయక్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘులు మాట్లాడారు. సీఎం కేసీఆర్ గిరిజన భవన్‌ను ప్రారంభించిన సందర్భంగా రాష్ట్రంలో గిరిజనులకు కూడా 'గిరిజన బంధు' ఇస్తానని ప్రకటించి ఏడాది అవుతున్నా ఇప్పటికీ అమలు చేయలేదని మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో ఉన్న గిరిజనులకు సొంత ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సైదాబాద్ డివిజన్ ఖాజాబాగ్ గిరిజన కాలనీలో వారానికి ఒకసారి నల్లానీళ్లు వస్తున్నాయని.. అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు రామావత్ పాండునాయక్, రాజు, బిచ్య, రమేష్, రాష్ట్ర గిరిజన మీడియా ఇంచార్జ్ జర్నలిస్ట్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.


## గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం



నవతెలంగాణ-హయత్ నగర్

బావిలో ఈతకు వెళ్లి గల్లంతైన యువకుడి మృతదేహం 24 గంటల తర్వాత లభ్యమైంది. ఈ ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం..ఎల్‌నగర్ ఎన్‌టీఆర్‌నగర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్న అబ్దుల్ రజాక్(30) హయత్ నగర్‌లోని పెద్ద మసీదు వెనుక ఉన్న సీతారాం బావిలో బుధవారం ఈతకెళ్లిన విషయం తెలిసిందే..ఎన్‌డీఆర్ఎఫ్, ఫైర్ బృందాలు, హయత్ నగర్ పోలీసులు కలిసి ఆ యువకుడి మృతదేహాన్ని వెతికారు. 24 గంటల తర్వాత ఆ యువకుడి మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

## 'పౌష్టికాహారంతో రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చు'



నవతెలంగాణ - సంతోష్ నగర్

పౌష్టికాహారంతో రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చునని కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి అన్నారు. సైదాబాద్ డివిజన్ పరిధిలోని మూడు గుళ్ళు, కురుమ బస్తీ అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అంగన్ వాడీ సెంటర్లో అందించే పౌష్టికాహారం, పాలు, గుడ్లు, బియ్యం, పప్పులు, తల్లులకు అందజేసినట్లు తెలిపారు. క్రమం తప్పకుండా పోషకాహారాన్ని తీసుకుంటే ఆరోగ్య రుగ్మతలు నుండి బయటపడవచ్చు అని సూచించారు. అనంతరం కార్పొరేటర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అంగన్‌వాడీ ఆయా ఎల్లమ్మ మంజులతా రెడ్డి, లావణ్య, దశరథ లక్ష్మి, పావని సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దశాబ్ది ఉత్సవాలను నిర్వహిద్దాం

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి




నవతెలంగాణ - మీర్‌పేట్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం అని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. జిల్లెలగూడలోని ఓ కన్వెన్షన్ హాల్లో మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గ పరిధిలో ముఖ్య నాయకులు చొరవ తీసుకుని ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ప్రభుత్వం సూచించిన క్యాలెండర్ ప్రకారం పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పండుగ వాతావరణంలో ఈ ఉత్సవాలను 20 రోజుల పాటు ఊరూరా పండుగలాగా నిర్వహించాలని కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయలతో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని..ఒక్కో రంగంలో సాధించిన ప్రగతిని గ్రామ గ్రామన ప్రజలకు వివరించి చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేసీఆర్ నాయకత్వంలో 9 ఏళ్లలోనే ఎన్నో అద్భుతాలు సృష్టించిందని పేర్కొన్నారు. జూన్ 2న అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ నివాళులు అర్పిస్తూ ప్రారంభం అయ్యే ఉత్సవాలు జూన్ 22 అమరవీరుల సంస్మరణ సభ, అమరవీరుల స్తూపం అవిష్కరణతో ముగిస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్రం రాక ముందు, వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిని మరొక్కసారి గుర్తు చేసూ ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. మన ఊరు మన బడి కింద పాఠశాలల్లో వచ్చిన మార్పును నాడు-నేడు ఫొటోలతో ప్రదర్శించాలని, వివిధ చోట్ల వచ్చిన ప్రభుత్వ డిగ్రీ, ఇతర కళాశాలలు, గురుకుల, సంక్షేమ ఇతర పాఠశాలల వివరాలు తెలియజేయాలన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిద్ధంగా ఉన్న మన ఊరు మన బడి పాఠశాలల ప్రారంభోత్సవాలు, రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల గ్రంథాలయాలు, 1600 డిజిటల్ క్లాస్ రూములను ప్రారంభిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. జూన్ 20న పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, డ్రెస్సులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరనాథ్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మీర్ పేట్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిమ్నాస్టిక్‌లో సత్తా చాటిన చెరుకూరి కీర్తి ఆనంద్





నవతెలంగాణ- చైతన్యపురి

సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో భాగంగా నిర్వహించిన జిమ్నా స్టిక్ టేబుల్ వాల్ట్, అనివెన్ బార్ మహిళా విభాగంలో కీర్తి ఆనంద్ ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. రెండు సిల్వర్ మెడల్స్‌ను సాధించింది. వీటితో పాటు రూ. 30 వేల నగదును కూడా అందుకుంది. ఈ సందర్భంగా కీర్తి ఆనంద్ మాట్లాడుతూ కోచ్ స్వర్ణలత సహకారం, శ్రీ చైతన్య కళాశాల ప్రోత్సాహంతో ఈ పోటీల్లో రాణించినట్లు సంతోషం వ్యక్తం చేశారు.

## రాంగ్ కాల్‌తో కనెక్ట్ అయ్యారు

- ఇద్దరూ ప్రాణాలు పోగొట్టుకున్నారు
- రాచకొండ కమిషనర్



నవతెలంగాణ-హయత్ నగర్

ఓ రాంగ్ కాల్‌తో 45ఏండ్ల మహిళ, 25 ఏండ్ల యువకుడు గాఢంగా ప్రేమించుకున్నారు. మహిళ ఇంట్లో ప్రేమ విషయం తెలియడంతో ఒకరు ఆత్మహత్యకు యత్నించగా.. మరో 2 రోజుల తర్వాత యువకుడి మృత దేహం లభ్యం కావడంతో హయత్ నగర్‌లో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. గురువారం ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహన్ కేస్ వివరాలు వెల్లడించారు. ములుగు జిల్లాకు చెందిన రాజేష్(25) బీటెక్ పూర్తి చేసి నగరంలో స్నేహితుడి గదిలో ఉంటున్నాడు. అతనికి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని వినాయక నగర్ కాలనీ రోడ్ నెంబర్ 5 లో నివాసం ఉంటున్న సుజాత వృత్తి రీత్యా ప్రభుత్వ టీచర్. ఓ రోజు అనుకోకుండా రాజేష్ ఫోన్‌కు రాంగ్ కాల్ రావడంతో వారిద్దరి మధ్య కొంత కాలంగా ప్రేమ వ్యవహారం సాగింది. గత 24న పురుగుల మందు తాగిన సుజాతను ఆసుపత్రిలో చేర్పించారు. ఈ విషయం తెలియక ఆమె ఇంటి చుట్టూ రోజు తిరుగుతున్నాడు. తన తల్లి ఫోన్ చూసి మరుసటి రోజు రాజేష్‌ను సుజాత కొడుకు జయ చంద్ర, అతని స్నేహితులు దండించారని, ఆ మరుసటి రోజు నుండి రాజేష్ కనిపించక పోవడంతో గత నెల 29న కుంట్లూర్ సమీపంలోని డాక్టర్స్ కాలనీలో శవమై కనిపించాడు. తర్వాత అతని మృతదేహం పోస్ట్ మార్టంకు సహకరించక పోవడంతో అతని విసర ను ఫోరెన్సిక్ రిపోర్ట్ కు పంపాక పూర్తి స్థాయిలో వివరాలు వెల్లడిస్తామని సీపీ తెలిపారు. ఆయన వెంట ఎల్బీనగర్ జోన్ డీసీపీ సాయి శ్రీ వనస్థలి పురం ఏసీపీ పురుషోత్తం రెడ్డి, హయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

నవతెలంగాణ

# 150 మంది అనాథ విద్యార్థులకు ప్యారడైజ్ బిర్యానీ



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

ప్రపంచంలో ఎక్కువ మంది ఇష్టపడే బిర్యానీ ప్యారడైజ్ ఫుడ్ కోర్ట్, ఎల్బీ నగర్ ప్రాంతంలోని అనాథ విద్యార్థి గృహ అనాథాశ్రమంలో పిల్లల కోసం ఈ సంస్థ 150 మంది అనాథ పిల్లలకు రుచికరమైన బిర్యానీ భోజనాన్ని అందించి ఆనందపరిచింది. ఈ సందర్భంగా కుశాగ్ర గుప్తా- వైస్ ప్రెసిడెంట్, మార్కెటింగ్ హెడ్, ప్యారడైజ్ ఫుడ్ కోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ మాట్లాడుతూ "ప్రతి పిల్లవాడు పౌష్టికాహార భోజనానికి అర్హుడు. ఆనంద క్షణాలను అనుభవించే అవకాశం ఉందని వేం విశ్వసిస్తున్నాం. వారికి సంతోషకరమైన బిర్యానీ విందు అందించగలగడం, ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలను సృష్టించే అవకాశం లభించటం మా అదృష్టం" అన్నారు.

# అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నవతెలంగాణ-సుల్తాన్‌బజార్**

అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గౌలిగూడ అగ్నిమాపక కేంద్రం ఫైర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం గౌలిగూడలోనీ అగ్నిమాప కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వంటింటి పై భాగంలో గాలి వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు. చిన్నపిల్లలను అజాగ్రత్తగా వంట గదిలో వదలరాదన్నారు. ఎల్పిజీ వాడకం పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ వాల్యూమ్ ఆపివేయాలనీ, గ్యాస్ లీక్ అవుతున్నట్టు అనుమానం వస్తే వెంటనే రెగ్యులేటర్ వాల్యూను ఆపివేయాలని సూచించారు. ఎలక్ట్రికల్ స్విచ్లు ఆన్ ఆఫ్ చేయొద్దు అన్నారు. వంట గదిలో కిరోసిన్ డీజిల్ పెట్రోల్ అదనపు గ్యాస్ సిలిండర్ వంటివి ఉంచరాదని సూచించారు. స్కూల్స్ షాపింగ్ మాల్ హాస్పిటల్లో అగ్నిమాపక పరికరాలు ఉంచుకోవాలని సూచించారు. షాపింగ్ మాల్స్‌లో ఎలక్ట్రికల్ సామాగ్రి ఐఎస్ మార్కు గల వాటిని మాత్రమే వాడాలని సూచించారు. గోదాములు. గిడ్డంగుల్లో స్టాక్ ను చెక్క సీపర్లపై మాత్రమే నిల్వ చేయాలన్నారు. వివిధ రకాల వస్తువులను స్టోరేజ్ హాల్లో వేరువేరుగా నిల్వ చేయాలనీ, నిలువల మధ్యలో గ్యాప్ క్రాస్ సెక్షన్లను ఉంచాలన్నారు. అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే 101 కి సమాచారం అందించాలని కోరారు.

# ఉద్యమకారులను గౌరవించాలి

**నవతెలంగాణ-చంద్రాయణగుట్ట**

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి గౌరవించాలని తెలంగాణ ఉద్యమ కారుడు గడ్డమీది హరినాథ్ గౌడ్ అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఎంతో మంది తమ శక్తి కొలది పోరాడారు అనీ, వారిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం సరైన న్యాయం చేయాలలన్నారు. ప్రాణలు కొల్పున వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలనీ, జైలుకు వెళ్లిన వారికి పింఛన్ ఇవ్వాలనీ, ఆర్థికంగా వెనుకబడిన వారికి జీవనోపాధి కోసం చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే విధంగా ఆర్థిక సాయం సబ్సిడీ ద్వారా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఎంతోమంది అమరులు అయ్యారనీ, అక్రమ కేసులు ఎదుర్కొన్నారనీ, అందులో తాను కూడా బాధ్యుడిని అని తెలిపారు. ప్రభుత్వం గుర్తు పెట్టుకుని ఉద్యమకారులను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం, ఉద్యమాన్ని మీద వేసుకుని కేసులు అనుభవించిన వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో పలు మార్లు జైలుకు వెళ్లి తాను శిక్ష అనుభవించాననీ, ఇప్పటి వరకు ప్రభుత్వం తన లాంటి ఉద్యమకారులకు ఎలాంటి సాయం చేయలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కండ్లు తెరిచి ఆదుకోవాలని కోరారు.



వెంకటేశ్వరనగర్ రోడ్డు నెంబర్ 14లో నివాసముండే రమావత్ అనురాజ్ గుండె నొప్పితో హైటెక్ సిటీలో గల మెడికవర్ హస్పిటల్‌లో చికిత్స పొందారు. వారి ఆర్థిక పరిస్థితి గమనించి సీఎం సహాయ నిధి ద్వారా రూ.22 వేల చెక్కును బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి అందజేశారు. **నవతెలంగాణ-బంజారాహిల్స్**

# ఎంపీ బ్రిజ్ భూషన్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

- నారాయణగూడ ఫ్లై ఓవర్ వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం
- రెజ్లర్లకు ప్రజా, కార్మిక, రైతు సంఘాల మద్దతు, నిరసనలు



**నవతెలంగాణ-హిమాయత్‌నగర్**

దేశానికి అనేక బంగారు పతకాలను సాధించిన రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్ శరణ్ సింగ్‌పై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం దేశవ్యాపితంగా రెజ్లర్లకు మద్దతుగా సంఘీభావం తెలుపుతూ నిరసన కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాల వేదిక, కార్మిక సంఘాల న్యాయకత్వంలో హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వంపై నిరసన తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఊరేగింపుగా నినాదాలు చేస్తూ నారాయణగూడ ఫ్లై ఓవర్ వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. నేడు దేశవ్యాపితంగా అన్ని కార్మిక, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలియజేస్తూ లైంగిక దాడులకు గురైన రెజ్లర్లకు సంఘీభావం, సానుభూతి, మద్దతు తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎంపీ బ్రిజ్ భూషన్ శరణ్ సింగ్‌ను పార్లమెంటు సభ్యత్వం నుంచి అనర్హుడిగా ప్రకటించాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు డిమాండ్ చేశారు. 37 రోజులుగా రెజ్లర్లు (మల్లయుద్ధం యోధులు) తమపై జరిగిన లైంగిక దాడికి వ్యతిరేకంగా బాధ్యులైన బ్రిజ్ భూషన్ శరణ్ సింగ్‌పై తగిన చర్యలు తీసుకోకుండా జాప్యం చేస్తున్నందుకు నిరసనగా నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఊరేగింపుగా వెలుతున్న రెజ్లర్లపై అమానుషంగా లాఠీచార్జీ చేసి అరెస్టు చేయడం హేయమైన చర్యని వక్తలు పేర్కొన్నారు. తమపై లైంగిక దాడి జరిగిందని జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలు చేస్తున్న జాతీయ మహిళా కమిషన్ స్పందించి సుమోటాగా విచారణ చేపట్టకపోవటం మహిళా కమిషన్ కేంద్ర ప్రభుత్వ తొత్తుగా పని చేస్తుందన్నారు. ప్రభుత్వం కనీసం సానుభూతి చూపెట్టకుండా రెజ్లర్లను మానసిక వేదనకు గురి చేయటంతో ప్రభుత్వంపై నిరసనలో భాగంగా వారు పొందిన బంగారు పతకాలను గంగానదిలో పారవేసేందుకు సిద్ధపడ్డా ప్రభుత్వం, అధికారులు కనీసం ఆపకుండా గుడ్లు అప్పగిచ్చి చూడటం చాలా ఘోరమైన విషయమని వారు అభిప్రాయపడ్డారు. గంగానది ఒడ్డున బోరున విలపిస్తున్న రెజ్లర్లకు రైతు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు సామాజిక సేవకులు వారికి అండగా నిలబడి గంగానదిలో బంగారు పతకాలను పడవేయరాదని ఈ ప్రభుత్వం దిగివచ్చేంత వరకు పోరాటం చేసి రెజ్లర్లపై దాడికి పాల్పడిన బ్రిజ్ భూషన్‌పై చర్యలు తీసుకునేంత వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చి వెనకకు మళ్ళించారు. దానిలో భాగంగానే దేశంలోనే కార్మిక, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, మీడియా మిత్రులు దేశవ్యాపితంగా నిరసన కార్యక్రమాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వ మహిళా వ్యతిరేక విధానాలను ఆపాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. హైదరాబాద్‌లో కార్మిక సంఘాల నాయకులు ఏఐటీయూసీ జాతీయ నాయకులు బి.వి.విజయలక్ష్మి, వి.యస్.బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఈయూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, ఉపప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా, ఉపాధ్యక్షులు పి.ప్రేంపావని, రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, వర్కింగ్ ఉమెన్ ఫోరం కో-కన్వీనర్ ఎ.కమలారెడ్డి, ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, నాయకులు రమేష్, ఉమర్‌ఖాన్, లతీఫ్, సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, రాష్ట్ర కార్యదర్శి బి.మధు, రాష్ట్ర కమిటీ సభ్యులు వై.సోమన్న, ఎ.సునిత, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేష్, నాయకులు మోహన్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**నవతెలంగాణ-హిమాయత్‌నగర్**

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం గన్ పార్క్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర కమిటీ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేండ్లు గడుస్తున్నా ఇంత వరకు ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదన్నారు. జూన్ 2వ తేదీన నిర్వహించే దశాబ్ది ఉత్సవాల్లో తెలంగాణ ఉద్యమకారులను గౌరవించాలనీ, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు, బీసీ రుణాలు, తదితర వాటిల్లో 20 శాతం కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించాలనీ, అన్ని రంగాల్లో సీమాంధ్ర కార్పొరేట్ వర్గాల పెత్తనాన్ని నిర్మూలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం వైస్ చైర్మన్ బి.ఇంద్రకుమార్, ప్రధాన కార్యదర్శి పటోళ్ళ సురేందర్ రెడ్డి, నాయకులు జె.సుదర్శన్, జె.విష్ణువర్ధన్, కె.వీరస్వామి, రాంచందర్, మాణిక్యం, జగన్, తదితరులు పాల్గొన్నారు.

# నాలా పూడికతీత పనులు వేగవంత చేయాలి

**నవతెలంగాణ-అంబర్‌పేట**

నాలా పూడిక తీత పనులను వేగవంత చేయాలని అంబర్ పేట కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్‌లో స్థానిక అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకుని నాలా పూడికతీత పనులను వేగవంతంగా చేయాలన్నారు. ప్రేమనగర్‌లో నాలా పూడికతీత పనుల్లో కాంట్రాక్టర్, సిబ్బంది నిర్లక్ష్యంగా వహిస్తుండటంతో సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు నాలా పూడికతీత పనులు చేస్తూ తీసిన మట్టిని వెంటనే తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నజీర్, హనుమంతు



చారి, సంతోష్ చారి, వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గ పాల్గొన్నారు.

# నికెలోడియన్ 13వ స్వదేశీ ఐపీ- "కన్హా- మోర్పంఖ్ సామ్రాట్" సోనిక్‌లో ప్రత్యక్ష ప్రసారం

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

స్థానిక ఐపీలు, కేటగిరీ లీడర్, బాలలకు వినోదాన్ని అందతించడంలో అగ్రగామిగా ఉన్న నికెలోడియన్ తన సారథ్యంలో నిలకడగా సరికొత్త ఆవిష్కరణలను అందుబాటులోకి తీసుకొస్తూ, తన నాయకత్వాన్ని పటిష్టం చేసుకోవడాన్ని కొనసాగిస్తోంది. మోటు పత్లుఐకానిక్ స్నేహం నుంచి, మాయలతో కూడిన రుద్ర సాహసాలు, చికూ, బంటీల సాపేక్ష తోబుట్టువుల పరిహాసం నుంచి అభిమన్యు కీ ఏలియన్ ఫ్యామిలీతో మొదటి కిడ్స్ కామెడీ సిరీస్‌తో స్వదేశీ సైన్స్ ఫిక్షన్ వరకు బాలల ఫ్రాంచైజీ వైట్‌స్పేస్‌లో మరెన్నింటినో ఆకర్షణీయమైన, లీనమయ్యే కథలకు ఉన్న డిమాండ్‌ను గుర్తించి, స్థిరమైన వాటిని ప్రసారం చేసింది. నికెలోడియన్ ఇటీవల తాను ప్రకటించిన 13వ స్వదేశీ ఐపీ మోప్పంఖ్ సామ్రాట్‌ను సోనిక్‌లో మే 28 నుంచి ప్రతిరోజూ ఉదయం 10.30 గంటలకు ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. ఇందులో అతని సాహసోపేతమైన చర్యలు, ప్రేమ, దయకు సంబంధించి అతను నేర్చుకున్న పాఠం ఉంటుంది. విస్తృత ఆకర్షణకు ఉన్న సామర్థ్యాన్ని గుర్తిస్తూ, నికెలోడియన్ తన ఛానెల్‌తో పాటు వయాకామ్ 18 హిందీ జనరల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెల్ కలర్స్ రిస్తేలోనూ ప్రసారం చేస్తోంది.

# హైదరాబాద్ పహిల్వాన్ యూట్యూబర్ ఎడిటర్ ఎం.కార్తీక్‌కు సన్మానం

**నవతెలంగాణ-అడిక్‌మెట్**

సోషల్ మీడియాలో దూసుకెళ్తున్న హైదరాబాద్ పహిల్వాన్ యూట్యూబ్ ఛానల్ ఎడిటర్‌కు పురస్కారం లభించింది. డాక్టర్ దాసరి మెగా అవార్డ్స్ 2023 కల్చరల్ సెంటర్ ఆర్టిసి క్రాస్ రోడ్డులో జరిగిన సమావేశంలో హైదరాబాద్ పహిల్వాన్ యూట్యూబ్ ఎడిటర్ ఎం.కార్తీక్ కుమార్‌కు అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఐడీసీ తెలంగాణ ఎస్.వేణుగోపాల్ చారి మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగంలో మీడియా రంగం దూసుకెళ్తున్న పరిణామంలో సోషల్ మీడియాలో తమదైన శైలిలో హైదరాబాద్ ప్రజలను ఒప్పించి మెప్పించే విధంగా నిర్వహించే కార్యక్రమాల కేంద్ర బిందువుగా హైదరాబాద్ పహిల్వాన్ యూట్యూబ్ ఛానల్ నిలిచిందన్నారు. హైదరాబాద్ పహిల్వాన్ ఎడిటర్ ఎం.కార్తీక్ కుమార్ పై ప్రశంసల జల్లు కురిపించారు. అనంతరం అవార్డు నందుకున్న హైదరాబాద్ పహిల్వాన్స్ యూట్యూబ్ ఎడిటర్ ఎం.కార్తీక్ కుమార్ మాట్లాడుతూ విజ్ఞానం ఆలోచన ఎవరి సొత్తు కాదనీ, సమాజంలో జరుగుతున్న విషయాలను ఉన్నది ఉన్నట్టు ప్రజలకు వివరించడమే తమ ఛానల్ ప్రత్యేకత అన్నారు. సమాజంలో అత్యధిక శాతం ఉన్న బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం హైదరాబాద్ పహిల్వాన్స్ ఛానల్ వీక్షకుల ఆదరాభిమానాలు అందుకుని తనకు ఈ అవార్డు స్థాయికి తీసుకొచ్చిన ప్రేక్షకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



## మనసు చాటి... మానవత్వం చాటుకుని..

- నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-జవహర్‌నగర్

నిరుపేద కుటుంబానికి మనసు చాటి.. గొప్ప మానవత్వం చాటుకున్నాడు సామాజిక వేత్త కొమ్మరాజుల వెంకటేష్. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని సంతోష్‌నగర్ కాలనీలో నివసించే నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మి ఇటీవల మరణించింది. విషయం తెలుసుకున్న సామాజిక వేత్త వెంకటేష్ వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి గురువారం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకుంటేనే నిజమైన ఆనందం లభిస్తుందని, ప్రతీ ఒక్కరు ఆదుకొనే గుణం అలవర్చుకోవాలని కోరారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బీఆర్ఎస్ సీనియర్‌నాయకుడు 50 కిలోల బియ్యాని బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సోను, కిషన్, ప్రవీణ్కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా డివిజన్ సాయిబాబా నగర్‌లో మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో యాదవ సోదరుల ఆహ్వానం మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దళిత విభాగం చైర్మెన్ పత్తి కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు , కాంగ్రెస్ నాయకులు ఆడెపు శ్రీనివాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా



ఉప్పల్ నియోజకవర్గంలోని పలు వివాహ వేడుకలకు, శుభ కార్యాలకు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌తో కలిసి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ .

నవతెలంగాణ-కాప్రా



**బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి శంకర్ రాజు గురువారం అమీర్‌పేటలోని బీపీఓ కన్వర్జెన్స్ ప్రయివేటు లిమిటెడ్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.టీటీఐ సిబ్బంది జ్యోతి, చక్రధర్, వెంకటప్రసాద్, నరసింహా, బీపీఓ కన్వర్జెన్స్ ప్రాసెస్ మేనేజర్ శ్రీనివాస్, శ్రీకాంత్, ముదెసిర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.**

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

## ముగిసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

- ధ్రువీకరణ పత్రం అందజేసిన మంత్రి

నవతెలంగాణ-కంటోన్మెంట్

మారేడ్ పల్లిలోని మున్సిపల్ గ్రౌండ్ లో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గత 30 రోజులుగా నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ గురువారం ముగిసింది. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వివిధ క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని చెప్పారు. ఇటీవలనే మండల స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ముఖ్యమంత్రి కప్ క్రీడా పోటీలను నిర్వహించిన విషయాన్ని వివరించారు. వేసవి సెలవులలో విద్యార్థులు తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని.. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ క్రీడలలో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. తరచుగా క్రీడలలో పాల్గొనడం వలన మానసికంగా, శారీరకంగా ఎంతో ఉత్సాహంగా, ధృడంగా తయారవుతారని పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో రాణించే క్రీడాకారులను తగిన విధంగా



గౌరవిస్తూ మరింతగా ప్రోత్సహిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో క్రీడాకారులకు 2 శాతం రిజర్వేషన్ కల్పించిన విషయాన్ని తెలిపారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. మంత్రి శ్రీనివాస్ యాదవ్ క్రీడాకారులకు ధ్రువీకరణ పత్రాలు బహుమతులు అందజేశారు. కార్పొరేటర్ కొంతం దీపిక, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డీసీ ముకుంద రెడ్డి, వేణుగోపాల్, స్పోర్ట్స్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది వేడుకలను పండగ వాతావరణంలో నిర్వహించాలి




- జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్,

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా దశాబ్ది వేడుకలను పండగ వాతావరణంలో జరిగేలా అధికారులందరూ సమన్వయంతో తమ విధులు నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. గురువారం సమావేశ మందిరం లో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, జిల్లా గ్రామీణాభివద్ధి అధికారిణి పద్మజారాణితో పాటు జిల్లా స్థాయి అధికారులు, డిప్యూటీ కమిషనర్లు, మున్సిపల్ కమిషనర్లతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందని ఈ విషయంలో జిల్లాలో పండగ వాతావరణంలో వేడుకలు జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులందరూ సమన్వయంతో చేపట్టబోయే కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు చర్చించుకోవాలన్నారు. అలాగే ఆయా శాఖలు నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లన్నింటినీ ఒక రోజు ముందుగానే అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఈ విషయంలో సంబంధిత శాఖల సహకారం తీసుకోవా లన్నారు. ఈ సందర్భంగా 21 రోజుల పాటు జరగబోయే కార్యక్రమాలకు సంబంధించి జిల్లా, నియోజకవర్గ, మండలాల ప్రత్యేకాధికారులతో పాటు సంబంధిత జిల్లా శాఖల అధికారులు ఇప్పటి వరకు చేసిన పనుల పురోగతి ఎంత వరకు వచ్చింది ? ఇంకా ఏఏ పనులు చేపట్టాల్సి ఉంది ? తదితర వివరాలను అడిగి తెలుసుకొన్నారు. కీసర ఆర్డీవో రవి, జిల్లా ప్రత్యేకాధికారులు, డిప్యూటీ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారంలో టిమ్స్ ఆస్పత్రి నిర్మాణానికి ఆమోదం

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డ్ ప్రాంతంలోని ఎనిమిదో వార్డ్ బొల్లారంలో 28 ఎకరాల స్థలంలో తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న టీమ్స్ ఆస్పత్రి నిర్మాణం కోసం బోర్డు పాలకమండలి అంగీకారం తెలిపింది. గురువారం బ్రిగేడియర్ సోమశంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఈవో మధుకర్ నాయక్ నామినేటెడ్ సభ్యుడు రామకష్ణ ఇంకా జై జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొని అనుమతిపై సుదీర్ఘంగా చర్చించారు అనంతరం ఆమోదం తెలిపారు. ఒక స్క్వేర్ యార్డ్ కు 500 రూపాయలు చొప్పున బెటర్మెంట్ ఛార్జ్ వసూలు చేయాలని తీర్మానించింది. అలాగే ఆస్పత్రికి సంబంధించిన మురుగు కాలువ నిర్మాణం కోసం ప్రత్యేకంగా పైపులను ఏర్పాటు చేసి జనప్రియ కల్వర్టు వద్ద



కలపాలని కూడా నిర్ణయించారు. అలాగే 2023-24 కి సంబంధించి బడ్జెట్ అంశంపై చర్చించారు రూ. 300 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆ తీర్మానాలను ఆమోదానికి పూణే సదరన్ కమాండర్ కార్యాలయానికి పంపనున్నారు. అలాగే పలు అంశాల పైన పాలకమండలి సుదీర్ఘ చర్చలు జరిపి ఆమోదం తెలిపింది.

## ఆరోగ్య తెలంగాణే... సీఎం కేసీఆర్ విజన్



- కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-జవహర్ నగర్

ఆరోగ్య తెలంగాణే సీఎం కేసీఆర్ విజన్ అని, 9 ఏండ్లల్లోనే ప్రభుత్వ ఆస్పత్రుల రూపురేఖలు మారిపోయాయని, ఆసియా ఖండంలోనే తెలంగాణ మెడికల్ హబ్ అవతరించిందని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. కార్పొరేషన్‌లోని బీజేఆర్ నగర్‌కు చెందిన యాదమ్మ మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతూ నిమ్స్ దవాఖానాలో చేరగా ఆమె వైద్య ఖర్చుల కోసం కార్పొరేటర్ ఆశాకుమారిని సంప్రదించగా వెంటనే మంత్రి దష్టికి తీసుకెళ్లారు. గురువారం మంత్రి చేతుల మీదుగా రూ. 2.50లక్షల ఎల్ఓసీని బాధిత కుటుంసభ్యులకు అందజేశారు. మంత్రికి బాధిత కుటుంబసభ్యులు దన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ స్థానిక అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, 7వ డివిజన్ అధ్యక్షుడు మెట్టు వెంకన్న, నాయకులు బండకింది ప్రసాద్, బాలరాజు, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ప్రాంగణాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరిగే వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి గురువారం పరిశీలించారు. ఈ మేరకు అధికారులకు సూచనలు చేశారు. దశాబ్ది వేడుకలకు మంత్రి రాక నేపథ్యంలో జాతీయ పతాకావిష్కరణ చేసే చోటుతో పాటు అక్కడ పాటించాల్సిన ప్రొటోకాల్, స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన అలంకరణ, మంత్రితో పాటు కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు కూర్చునే సభావేదిక వద్ద ఏర్పాట్లు, అలంకరణ, అవార్డులు అందించే చోటుతో పాటు తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... మంత్రి మల్లారెడ్డి ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ ప్రాంగణా నికి చేరుకొని జాతీయ పతాకావిష్కరణ మొదలుకొని తిరిగి వెళ్ళే వరకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో ఉంటూ వారికి కేటాయించిన విధులను తప్పకుండా పాటించాలని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్ , రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసమూర్తి, ఏసీపీ రామలింగరాజు, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## దాతల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

ప్రభుత్వం, దాతల సహకారంతో ఆలయాన్ని అభివద్ధి చేస్తూ భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్టు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. గురువారం అమీర్‌పేటలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి పార్థసారధి, సుశీల దంపతులు, వారి కుమార్తె పద్మజ, అల్లుడు శివకుమార్‌ల సహకారంతో నిర్మించనున్న రథం మండపం నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. ముందుగా మంత్రికి ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి రోజు రోజుకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, అందుకు అనుగుణంగా ఆలయ అభివద్ధికి కషి చేస్తున్నట్లు చెప్పారు. దాతల సహకారంతో ఇప్పటికే ఆలయం ముందు రేకుల షెడ్డు నిర్మాణం, గ్రానైట్ ఏర్పాటు పలు అభివద్ధి పనులు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. అమ్మవారి ఉత్సవాల సమయంలో ఊరేగింపు నిర్వహించే రథం కోసం నూతనంగా మండపం నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఈట నరేందర్, రథం మండపం దాత పార్థసారధి దంపతులు, చైర్మెన్ మల్లిఖార్జునప్ప, నాయకులు ప్రవీణ్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, కూతురు నర్సింహ, గులాబ్ సింగ్, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం....

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం నాగారం మున్సిపాల్టీలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణ పై కౌన్సిలర్స్ ,కో ఆప్షన్ సభ్యులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ నాగారం పట్టణంలో జరిగే ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. 9 ఏండ్లలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియచేయాలని,ఈ ఉత్సవాలలో నాగారం ,రాంపల్లి ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని కోరారు. సమావేశంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, ఇన్‌ఛార్జి కమిషనర్ చంద్రశేఖర్, కౌన్సిలర్స్ , కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కాప్రా



రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి గురువారం తన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనికుల సంక్షేమానికి కృషి చేస్తానని, నూతనంగా ఎన్నికైన కార్య వర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం ప్రెసిడెంట్ ప్రదీప్ కుమా ర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస రావు, కోశాధికారి రవి గోలి, కష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, పిట్టల నరేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

# 22 అంశాలతో కూడిన ఎజెండాకు ఏకగ్రీవ ఆమోదం



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు పాలక వర్గం మొత్తం ఐక్యంగా పనిచేస్తుందని నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో 22 అంశాలతో కూడిన ఎజెండాకు ఏకగ్రీవ ఆమోదం లభించిందని అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు మద్ది యుగంధర్ రెడ్డి, ఎంపల్ల అనంతరెడ్డిలతో కలిసి మేయర్ మాట్లాడారు. నగర పరిధిలో పార్కుల సంరక్షణకు పెద్దపీట వేస్తూ కాంపౌండ్ వాల్ నిర్మాణం, అభివృద్ధి,రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు, భూగర్భ డ్రైనేజీ, అవసరమైన చోట విద్యుత్ వైర్ల మార్పిడంతో పాటు పబ్లిక్ టాయిలెట్లలో మహిళల కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని సూచించినట్టు తెలిపారు. ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, సానిటరీ ప్యాడ్స్ వెండింగ్ మెషిన్ పాటు ఇన్సినరేటర్ కూడా అందుబాటులో ఉంచాలని సభ్యులు తెలిపారు. దీనికి ఏకగ్రీవంగా ఆమోదం లభించిందని అన్నారు.స్వచ్ఛ సర్వేక్షన్ 2023-24 లో భాగంగా"మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షహర్" నినాదంతో రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ (ఆర్.ఆర్.ఆర్) పేరుతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కార్పొరేషన్ పరిధిలోని ప్రజల వద్ద, ఇండ్లలో నిరుపయోగంగా ఉన్న సేకరించిన వస్తువులను ఆర్.ఆర్.ఆర్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించే విధంగా వివిధ శాఖల అధికారుల సమన్వయంతో రోజువారి కార్యక్రమాలు నిర్వహిం చుటకు కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలో ఘన వ్యర్థాల శుద్ధీకరణ పార్క్ (వేస్ట్ ప్రాసెసింగ్) 'పార్క్) యందు అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాలనీల అధ్యక్ష, కార్యదర్శులతో "స్టడీ టూర్" ఏర్పాటు చేయాలన్నారు. వీధి కుక్కలను దత్తత తీసుకునే కార్యక్రమం'లో భాగంగా వివిధ కాలనీలలో వీధి కుక్కలను దత్తత తీసుకొని వాటిని పోషిస్తున్నటువంటి జంతు ప్రేమికులను ఘనంగా సన్మానించారు. పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలో గల "స్ట్రీట్ వెండర్ జోన్స్" (90) స్టాల్స్ కు స్ట్రీట్ వెండర్లు కేటాయించుటలో భాగంగా స్ట్రీట్ వెండర్స్ సమావేశం ఏర్పాటు చేసి, వీధులలో విక్రయించడం వలన ప్రజలకు కలిగే అసౌకర్యాలను తెలియజేస్తూ స్ట్రీట్ వెండింగ్ జోన్స్ కేటాయిం చుటకు వారికి తగు సూచనలు జారీ చేయుట గురించి. బుద్ధానగర్ కమ్యూనిటీ హాల్ నందు వారితో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుం దని అన్నారు.కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వంశీ కృష్ణ,డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కొ ఆప్షన్ సభ్యులు, మున్సిపల్,రెవిన్యూ,జలమండలి అధికారులు, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 3న రైతు దినోత్సవం



నవతెలంగాణ-తుర్కయాంజాల్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 3న అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని రైతు వేది కలో నిర్వహించే రైతు దినోత్స వాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షు డు వంగేటి లక్ష్మారెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల సంక్షే మం కోసం రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రైతు దినోత్సవానికి మండలంలోని గ్రామాల రైతు సమితి కో ఆర్డినేటర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, ఎంపీపీ, సహకార సంఘాల చైర్మన్లు, వ్యవసాయ, ఆర్టికల్చర్ మండల స్థాయి అధికారులు, రైతులు ఉదయం 10 గంటలకు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రైతుబంధు సభ్యులు దర్శన్ రెడ్డి, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ కందాల బాలదేవ రెడ్డి, బ్యాంకు డైరెక్టర్ సామ సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'భగత్ సింగ్ నగర్ వాసులను ఆదుకోవాలి'



నవతెలంగాణ - బోడుప్పల్

గాలివానకు తీవ్రంగా నష్టపోయిన పీర్జాదిగూడ మొదటి డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ వాసులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ కోరారు. ఈ మేరకు గురువారం సీపీఐ నాయకులతో కలిసి భగత్ సింగ్ నగర్ ను ఆయన సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బుధవారం కురిసిన అకాల వర్షం కారణంగా గుడిసెలపై చెట్లు విరిగిపడ్డాయని, రేకుల ఇండ్ల వారి రేకులు ఎగిరిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిరాశ్రయులైన పేదలను సర్కారు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు జ్యోతి, సీపీఐ నాయకులు ఇస్తారి, సోమరాజు, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ-తుర్కయాంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ 18వ వార్డులో కౌన్సిలర్, తెలంగాణ పీసీసీ సభ్యులు కాకుమాను సునీల్ గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ ఈ నెల 1 నుంచి 6 వరకు ఎస్సీ జోసెఫ్ స్కూల్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నర్సింహ గారు, వివిధ కాలనీ అధ్యక్షులు , కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలు అమ్మితే జైలుకే

- రాచకొండ సీపీ దేవేందర్ సింగ్



నవతెలంగాణ - హయత్ నగర్

కల్తీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేస్తే వారు జైల్ కు వెళ్లడం ఖాయమని రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ హెచ్చరించారు. గురువారం ఎల్బీనగర్ లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో కల్తీ విత్తనాలు అమ్మిన నిందితుల వివరాలను మీడియాకు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పల్నాడు చెందిన గద్దం రవీంద్రబాబు చాలా కాలం నుండి మహారాష్ట్రంలోని నాగపూర్ లో నివాసం ఉంటున్నాడు. అతనికి తోడుగా కృష్ణా జిల్లా మైలవరానికి చెందిన రావి ప్రసన్న కుమార్ చౌటుప్పల్ లో నివాసం ఉంటూ పెర్టిలైజర్ దుకాణం నడుపుతున్నాడు. వీరితో పాటు చిత్తూరు జిల్లా మదనపల్లె కు చెందిన నర్సింహులు ఒరిజినల్ పత్తి విత్తనాలతో పాటుగా నకిలీ విత్తనాలను రైతులకు విక్రయాలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి నాగపూర్ కు విక్రయాలు చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ ఓ టీ పోలీసులు, చౌటుప్పల్ పోలీసులు, వ్యవ సాయ శాఖ అధికారులతో కలిసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి స్పురియోస్ పత్తి విత్తనాలు(బీటీ-3) 22టన్నులు, ఒక కారు, 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ మొత్తం సుమారు రూ.70లక్షలు ఉండవచ్చుని పేర్కొన్నారు. వర్షా కాలం ప్రారంభం అయిన సందర్భంగా ఈనెల 15వరకు కల్తీ విత్తనాలపై మూడు జిల్లాల వ్యవ సాయ శాఖ అధికారులతో స్పెషల్ డ్రైవ్ ఉంటుందని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోన్ ఎస్ ఓటీ డీసీపీ మురళీధర్, ఎల్బీనగర్ జోన్ డీసీపీ సాయి శ్రీ, ఎస్ ఓ టీ ఏసీపీ వెంకన్న, వనస్థలిపురం ఏసీపీ పురుషోత్తం రెడ్డి, ఎస్ ఓ టీ ఇన్ స్పెక్టర్ సుధాకర్, చౌటుప్పల్ ఇన్ స్పెక్టర్ దేవేందర్, ఎస్ఐ తకుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## యోగ శిక్షణా తరగతుల బ్రోచర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - చైతన్యపురి

ఈ నెల 4న నిర్వహించే షిరిడి సాయి అష్టాంగ యోగ శిక్షణ తరగతుల బ్రోచర్ ను ప్రముఖ యోగ గురువు యోగిరత్న స్వర్ణయోగి అవార్డు గ్రహీత ఇస్మాయిల్ గురూజీ, అలుగుబెల్లి వెంకటరెడ్డి సంకల్ప స్కూల్ డైరెక్టర్ రామ్ రెడ్డిలు గురువారం ఆవిష్కరించారు. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు ఉదయం 5గంటల నుంచి 7గంటల, సాయంత్రం 6:30 నుంచి 8:30 వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ శిక్షణలో 14 ఏండ్ల నుంచి 80 ఏండ్ల వయసు ఉన్నవారు పాల్గొనవచ్చునని తెలిపారు. నేచర్ క్యూర్ తరహాలో అందించే యోగ శిక్షణా తరగతులకు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. ఈ కార్యక్రమంలో అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, సరిత , ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఉపేందర్ ,నరేందర్, కవిత, విజయ తదితరులు పాల్గొన్నారు.

### సాధారణ సమావేశాన్ని బహిష్కరించిన

# కాంగ్రెస్ కౌన్సిలర్లు

నవతెలంగాణ-తుర్కయాంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పాలక వర్గంలో లుకలుకలు తారాస్థాయికి చేరాయి. గురువారం రాగన్నగూడ వార్డు ఆఫీస్ లో జరిగిన పాలకవర్గ సాధారణ సమావేశాన్ని కాంగ్రెస్ కౌన్సిలర్లు బహిష్కరించారు. చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి తీరును నిరసిస్తూ కాంగ్రెస్ సభ్యులందరూ సమావేశానికి హాజరు కాకపోవడం గమనార్హం. ఒప్పందం ప్రకారం రెండున్నర ఏండ్ల తరువాత చైర్మన్ పీఠం నుంచి దిగిపోవాల్సిందేనని డిమాండ్ చేశారు. గతవారం రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించి అనంతరం మాట తప్పారని దుయ్యబట్టారు. రాజీనామా చేసిన అనంతరం మళ్లీ అదే సీట్లో ఎలా కూర్చుంటారని ప్రశ్నించారు. 2022 జూన్ మాసానికే ఒప్పందం ముగిసిందన్నారు. రేపు, మాపు అంటూ కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. మల్ రెడ్డి రంగారెడ్డి, రాంరెడ్డి కుటుంబంపై గౌరవంతో ఇన్నాళ్ల ఓపిక పట్టామని, ఇకపై తిరుగుబాటు తప్పదని వారు హెచ్చరించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకుంటే... వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తీవ్రనష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా మల్ రెడ్డి బ్రదర్స్ చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలన్నారు. సొంత పార్టీ సభ్యుల నుంచే ప్రతిఘటన ఎదురు కావడంతో చైర్ పర్సన్ అనురాధ తీవ్ర మనస్తాపానికి గురయ్యారు.

# పెద్ద అంబర్‌పేటలో 450 కేజీల గంజాయి పట్టివేత



నవతెలంగాణ-హయత్ నగర్

తెలంగాణ లో పూర్తిగా గంజాయి స్మగ్లింగ్ వ్యవహారం లేకుండా చేయాలని ప్రభుత్వం కృత నిశ్చ యంతో ఉందని అందుకు ప్రజలు కూడా సహకరిం చాలని గంజాయి దొంగలను హెచ్చరించారు. పెద్ద అంబర్ పేటలో 450 కేజీల గంజాయిని గురువారం పట్టుకున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ తెలిపారు. గురువారం ఎల్బీనగర్ లో ఉన్న సీపీ క్యాంప్ కార్యాలయంలో నిందితుల వివరాలు కమిషనర్ మీడియా కు వెల్లడించారు. షేక్ బాబు మియా, సతీష్ జాదవ్,సుభాష్ జాదవ్,బాబు కాలే,షేక్ అజాజ్ సికిందర్ వీరంతా మహారాష్ట్రకు చెందిన వారు. వారికి తోడుగా ఆంధ్రప్రదేశ్ రంప చోడవరానికి చెందిన ధనులు కలిసి ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి లోని ఏజెన్సీ ప్రాంతం నుండి మహారాష్ట్ర లోని బీడ్ జిల్లా కు తరలిస్తున్నారు.రంపచోడవర ధను నుండి షేక్ బాబు మియా కేజీ 2వేల రూపాయల చొప్పున కొనుగోలు చేసేవాడు.మహా రాష్ట్ర లో కేజీ 10వేల రూపాయల చొప్పున అమ్మేవారు.అదేవిధంగా కొన్ని సార్లు తన కస్టమర్ లకు కేజీ 20వేలకు అమ్ముతున్నట్లు తెలిసింది. గురువారం వీరంతా కలిసి రంప చోడవరం వెళ్లి అక్కడ ఉన్న ధనును కలిసి 450కేజీల గంజాయి ని హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రకు తరలించేందుకు ఇన్నోవా కార్ లో ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో విశ్వసనీయ సమాచారం అందుకున్న హయత్ నగర్ పోలీసులు పెద్ద అంబర్ పేట ఔటర్ రింగ్ రోడ్డు వద్ద వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 450కేజీల గంజాయి, ఒక కార్,ఒక రాడ్,20వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం వాటి విలువ కోటి 2లక్షల రూపాయలు ఉంటుందని అన్నారు.ఆయన వెంట ఎల్బీనగర్ జోన్ డీసీపీ సాయి శ్రీ,వనస్థలి పురం ఏసీపీ పురుషోత్తం రెడ్డి,హయత్ నగర్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ ఐ శ్రీనివాస్ రావు లు వున్నారు.



## నియోజకవర్గ బీఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా శేఖర్



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ ఆర్గనై జింగ్ సెక్రటరీగా ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్‌కు చెంది న దుబ్బాక శేఖర్ నియామక మయ్యారు. ఈ మేరకు గురువారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతు ల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డికి, సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్పర్సన్ తీగల అనిత రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, ఆర్.కె.పురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, లింగ స్వామి గౌడ్, ఎంపి సాజిద్, పెంబర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 'బడి ఈడు పిల్లలందరూ చదువుకోవాలి'

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

బడి ఈడు పిల్లలు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని అబ్దుల్లాపూర్ మెట్ సర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశా నుసారం బడిబాట కార్యక్రమం విజయవంతం చేయడంపై గురువారం అబ్దు ల్లాపూర్‌మెట్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బడిబాట కార్యక్రమం బడి ఈడు పిల్లలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కార్యదర్శి ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్లు, అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేరళ స్టోరీ ఓ కల్పితభూతం

- ముగ్గురు యువతుల కిడ్నాప్‌నకు సంబంధించిన కల్పిత గాథ




నవతెలంగాణ-బంజారాహిల్స్

కేరళ స్టోరీ' ఓ కల్పిత భూతమని, ఒక ప్రయోజనాన్ని ఆశించి ఆ సినిమా తీశారని ప్రముఖ రచయిత, ఇండియన్ ఫిలిం సొసైటీకి చెందిన ప్రముఖుడు వి.కే. చెరియన్ వ్యాఖ్యానించారు. మీడియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్, ఇండియా (మెఫి) ఆధ్వర్యంలో గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఒక సదస్సులో ఆయన మాట్లాడారు. మెఫి చైర్మెన్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు కే. శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కేరళ నుంచి 32 వేల మంది యువతులు అదశ్యమైన నేపథ్యంలో ఈ సినిమా తీశామని నిర్మాతలు మొదట చెప్పుకున్నారని, తీరా సినిమా కోర్టుకు వెళ్లేసరికి ఇది ముగ్గురు యువతుల కిడ్నాప్‌కు సంబంధించిన కల్పిత గాథ అని సంజయ్ ఇచ్చుకున్నారని తెలిపారు. కేరళ నుంచి అదశ్యమైన యువతుల ఆచూకీ తెలియకుండా పోయిందన్న ప్రచారం గురించి ప్రస్తావిస్తూ క్రైమ్ రికార్డులను వెలికితీయగా అది అవాస్తవమని తేలిందని చెప్పారు. అపహరణ కేసులలో ఆచూకీ కనుగొన్న కేసుల శాతం జాతీయ స్థాయిలో 50 శాతం ఉండగా కేరళలో అది 86 శాతం ఉందని చెరియన్ వివరించారు. దేశ రాజధాని ఢిల్లీలో ఇది నాలుగు శాతం మాత్రమేనని ఆయన తెలిపారు. ఈ సినిమాను ప్రోత్సహించిన కేంద్ర ప్రభుత్వం దానికి వినోదపు పన్ను మినహాయించి ఒక కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నాటక ఎన్నికల ప్రచారంలో ఈ సినిమా గురించి సానుకూలమైన వ్యాఖ్యలు చేసిన తర్వాత దానిపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరిగిన మాట వాస్తవమేనని అయితే కేరళ ప్రభుత్వం గానీ, ప్రజలు గానీ ఆ సినిమాను అస్సలు పట్టించుకోనేలేదని చెరియన్ చెప్పారు. కేరళ స్టోరీ వంటి ప్రాపగండా సినిమాలు తీయడం ఇది కొత్త కాదని వంద సంవత్సరాల ముందు నుంచే ఇలాంటి సినిమాలు కొన్ని వచ్చాయని పేర్లతో సహా ఆయన వివరించారు. సీనియర్ జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు సంఘ్ పరివార్ సిద్ధాంతాలతో గత కొద్ది కాలంగా సినిమాలు వస్తున్నాయని అంటూ కేరళ స్టోరీ అందులో చివరిది కాబోదని అభిప్రాయపడ్డారు. ప్రజలలో విద్వేషాలను రెచ్చగొట్టే కేరళ స్టోరీ వంటి చిత్రాలను నియంత్రించే యంత్రాంగం లేదా అన్న ప్రశ్నక 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ ఉంది కదా' అన్నారు. మెఫీ ట్రస్టీ, ఐజేయూ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి తొలుత స్వాగతం పలుకగా, మెఫీ మేనేజింగ్ ట్రస్టీ దేవులపల్లి అమర్ వందన సమర్పణ చేశారు. ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఎం.ఏ.మాజీద్, టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి కే. విరాహత్ అలీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ.రాజేష్, హెచ్.యు.జె అధ్యక్ష, కార్యదర్శులు శిగా శంకర్ గౌడ్, హమీద్ షౌకత్, సీనియర్ జర్నలిస్టులు సోమ్ శేఖర్, డి. జగన్నాథరావు, పలువురు ప్రజాస్వామికవాదులు పాల్గొన్నారు.

# బోయిన్‌పల్లిలో ఎలక్ట్రిక్ కారు దగ్ధం

నవతెలంగాణ-సిటీబ్యూరో

సికింద్రాబాద్ బోయిన్‌పల్లిలో ఎలక్ట్రిక్ కారు దగ్ధమైంది. గురువారం బోయిన్‌పల్లి సీఐ కందుల రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కానాజీగూడాకు చెందిన జొనాథన్ ఎలక్ట్రిక్ కారులో వెళ్తుండగా భారీ శబ్ధం రావడంతో కారును రోడ్డుపక్కన ఆపారు. అదే సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి క్షణాలల్లో కారు మొత్తం పూర్తిగా దగ్ధమైంది. కారుతోపాటు పక్కనే ఉన్న బైక్‌కు మంటలు అంటుకున్నాయి. ప్రమాదం నుంచి కారు యజమాని త్రుటిలో తప్పించుకోగా, ద్విచక్రవాహనదారుడు బాల నర్సింహకు గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో విచారిస్తున్నామని సీఐ తెలిపారు. ఇదిలా ఉండగా గత ఐదు రోజుక్రితమే కారు బ్యాటరీ కొత్తది మార్చామని, దాని వల్లే సమస్య వచ్చిందని యజమాని అనుమానం వ్యక్తం చేశారు.

# గురుకుల ప్రవేశ పరీక్షలో ప్రభుత్వ విద్యార్థుల సత్తా

నవతెలంగాణ-సిటీబ్యూరో



తెలంగాణ రాష్ట్ర గురుకుల సెట్ 5వ తరగతి ప్రవేశ పరీక్షల్లో మేకల మండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో 20 మంది విద్యార్థులకుగాను 17 మంది వివిధ గురుకుల పాఠశాలలలో సీట్లు సాధించారని పాఠ శాల ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జున్ రెడ్డి గురవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విద్యార్థులకు మంచుకొండ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేనేజింగ్ ట్రస్టీ మంచుకొండ ప్రకాశం ప్రత్యేక టీచర్స్‌ను నియమించి ఎంట్రెన్స్‌కు అవసరమయ్యే ఫీజులు, బుక్స్, ఇతర ఖర్చులు చెల్లించారని ఆయన తెలిపారు. పేద పిల్లలు వృద్ధిలోకి రావాలన్న ఆశయంతో కోచింగ్ ఇప్పించారని గుర్తుచేశారు. మంచుకొండ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ మంచుకొండ ప్రకాశం, ట్రస్టీలు అనిత, ఎం.రవికుమార్, ఎ.సురేందర్, ఎం. వరుణ్ కుమార్‌లకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లితండ్రుల హృదయపూర్వక ధన్యవాదలు తెలిపారు. ఈ సందర్భంగా సీట్లు సాధించినా విద్యార్థులకు పుష్పగుచ్చం అందించి అభినందించారు.

# కార్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా బాలిక మృతి

నవతెలంగాణ-హయత్ నగర్

కార్ డ్రైవర్ నిర్లక్ష్యంగా ఉండడం వల్ల ఓ బాలిక మృతి చెందిన ఘటన ఎల్‌బీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ ఐ రవి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్‌బీనగర్ ఎన్ టీ ఆర్ నగర్ లో నివాసం ఉంటున్న సయ్యద్ అభి బుద్దిన్, శశీరేఖ దంపతులకు ధనలక్ష్మి(26నెలలు) అనే కూతురు ఉంది. వారు వారి ద్వీ చక్ర వాహనంపై పసికందును తీసుకుని బ్యూటీ పార్లర్ కు మన్సూరాబాద్ కు వెళ్లి తిరిగి వస్తుండగా మన్సూరాబాద్ భవాని నగర్ కాలనీ వద్ద ఉన్న ఆర్.కే కార్ డెకర్స్ వద్ద ఓ కార్ నిలిపి ఉంది. అయితే నిర్లక్ష్యంగా కార్ డ్రైవర్ డోర్ తెరవడంతో అది గమనించని వారు కార్ ను డీ కొట్టారు. దాంతో బాలిక కింద పడి పోవడంతో ఆమె తలకు బలమైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కామినేని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి పసికందు తుదిశ్వాస విడిచింది. పోలీసులు కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇప్పించండి

- డీఈవో రోహిణీకి హెచ్‌యూజే ప్రతినిధుల వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రయివేట్ స్కూళ్లలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇప్పించాలని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్‌యూజే-టీడబ్ల్యూజేఎఫ్) ప్రతినిధులు విద్యాశాఖ అధికారులను కోరారు. గురువారం హైదరాబాద్ జిల్లా డీఈవో ఆర్.రోహిణీని హెచ్‌యూజే ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందించారు. హైదరాబాద్‌లో పనిచేస్తున్న జర్నలిస్టుల్లో ఎక్కువ మంది పేద, మధ్యతరగతికి చెందిన వారేననీ చెప్పారు. ప్రస్తుతం ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు అధికంగా ఉన్నాయనీ, దీంతో వాటిల్లో చదివిస్తున్న జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారనీ తెలిపారు. తమ పిల్లల చదువులు జర్నలిస్టులకు భారంగా మారాయనీ డీఈవోకు వివరించారు. జర్నలిస్టుల జీవన ప్రమాణాలను, ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని, వారి పిల్లలకు కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థల్లో 50శాతానికి తగ్గకుండా ఫీజులో రాయితీ ఇప్పించాలనీ డీఈవో రోహిణికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తగిన ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. దీనికి ఆమె సానుకూలంగా స్పందించారు. డీఈవోను కలిసిన వారిలో హెచ్‌యూజే అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరుణ్ కుమార్, బి. జగదీశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గండ్ర నవీన్, ట్రెజరర్ రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగవాణి, జాయింట్ సెక్రటరీ మాధవరెడ్డి, కార్యవర్గ సభ్యులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



**సితాఫలమండీలోని ప్రభుత్వ స్కూల్ ప్రాంగణంలో దాదాపు రూ.30 కోట్ల ఖర్చుతో నిర్మించతలపెట్టిన ప్రభుత్వ స్కూల్, జూనియర్, డిగ్రీ కాలేజీ కొత్త భవనాల సముదాయానికి, కుట్టి వెల్లోడి ప్రభుత్వాస్పత్రిలో రూ.12.75 కోట్ల ఖర్చుతో నిర్మించతలపెట్టిన కొత్త ఆస్పత్రి భవన సముదాయానికి డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ గురువారం శంకుస్థాపన నిర్వహించారు. కార్పొరేటర్లు సామల హేమ, రాసురి సునీత, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, బీ ఆర్ ఎస్ యువ నేత రామేశ్వర్ గౌడ్ లతో పాటు పెద్ద సంఖ్యలో నేతలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్మాట్లాడుతూ సికింద్రాబాద్ లో 9 సంవత్సరాల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులు చిరస్మరణీయనంగా నిలుస్తాయని తెలిపారు.లాలాపేట, అడ్డగుట్ట లో కొత్తగా మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్ నిర్మిస్తున్నామని, లాలాపేట లో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. నవతెలంగాణ-ఓయూ**

# వరద నీటి ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి బాక్స్ డ్రయినేజీ నిర్మాణం



నవతెలంగాణ- నేరేడ్‌మెట్

వరద నీటి ముంపు సమస్య శాశ్వత పరిష్కారం కోసం బాక్స్ డ్రయినేజీ నిర్మాణం చేపట్టినట్లు వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తెలిపారు. వినాయక నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ రోడ్ నెంబర్ 10 లో నూతనంగా నిర్మిస్తున్న బాక్స్ డ్రయినేజీ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ క్యానం మాట్లాడుతూ ఈ బాక్స్ డ్రైన్ విషయంలో కాలనీవాసులు కొన్ని సమస్యలను తన దృష్టికి తీసుకొని వచ్చారని అవన్నీ పరిష్కారం చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్, డిప్యూటీ ఇంజనీర్ లౌక్య, అసిస్టెంట్ ఇంజనీర్ సత్యలక్ష్మి లను కాలనీకీ పిలిపించి, అక్కడ నెలకొన్న సమస్యను వారికి వివరించారు. ఈ సమస్య లేకుండా తగు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ హామీనిచ్చారు. సమస్యను సానుకూలంగా పరిష్కరించిన కార్పొరేటర్, ఇంజనీర్లకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అక్కడ పనిచేస్తున్న కాంట్రాక్టరుకు ఈ ఈ లక్ష్మణ్ ఇక్కడ పేర్కొన్న సిల్ట్ ను వెంటనే శుభ్రం చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్థానిక అధ్యక్షులు ఓం ప్రకాష్, కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డి, విజయలక్ష్మి రోహిణి, తదితరులు పాల్గొన్నారు



# హౌర్టింగ్ వల్ల పాన్ దుకాణంలో సామగ్రి దగ్ధం

నవతెలంగాణ-హయత్ నగర్

నగరంలో అనుమతి లేకుండా విచ్చల విడిగా ఏర్పాటు చేస్తున్న హౌర్డింగ్ వల్ల గురువారం తెల్లవారుజామున ఎల్‌బీనగర్ లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీ గణేష్ హార్డ్ వేర్ అండ్ పెయింట్ దుకాణం వద్ద ఉన్న ఇనుప స్తంభం నుంచి షార్ట్ సర్క్యూట్ రావడంతో పక్కనే ఉన్న హౌర్టింగ్ లకు మంటలు చెలరేగాయి. ఆ తర్వాత దాని పక్కనే ఉన్న పాన్ డబ్బాలో ఉన్న సిగరెట్,ఇతర సామగ్రి అంతా పూర్తిగా దగ్ధం అయ్యింది. ఫిర్యాదు స్వీకరించిన ఎస్ ఐ మధు కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# ఘనంగా సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు వేడుక

నవతెలంగాణ-సిటీబ్యూరో



జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ జోన్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమాన్ని అన్ని జోన్లలో నిర్వహించారు. సికింద్రాబాద్ జోన్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముగింపుకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఖైరతాబాద్ జోన్ విక్టరీ ప్లే గ్రౌండ్‌లో అడిషనల్ కమిషనర్ స్పోర్ట్స్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడా శిక్షణను అందించడానికి ఆరు నుండి 16 సంవత్సరాల విద్యార్థులకు జీహెచ్ఎంసీ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లను ప్రతి సంవత్సరం నిర్వహిస్తుందని తెలిపారు. ఈ ఏడా దికిగాను ఏప్రిల్ 25 నుంచి మే 31 వరకు 37 రోజుల పాటు క్యాంప్‌ను నిర్వహించారని తెలిపారు. ఈ సంవత్సరం 37,000 మంది విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాలు పాల్గొన్నారని తెలిపారు. చార్మినార్ జోన్, కులి కుతుబ్ షా స్టేడియం, సికింద్రాబాద్ మారేడ్ పల్లి ప్లే గ్రౌండ్, కూకట్ పల్లి - శేరిలింగంపల్లి జోన్ చందానగర్ పీజేఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్టేడియం, ఎల్బీనగర్ జోన్ ఉప్పల్ జోన్ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. జీహెచ్ ఎంసీ ప్లే గ్రౌండ్‌లతోపాటు 915 ప్లే గ్రౌండ్‌లలో 44 రకాల క్రీడల్లో శిక్షణ అందించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా విక్టరీ ప్లే గ్రౌండ్‌లో మార్చ్ పాస్ట్ నిర్వహించిన విజేతలకు మెడల్స్‌ని అడిషనల్ కమి షనర్ స్పోర్ట్స్ విజయలక్ష్మి అందజేశారు. ప్రథమ బహు మతి క్రికెట్ వీపీజీ, ద్వితీయ బహుమతి ఓల్డ్ సీబీటీ కోటర్స్ వాలీబాల్ , తృతీయ బహుమతి టైక్వాండో వీపీజీకి మెడల్స్ ను అందించారు. ఈ సందర్భంగా కోచ్‌లకు సర్టిఫికెట్ అడిషనల్ కమిషనర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ డైరెక్టర్ భాష, ఎంఐఎం కార్వాన్ కార్పొరేటర్ మందగిరి స్వామి యాదవ్, మంగల్ హట్ కార్పొరేటర్, కన్వీనర్ శశికళ, స్పోర్ట్స్ ఇన్స్పెక్టర్ ఆర్గనైజర్ టీ మాధవి, వీర్ ఆనంద్, డిప్యూటీ కమిషనర్ డాకు నాయక్ పాల్గొన్నారు.

# మచ్చబొల్లారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ- నేరేడ్‌మెట్



మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుమారు రూ 70 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ లు ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. కాశీపురం హౌసింగ్ కాలనీలో రూ 45 లక్షల వ్యయంతో కొత్త వాటర్ పైప్ లైన్లు, మధుర నగర్‌లో రూ 25 లక్షల తో సీసీరోడ్లను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా స్థానికులు గత 2 సంవత్సరాలలో జొన్నబండ చుట్టూ కాలనీలు పెరిగినందున వరద నీటి సమస్య ఉత్పన్నం అవుతోందని , సమస్య పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం అధి సునిల్ , డీఈ మహేష్ , డీజీఎం సాంబయ్య , మేనేజర్ రమేష్, ఏఇ లు స్వాతి, అనిల్,ఎస్ ఎస్ ప్రభా కర్, గంగా రాక్ ఎవెన్యూ, ఎంఈఎస్ కాలనీకి చెందిన నిర్వాసితుల సంక్షేమ సంఘం, తిరుపతిరెడ్డి, రంగరాజు, కొండల్ రెడ్డి, సుధాకర్, రమేష్, పురుషోత్తం ఆర్డీ, మదన్ రెడ్డి, కోటేష్ రెడ్డి, మహిపాల్ రావు, సతీష్ శర్మ, ఇలయాస్, మధు, కృష్ణారెడ్డి, శివకుమార్, రఘుపతి ఆర్డీ, శిరీష, సరిత, మల్లా రెడ్డి, వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం, పరమేష్, సాంబయ్య, వెంకట్, శోభన్, సరిత, కొండయ్య, శకుంతల నాయుడు, వీ వీ ఆర్ విష్ణు, సుదర్శన్, బల్వంత్ రెడ్డి, దేవా, సులోచన, నాగేశ్వర్ రావు, శ్రీను, రామ, వెంకటేష్ యాదవ్, సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు



## ధగధగలా తెలంగాణ

## దశాబ్ది విద్యుత్తు ఖజాన

జయహెూ విద్యుత్తు నిపుణులారా
జయజయహెూ కరెంటు కన్నులారా
దశాబ్ది ఉత్సవాల ధగధగలు మీరు
దయార్ద్ర ప్రభాకరుని దీవెనలు కోరు

అంధకార తెలంగాణ అవస్థలు గుర్తించి
అలుపెరగని శ్రమలతో టవర్లను నిర్మించి
కేసీఆర్ పిలుపునకు తొలివిజయం అందించి
కరెంటు కోతలను కనుమరుగు చేసితిరి

ట్రాన్స్కోలు జెన్కోలు ఒక్కతాటిపైకొచ్చి
తారతమ్యం చూపక మేధస్సువయోగించి
నాణ్యమైన విద్యుత్తు నలుదిక్కులపుట్టించి
నవీనతెలంగాణనకు నడుస్తున్న సూర్యులు

రెప్పపాటు కరెంటు పోనేపోదుఈ రోజు
పల్లెల్లో పట్నంలో నిరంతరం మీనిఘాలు
డి ఈ ల ఎడి ల ఎ ఈ ల సహకరం
విద్యుత్ రంగంలో మీసేవలు అమోఘం

వానొచ్చివరదొచ్చి వడగాల్పులు ఎక్కువై
పేసు టు పేసయ్యి ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోతే
ప్రజల ఫిర్యాదులు అర్ధరాత్రి బాదలు
ప్రాణాలు లెక్కచేయక పరిగెత్తే కార్మికులు

మీ శ్రమలు వెయ్యిరెట్లు కావాలి సహకరం
కష్టానికి తగ్గ ఫలం దక్కినప్పుడు సంతోషం
మీ విలువలు ఎవరెష్టు మీరే మా ఫెవరెటు
దశాబ్దాల సంబరాలు మీకు మా వందనాలు

జై తెలంగాణ ఇకలేదు హైరానా
విద్యుత్తు ఖజానా ఇది ధనిక తెలంగాణ

విద్యుత్తు రంగ నిపుణులకు సిబ్బందికి తెలంగాణ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలుపుతూ




మీ .వాకిటి రామ్ రెడ్డిలి ( కవిరచయిత )
మానస టూల్ టెక ( అధినేత )
ఐడీఏ కూకట్ పల్లి

## దరఖాస్తు చేయండి

నవతెలంగాణ-కల్చరల్

కవితా రచనలో ప్రావీణ్యం ఉందా లేదా పాటలు పాడటం లో ప్రతిభ వుందా .. . మహిళలు 18 నుండి 45 వత్సరాల మధ్య వయస్సు వారైతే వైస్ మెన్ ఆఫ్ సికింద్రాబాద్ వారు పోటీలకు ఆహ్వానిస్తున్నారు. కవితలలో గాని పాటలు పాడటం లోగాని మీకు ప్రతిభ ఉంటే జూన్ 4 లోగా ప్రోగ్రాం చైర్మెన్ వై.ఎస్. ఆర్ మూర్తి కి వాట్స్ అప్ 9849569626 చేయడం ద్వారా దరఖాస్తు చెనుకోవచ్చు. విజేతలకు ఆకర్షణీయ బహుమతులు ఉంటాయని తెలిపారు. ఎట్టి ఎంట్రీ ఫీజు లేదు.



ప్రముఖ సినీ దర్శకుడు, నటుడు సంగీత దర్శకుడు ఎస్. వీ.కృష్ణా రెడ్డిని వంశీ ఇంటర్నేషనల్ అధినేత వంశీ రామ రాజు ప్రముఖ దర్శకుడు రేలంగి నర సింహారావు, నిర్మాత రామ సత్యనారాయణ లు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. -కల్చరల్

# సెక్షన్ 107 అధికారంతో అడిషనల్ డిస్ట్రిక్ మెజిస్ట్రేట్

- **సీపీ సీవీ ఆనంద్ మార్క్.**

(ఇ.రత్నాకర్ )

పోలీస్ శాఖలో అవినీతిని నియంత్రణ, మహిళల భద్రతపై నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. తప్పుచేసిన వారు పోలీసులైనా వదలడం లేదు. విచారణ చేపట్టి మరీ కఠిన చర్యలు అమలు చేస్తున్నారు. బాధితులకు న్యాయం చేసేందుకు కొద్ది నెలల క్రితం సెక్షన్ 107 అధికారంతో అడిషనల్ డిస్ట్రిక్ మెజిస్ట్రేట్ (ఎగ్జిక్యూటీవ్) హెూదాలో న్యాయమూర్తిగా విచారణ చేశారు. ఇదిలావుండగా కరుడుగట్టిన నేరస్తుల్లో సైతం మార్పు తీసుకుని రావచ్చనే నమ్మే సీపీ గతేడా ది పలువురు రౌటీషీటర్లపై ఉన్న రౌడీ షీట్‌లను సైతం ఎత్తేశారు. 10ఏండ్లలో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా సత్‌ప్రవర్తన కలిగిన వారి లిస్ట్‌ను తయారు చేయించి మేళా నిర్వహించారు. పలువురు రౌడీ షీటర్లపై కేసులు ఎత్తివేయడంతో పలువురు పాత నేరస్తులు, బస్తీ వాసులు సీపీకీ కృతజ్ఞతలు తెలిపారు.

**పోలీసుల సంక్షేమం కోసం**

పోలీస్‌శాఖలో పనిచేస్తున్న వారు 24గంటల పాటు భద్రతా పర్యవేక్షణలో నిమగ్నమవుతారు. దాంతో ఆరోగ్యంపై శ్రద్ధవహించరు. ఈ క్రమంలో సిబ్బంది సంక్షేమ కోసం సీపీ సీవీ ఆనంద్ ప్రత్యేక చర్యలను చేపట్టారు. విధులతోపాటు ప్రతీ ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధవహించే విధంగా 'ఫిట్ క్యాప్'ను ప్రారంభించారు. ఆరోగ్యవంతమైన జీవితానికి ఆహార అలవాట్లలో మార్పుతోపాటు ఫిజికల్ యాక్టివిటీ ఉండాలని ప్రతీ పోలీస్‌స్టేషన్లలో ఫిజికల్ యాక్టివిటీని మెరుగు పర్చారు. ఒక్కసారీ'ఫిట్ క్యాప్ యాప్'ను డౌన్‌లోడ్ చేసుకుంటే అదే మానిటరింగ్ చేస్తుంది. అంతేకాకుండా సిబ్బందిని ఉత్సాహంగా ఉంచేందుకు క్రీడలను సైతం నిర్వహిస్తారు. మహిళా ఉద్యోగులకు చిన్నపిల్లలుంటే వారి కోసం హెడ్‌క్వార్ట్స్‌లో క్రీచ్‌కు శంకుస్థాపన చేశారు. అందులో చిన్నారుల కోసం ఆటవస్తువులు, వైద్య సదుపాయం, స్మార్టు టీవీ, ఇండోర్ గేమ్స్‌తోపాటు అన్ని సదుపాయాలను ఏర్పాటుచేస్తున్నారు.

**డ్రగ్స్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు...**

తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్‌గా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా డ్రగ్స్‌ను క్షేత్రస్థాయిలో నివారించేందుకు సీపీ సీవీ ఆనంద్ ప్రత్యేక చొరవతీసుకున్నారు. 'హైదరాబాద్ నార్కొటెక్



ఎన్‌ఫోర్సుమెంట్ వింగ్'(హెచ్-ఎన్ఇడబ్ల్యూ)తో పాటు హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (హెచ్‌న్యూ) ఏర్పాటు చేశారు. సీపీ దిశానిర్దేశంతో పనిచేస్తున్న నార్కొటెక్ వింగ్ ఎన్నో సవాళ్లను అధిగ మించింది. మంచి ఫలితాలొస్తున్నాయి. పోలీసులకు చిక్కకుండా దేశ, విదేశాల్లో అడ్డా వేసిన డ్రగ్స్ డాన్లను సైతం అరెస్టు చేస్తున్నాం. డ్రగ్స్‌ను ఉక్కుపాదంతో అణిచివేసేందుకు చేపట్టిన గోవా ఆపరేషన్‌తో డ్రగ్ మాఫియాలో భయం పుట్టింది. గతంలో డ్రగ్స్ సప్లయ్ దారులు, కొనుగోలు దారులు మాత్రమే పోలీసులకు చిక్కేవారు. కానీ ఇప్పుడు డ్రగ్స్ డాన్లతోపాటు సప్లయ్ దారులు, కొనుగోలు దారులు చిక్కుతున్నారు. ముంబై, గోవా, రాజాస్థాన్, మహారాష్ట్రా, కర్నాటకతోపాటు తదితర రాష్ట్రాలో తలదాచుకున్న డ్రగ్స్ డాన్ల ఆటకట్టిస్తోంది.

**జూన్ 2 నుంచి ఎఫ్ఐఆర్‌లు**



హైదరాబాద్ జనాభా విపరీతంగా పెరిగింది. 35 ఏండ్ల కింద హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 25 లక్షల మంది జనాభా ఉండేది. ప్రస్తుతం 85 లక్షలకుపైగా పెరిగింది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు హైదరాబాద్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మెరుగు చేయడంతో పాటు శాంతి భద్రతలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. పోలీస్‌స్టేషన్లలో కేసులు సైతం పెరుగు తుండటంతో భారమవుతుంది. సెక్రటేరియట్ కోసం కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశాం. సెక్రటేరియట్ సెక్యూరిటీ కోసం ఇద్దరు ఏసీపీలు, ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు విధుల్లో ఉంటారు. పని ఒత్తిడి ఎక్కువ ఉన్న పోలీస్ స్టేషన్‌లకు 90శాతం మేరకు సిబ్బందిని కేటాయిస్తాం. జూన్ 2 నుంచి కొత్త పోలీస్ స్టేషన్‌లలో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తాం. **- నగర సీపీ సీవీ ఆనంద్.**

# ఆశించిన ప్రగతి లేదు.. రైతులందరు బాగుపడలేదు

- **తెలంగాణ జనసమితి అధ్యక్షులు కోదండరామ్**

నవతెలంగాణ- హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పదేండ్ల ఉత్సవాలను ప్రభుత్వం ఆర్భాటంగా చేపడుతున్నా ఆశించిన ప్రగతి లేదని తెలంగాణ జనసమితి అధ్యక్షులు కోదండరామ్ అన్నారు. నిరుద్యోగం నాలుగింతలు పెరిగిందన్నారు.. రైతుబంధు భూమి ఉన్న రైతులకు కొంత మేలు చేసినా అది మాత్రమే రైతును బాగు చేయలేదన్నారు. 'పోడు, కౌలు రైతులకు మేలు జరగలేదు. ఉత్పత్తి ఖర్చులు పెరిగి రైతులు అప్పులపాలయ్యారు. రైతుబీమా షరతుల కారణంగా పంట నష్టపరిహారం దొరకడం లేదు. మార్కెట్‌లో తరుగు పేరుతో దోపిడీ ఎక్కువైంది. అందరు పోరాడితే సాధించిన తెలంగాణలో అందలం ఎక్కిన అధినేత అక్రమ సంపాదనకు ఎగబడ్డారు.' అని నవతెలంగాణతో ప్రత్యేక ఇంటర్వ్యూ ఇస్తూ చెప్పారు.

**నవతెలంగాణ.** : సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో గతంలో ఎన్నడూ లేనంతగా చేశామని బీఆర్ఎస్ సర్కార్ చెబుతున్నది. దీనిపై మీ అభిప్రాయమేంటి?

**కోదండరాం** : పింఛన్లు, రేషన్ బియ్యం, కళ్యాణలక్ష్మి వంటి పథకాలు అమలు చేస్తున్న మాట వాస్తవం. అయితే ఇవి తప్ప రైతులకు, ప్రజలకు బతుకుదెరువు ఇచ్చేవి లేవు. ఈ పథకాలు బతుకుదెరువు అవకాశాలను పెంచేవి కావు. కమీషన్ వచ్చే అభివృద్ధి పథకాలనే చేపడుతున్నారు.




**నవతెలంగాణ** : రాష్ట్రంలో పరిపాలనా పరిస్థితి ఎలా ఉంది?

**కోదండరాం** : చట్టబద్ధ పాలన లేదు. ప్రభుత్వం ఇష్టారాజ్యంగా అధికారాన్ని చెలాయిస్తున్నది. అధికారాన్ని విచ్చలవిడిగా వాడుకుంటున్నది. నిరసన తెలిపే ప్రతిపక్షాలతో పాటు మీడియాను అణచివేస్తున్నది. భూములు, సెటిల్ మెంట్లకు దిగుతున్నది.

**నవతెలంగాణ** : ఈ పదేండ్ల అనుభవాల రీత్యా ప్రజలకు ఏమి సందేశమిస్తారు?

కోదండరాం : .మనందరి త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కేసీఆర్ అధికారంలోకి వచ్చారు. తెలంగాణ కోసం కొట్లాడినం. మరోసారి తెలంగాణ నిర్మాణం కోసం ప్రజలు కొట్లాడాల్సిన అవసరముంది.



తెలంగాణ ఉద్యమం సమయంలో కోదండరాం (ఫైల్ ఫోటో)

# బాధితులకు అండ... నేరస్తులకు సింహస్వప్నం

- **సీపీ డీఎస్ చౌహాన్ ప్రత్యేక దృష్టిలో నేరాలు తగ్గుముఖం**



రాష్ట్రం సాధించిన తర్వాత 2016 జూన్ నెలలో సైబరాబాద్ మెట్రోపాలిటన్ పోలీసు నుంచి విడిపోయి రాచకొండ కమిషనరేట్‌గా ఏర్పడింది. గతంలో దీనిని సైబరా బాద్ ఈస్ట్ అని పిలిచేవారు. రాచకొండ పట్టణ సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలలో విస్తరించి ఉంది. రాచకొండ పోలీస్ కమిషనరేట్ విస్తీరణంలో చాలా పెద్దది. దాదాపు 5091.48 చ.కి.మీ. జనాభా సుమారు 45 లక్షలుంటుంది. దీని పరిధిలో మల్కాజిగిరి, ఎల్.బి.నగర్, భువనగిరి, మహేశ్వరం డీసీపీ జోన్లున్నాయి. పాత పోలీస్టేషన్లు 43 లుండగా, కొత్త పోలీస్‌స్టేషన్లు 9, మొత్తం 52 పోలీస్‌స్లేషనున్నాయి. బాధితులకు అండగా నిలుస్తున్న సీపీ డీఎస్ చౌహాన్ నేరస్తులకు మాత్రం సింహస్వప్నం. ఎక్కడా న్యాయం దొరకని పక్షంలో బాధితులు, చిన్నారులు, వృద్ధులు లేదా ఎవరైనా సరే తమ గోడును సీపీ దృష్టికి తీసుకెళ్లేందుకు రాచకొండ కమిషనరేట్‌కు వచ్చినట్టు తెలిస్తే చాలు స్వయంగా సీపీ తన ఛాంబర్ నుంచి వారి వద్దకు వెళ్లి విషయం తెలుసుకుంటారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారు....

రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ క్షేత్రస్థాయిలో పోలీస్‌స్టేషన్లను తనిఖీ చేస్తున్నారు. హెూంగార్డులు, కానిస్టేబుళ్ల నుంచి డీసీపీలు, జాయింట్ సీపీలు, అదనపు సీపీలు, అడ్మినిస్ట్రేషన్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అప్రమత్తం చేస్తుంటారు. కరుడుగట్టిన నేరస్తులు, అంతరాష్ట్ర ముఠాలు, భూ కబ్జాదారులు, అక్రమ మానవ రవాణా దారులు, డ్రగ్స్ స్మగ్లర్లు, గంజాయి సరఫరా దారుల ఆగడాలకు ప్రత్యేక ప్రణాళికతో అడ్డుకట్ట వేస్తున్నారు. ప్రత్యేకంగా మహిళల భద్రతపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. విధుల్లో ప్రతిభకనబర్చిన పోలీసులకు రివార్డులు అందిస్తూ ప్రొత్సాహిస్తున్నారు. రాచకొండ పోలీసులు తీసుకుంటున్న చర్యల వల్ల కమిషనరేట్ పరిధిలో వివిధ రకాల నేరాల శాతం తగ్గువఖం పట్టాయి. ఇదిలావుండగా సేఫ్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా సిడిఇడబ్ల్యు కేంద్రాలకు ప్రాధానత్య కల్పించారు. మహిళా సాధికారత, మహిళా రక్షణ, మహిళల భద్రత, గృహహింస/బాహ్య హింస తదితర వేధింపుల నుంచి రక్షణ కల్పించేందుకు కమిషనరేట్ పరిధిలో ఏకకాలంలో 5 సీడిఇడబ్ల్యు కేంద్రాలను ప్రారంభించారు. త్వరలో మరో 2 కేంద్రాలను ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఆన్‌లైన్ ఈవ్ టీజింగ్/వేధింపులను అరికట్టేందుకు సైబర్ స్టాకింగ్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బాధిత బాలికలు, మహిళల భద్రతకు భరోసా ఇవ్వడానికి ఎంతో కృషి చేస్తున్నారు. వృద్ధులు, మహిళలు, బాలికలకు పూర్తి భద్రత కల్పించేదుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎలాంటి భయాందోళనకు గురికాకుండా పౌరులు, బాధితులు నేరుగా పోలీస్‌స్టేషన్లకు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా చర్యలు తీసుకున్నారు.


# తెలుగు సినిమా చరిత్రలో స్వర్ణయుగం

నవతెలంగాణ-కల్చరల్




మూడు దశాబ్దాల కాలం 1945 నుంచి 1975 వరకూ తెలుగు సినిమా చరిత్రలో స్వర్ణయుగం మని ఎందరో మహన టులను సాంకేతిక నిపుణులను భారతీయ సినీ పరిశ్రమకు అందించిందని పలువురు సినీ ప్రముఖులు అభిభాషించారు. రవీంద్రభారతి ప్రధాన వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళా దర్బార్ నిర్వహణ లో ప్రఖ్యాత నటుడు కృష్ణ 80 వ జయంతి ఉత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా ప్రముఖ నిర్మాత కాట్రగడ్డ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ కృష్ణ నిర్మించిన ప్రతి సినిమా కొత్త ఒరవడి కి నాంది అన్నారు. ఆయన సినిమాలు వినోదం తో పాటు సామాజిక ప్రయోజనం మిళితం గా వుంటాయని వివరించారు. నటుడు మురళి మోహన్ మాట్లాడుతూ నిర్మాతల శ్రేయస్సు కోరే నటుడు కృష్ణ అని ఆయన ఓకే రోజు పది కి పైగా సినిమా షూటింగ్ లలో పాల్గొన్న సందర్భాలు ఉన్నాయన్నారు. మరొక నటుడు చంద్ర మోహన్ మాట్లాడుతూ స్నేహశీలి అజాత శత్రువు కృష్ణ ఉత్తమ సంస్కారి అని పేర్కొన్నారు. అనంతరం సంస్థ స్థాపకుడు పొత్తూరి రంగారావు నిర్వహణలో మురళీమోహన్, చంద్రమోహన్ దంపతులు, భాను చందర్, నటి కవిత, ప్రభ తదితరులకు కృష్ణపేరిట సినీ అవార్డులను బహుకరించారు. వంశీ రామరాజు, దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు కార్యక్రమం తొలుత చింతలపటి సురేష్, శారదా సాయి, వీణా రాజ్, రమణ, మాధవి తదితరులు అలనాటి పాటలను హృద్యం గా ఆలపించారు

# దేశాంతరాన తెలుగు స్వరావధానంకు గుర్తింపు



నవతెలంగాణ-కల్చరల్

ప్రముఖ సంగీత స్వరకర్త, గాయకుడు జీ.వీ.ప్రభాకర్ అమెరికా లో పర్యటిస్తున్న సందర్భం గా నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్ ( నాట్స్) అహ్వానం మేరకు న్యూ జెర్సీ లో జరిగిన ఏడో తెలుగు సంబరాలు లో స్వరరాగా ఆవధానం చేసారు. రెండు గంటలకుపైగా జరిగిన కార్యక్రమం లో ప్రభాకర్ తెలుగు సినిమా పాటలో రాగ విశ్లేషణ తో పాటు శాస్త్రీయ సంగీతం లోని మేలుకువలు, పృచ్ఛకుల అడిగిన పలు ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు. డాక్టర్ దావుదపల్లి మధు కన్వీనర్ గా వ్యవహరించగా వేణు ఓరుగంటి అప్రస్తుత ప్రసంగం, కాగా దేవులపల్లి సుధ,రేఖ,అరుణ గరిమెళ్ళ రాధ కాశీనా ధుని, జయ చిక్క,రవి లు ఇతర పృచ్ఛకులు గా పాల్గొన్నారు. నాట్స్ అధ్యక్షుడు బాపయ్య సాహితీ వేదిక అధ్యక్షుడు మధు రాచకల్లు లు ప్రభాకర్ ను సత్కరించారు

## విమానయాన ఇంధనం చౌక



**న్యూఢిల్లీ :** పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను రోజు రోజుకు పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం.. ధనవంతులు ప్రయాణించే విమానయాన ఇంధన ధరలను మాత్రం భారీగా తగ్గిస్తోంది. విమానాలకు ఉపయోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఎటిఎఫ్) ధరలకు 7 శాతం కోత పెడుతూ గురువారం చమురు మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో కిలోలీటర్ ఎటిఎఫ్‌పై రూ.6,632.25 తగ్గించి రూ.89,303గా నిర్ణయించింది. దీంతో వరుసగా నాలుగు నెలల్లోనూ ఈ ఇంధనం ధర తగ్గించినట్లయ్యింది. ఇంతక్రితం మార్చిలో 4 శాతం, ఏప్రిల్‌లో 8.7 శాతం, మేలో 2.45 శాతం చొప్పున ఎటిఎఫ్ ధరలకు బిజెపి ప్రభుత్వం కోత పెట్టింది. ప్రతీ నెల ఒక్కటో తేదిన ఎటిఎఫ్ ధరలను కేంద్రం సమీక్షిస్తుంది. తాజాగా వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్‌పై రూ.83.5 తగ్గించింది. దీంతో ఢిల్లీలో ఆ సిలిండర్ ధర రూ.1,773గా ఉంది. మరోవైపు గృహాల కోసం ఉపయోగించే గ్యాస్ ధరను మాత్రం యథాతథంగా కొనసాగించడం గమనార్హం.

## HCL కన్సర్ట్స్ Rhapsodyమ్యూజిక్ ఫౌండేషన్ కర్నాటక సంగీత కళాన్వేషణ

**నవతెలంగాణ- హైదరాబాద్ :** భారతీయ శాస్త్రీయ సంగీత కళా క్షేత్రములోతర్వాతి తరం ప్రతిభా పాటవాలను, గుర్తించడం, పోషించడం మరియు మద్దతు ఇవ్వడం పట్ల లక్ష్యంగా చేసుకున్న కళావేదిక అయిన HCL కన్సర్ట్స్, Rhapsody మ్యూజిక్ ఫౌండేషన్ సహాయ సహకారాలతో నేడు కర్నాటక సంగీత కళాన్వేషణ యొక్క మూడవ ఎడిషన్‌ని ప్రకటించింది. భారతీయ సంగీత పోటీలలో ఒక రకమైన 'కర్నాటక సంగీత కళాన్వేషణ' 18 నుండి 30 సంవత్సరాల వయో సమూహములోని సీనియర్-స్థాయి కర్నాటక సంగీత కళాకారులను గుర్తించి మరియు వారిని సాధికారపరచడం పట్ల లక్ష్యంగా చేసుకొంది. ఆసక్తి ఉండి పాల్గొనదలచే అభ్యర్థులు గాత్రం, వయొలిన్, వీణ, వేణువు, మరియు సహ-వాయిద్యాల (మృదంగం/కంజీరా/ఘటం/ ఇతరముల) లో తమ ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించవలసిందిగా ఆహ్వానించబడుతున్నారు. ఈ పోటీల మొదటి రౌండు జూన్ 1 వ తేదీ నుండి జూన్ 25 వరకూ తెరవబడి ఉంటుంది. రిజిస్టర్ చేసుకోవడానికి గాను, పాల్గొనే వ్యక్తులు https://www.hclconcerts.com/the-carnatic-questకి లాగాన్ కావచ్చు

## ఫ్యూచర్ జెనరల్లీ నుంచి డిఐవై హెల్త్ పాలసీ

**ముంబయి :** ఫ్యూచర్ జెనరాలి ఇండియా కొత్తగా డిఐవై హెల్త్ పాలసీని ఆవిష్కరించింది. గురువారం ఆ సంస్థ ఎండి, సిఇఒ అనూప్ రౌ వర్చ్యువల్‌గా మీడియాతో మాట్లాడుతూ.. ఈ సరికొత్త పాలసీ ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిందన్నారు. 20 మాడ్యులర్ ఫీచర్లతో దీన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ హెల్త్ పాలసీలో బీమా మొత్తానికి సమగ్ర కవరేజీ, రూ.5 లక్షలు అంతకంటే ఎక్కువ పొందడానికి వీలుందన్నారు. గరిష్టంగా 15 మంది కుటుంబ సభ్యులకు కవరేజీ పొంద వచ్చున్నారు. వినియోగదారులు వారి జీవిత అవసరాలకు అనుగుణంగా అత్యంత ఆవశ్యకమైన ఫీచర్‌లను ఎంచుకోవడానికి వీలుందన్నారు.

## ఏసర్ గూగుల్ టివిల విడుదల

**న్యూఢిల్లీ :** ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ ఏసర్ ద్వారా కొత్త గూగుల్ టివిల శ్రేణిని భారత్‌లో విడుదల చేసినట్లు ఇండ్‌కల్ టెక్నాలజీస్ వెల్లడించింది. ఒఎల్ఇడి డిస్‌ప్లేతో కూడిన ఫ్లాగ్‌షిప్ ఓ సిరీస్, భారీ వూఫర్‌లు ఉన్న 60 వాట్ స్పీకర్ సిస్టమ్‌తో వీటిని ఆవిష్కరించినట్లు తెలిపింది. 55, 65 అంగుళాల వేరియంట్లు సహా 32, 43, 50 అంగుళాల పరిమాణంలోనూ లభిస్తాయని వెల్లడించింది. ఏసర్ నుంచి వచ్చిన ఈ శ్రేణీలో హెచ్‌డిఎంఐ 2.1 పోర్ట్‌లు, యుఎస్‌బి 3.0తో డ్యూయల్-బ్యాండ్ వైఫై, 2-వే బ్లూటూత్ 5.0, డాల్బీ అట్మాస్ తదితర ఫీచర్లున్నట్లు తెలిపింది.

## ఏథర్ ఎనర్జీ నుంచి కొత్త 450ఎస్

**న్యూఢిల్లీ :** ద్విచక్ర విద్యుత్ వాహనాల తయారీ సంస్థ ఏథర్ కొత్తగా మార్కెట్లోకి 450ఎస్ మోడల్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే 450 శ్రేణీలో 450ఎక్స్, ప్రో వేరియంట్లను విక్రయిస్తోంది. తాజా మోడల్ ఏథర్ 450ఎస్ ధరను రూ.1,29,999గా నిర్ణయించింది. ఇది గరిష్టంగా 90 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదని ఆ సంస్థ వెల్లడించింది. అదే విధంగా ఒకసారి ఫుల్ ఛార్జ్‌తో 115 కిలోమీటర్లకు ప్రయాణించవచ్చని పేర్కొంది. అయితే ఇది ఎప్పటి నుంచి మార్కెట్‌లో లభ్యం అయ్యేది ఆ సంస్థ ప్రకటించలేదు.

## నికాన్ 'జడ్8' ప్రదర్శన




**హైదరాబాద్ :** ఇమేజింగ్ టెక్నాలజీ అగ్రగామి సంస్థ నికాన్ ఇండియా తమ సరికొత్త మిర్రర్‌లెస్ ఇమేజింగ్ మాస్టర్ పీస్ నికాన్ జడ్8ను ప్రదర్శించింది. గురువారం హైదరాబాద్‌లో దీన్ని ఆ కంపెనీ ఎండి సజ్జన్ కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇమేజింగ్ ల్యాండ్‌స్కేప్‌ను ఒక మెట్టు పైకి తీసుకెళ్లేలా ఇది రూపొందించబడిందన్నారు. దీని ధరను రూ.3.44 లక్షలుగా నిర్ణయించామన్నారు. ఇది హై స్పీడ్ ఫ్రేమ్ క్యాప్చర్‌లో ప్రతిబింబిస్తుందన్నారు. 12 బిట్ అంతర్గత 8కె వీడియో రికార్డింగ్, 120ఎఫ్‌పిఎస్ వరకు బర్స్ట్ స్పీడ్, అత్యంత అధునాతన ఆటో ఫోకస్ సిస్టమ్ వంటి కీలక ఫీచర్లతో దీన్ని రూపొందించామన్నారు.

## వ్యవసాయ డ్రోన్లలోకి మెఙ్లానిక్ క్లౌడ్

**హైదరాబాద్ :** నగర కేంద్రంగా పని చేస్తోన్న మెఙ్లానిక్ క్లౌడ్ కొత్తగా వ్యవసాయం, సరకు రవాణా సేవలకు ఉపయోగపడే డ్రోన్లను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. వ్యవసాయంలో క్రిమిసంహారకాలను పిచికారీ చేసేందుకు వీలుగా డ్రోన్లనూ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. సరకులను చేరవేసే డ్రోన్లు 2-100 కిలోల బరువును మోస్తాయని ఆ సంస్థ సిఇఒ సుధీర్ రెడ్డి తుమ్మ వెల్లడించారు. ఇవి 5-60 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తాయన్నారు.. తమ డ్రోన్ల ధరలు రూ.4-50 లక్షల శ్రేణిలో ఉంటాయన్నారు. 2022-23లో 37.23 శాతం వృద్ధితో రూ.387.50 కోట్ల రెవెన్యూ సాధించినట్లు తెలిపారు. ఇదే సమయంలో లాభాలు 151.61 శాతం పెరిగి రూ.74.10 కోట్లుగా నమోదయ్యాయన్నారు.

## ప్యాక్లు సబ్స్క్రిప్షన్లో 102శాతం వృద్ధిని సాధించిన భారతీ ఎయిర్ టెల్

**నవతెలంగాణ-హైదరాబాద్:** భారతదేశంలోని ప్రముఖ టెలికమ్యూనికేషన్స్ సర్వీస్ ప్రొవైడర్లలో ఒక టైన భారతీ ఎయిర్టెల్, గత ఏడాదితో పోలిస్తే హైదరాబాద్ నుంచి విదేశాలకు వెళ్లే వినియోగదారుల ప్యాక్లు సబ్స్క్రిప్షన్లో 102శాతం వృద్ధిని సాధించింది. చివరి క్షణంలో రద్దీని తప్పిస్తూ, సేవలను విస్తరించేందుకు హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం డిపార్చర్ టెర్మినల్ ఎయిర్ టెల్ తన రోమింగ్ కియోస్క్ ను ఏర్పాటు చేసింది. ఈసందర్భంగా భారతీ ఎయిర్టెల్ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ సీఈఓ శివన్ భార్గవ మాట్లాడుతూ.ఎయిర్టెల్లో తమ వినియోగదారుల అనుభవాన్ని మెరుగు పరచేందుకు తాము నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. తమ కొత్త అంతర్జాతీయ రోమింగ్ ప్లాన్లు మరోసారి వినియోగదారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడంపై దృష్టి సారించాయన్నారు. విదేశాలకు వెళ్లేటప్పుడు నమ్మకమైన కనెక్టివిటీ ఈ రోజుల్లో పూర్తిగా అవసరమన్నారు. తాము అందిస్తున్న ప్రముఖ రోమింగ్ ప్లాన్లు చాలా సరసమైనవన్నారు. తమ వినియోగదారులు ఎక్కడ ఉన్నా, వారి సిమ్ కార్డు లేదా నంబర్లను మార్చే ఇబ్బంది లేకుండా అన్ని సమయాల్లో తమ వారితో అనుసంధానమై ఉండేలా చూస్తుందన్నారు.

# ఆరోగ్య సంరక్షణపై భారతీయుల ఖర్చు




### హర్యానాలో అధికం

- జాతీయ సగటు కంటే 2.4 రెట్లు ఎక్కువ
- అసోంలో అత్యల్పం
- మొత్తం వ్యయంలో పట్టణాల వాటా 42 శాతం
- గ్రామీణ ప్రాంతాల వాటా 57 శాతం
- సీఎంఐఈ-సీపీహెచ్ఎస్ సమాచారం

**న్యూఢిల్లీ :** దేశంలో ప్రజల ఆరోగ్య సంరక్షణపై మోడీ సర్కారు చిన్నచూపు చూస్తున్నది. ప్రజలకు అవసరమయ్యే వైద్యాన్నీ ప్రజలకు క్షేత్రస్థాయిలో ఉచితంగా అందించలేక పోతున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం కారణంగా ప్రజలు తమ జేబుల నుంచి ఖర్చు చేయాల్సిన పరిస్థితులు దేశంలో ఏర్పడ్డాయి. గతేడాది నవంబర్‌లో భారతీయ కుటుంబాలు ఆరోగ్య సంరక్షణ సంబంధిత వ్యయంపై రూ. 12 వేల కోట్లకు పైగా ఖర్చు చేశాయి. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీకి చెందిన కన్స్యూమర్ పిరమిడ్స్ హౌస్‌హోల్డ్ సర్వే (సీఎంఐఈ-సీపీహెచ్ఎస్) ఆధారంగా అంచనాలు ఈ సమాచారాన్ని వెల్లడిస్తున్నాయి.

ఈ కాలంలో (గతేడాది నంబంబర్) మొత్తం ఆరోగ్య సంరక్షణ సంబంధిత వ్యయంలో పట్టణం భారతదేశం 42.3 శాతం వాటాను కలిగి ఉన్నది. మిగిలిన 57.7 శాతం ఖర్చు గ్రామీణ భారతదేశం నుంచి ఉండటం గమనార్హం. సీఎంఐఈ-సీపీహెచ్ఎస్ 1,78,677 గృహాల నుంచి 8,75,000 మందిని సంప్రదించి సర్వేను నిర్వహించింది. ఈ సర్వేలో కుటుంబాలు మందులు, వైద్యులు, ఆస్పత్రిలో చేరటం, ఆరోగ్య బీమా, వైద్యపరీక్షలు, వైద్య సహాయాలపై చేసిన ఖర్చులు గురించి ఉంటాయి.

**42 శాతం ఖర్చు మందులపై**

ఈ సర్వే సమాచారం ప్రకారం.. ఫిట్‌నెస్ సేవలు, పరిశుభ్రత ఉత్పత్తులు, పార్లర్‌లు, స్పాలతో సహా ఆరోగ్య మెరుగుదల సేవలు.. ఆరోగ్య సంరక్షణ వ్యయంలో అత్యధికంగా 45.5 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఆ తర్వాతి స్థానంలో మందులపై చేసిన ఖర్చు 42.3 శాతంగా ఉన్నది. భారత్‌లో 6.7 శాతం మంది సాధారణ మందులు తీసుకుంటున్నారు. వృద్ధులలో ఈ వాటా అధికం. వైద్యుల, ఫిజియోథెరపిస్టుల ఫీజులు 5.6 శాతం ఉండగా.. ఆరోగ్య బీమా ప్రీమియం మొత్తం ఆరోగ్య సంరక్షణ సంబంధిత వ్యయంలో రెండు శాతం ఉంటుంది.

**సగటు కుటుంబం చేసిన ఖర్చు రూ.3638**

2018 ఆర్థిక సంవత్సరంలో సగటు భారతీయ కుటుంబం ఆరోగ్య సంరక్షణపై రూ. 3,632 లు ఖర్చు చేసింది. 2022 నాటికి ఇది స్వల్పంగా పెరిగి రూ.3,638కి చేరింది. 2018, 2019 ఆర్థిక సంవత్సరాల మధ్య సగటు కుటుంబాలు ఆరోగ్యంపై ఖర్చు చేయటంలో 23.3 శాతం పెరుగుదలను నివేదించాయి. 2022 ఆర్థిక సంవత్సరంలో 16.3 శాతం పెరుగుదల నమోదైంది. కోవిడ్-19 వ్యాధి వ్యాప్తి సమయంలో దేశంలో కఠినమైన లాక్‌డౌన్ కొనసాగుతున్నపుడు 2020 ఏప్రిల్‌లో ఆరోగ్య సంరక్షణ కోసం గృహాలు చేసే మొత్తం ఖర్చు గణనీయంగా తగ్గింది. 2020 ఫిబ్రవరిలో ఆరోగ్య సంరక్షణ వ్యయం రూ. 94 బిలియన్లుగా ఉండగా.. అది అదే ఏడాది ఏప్రిల్‌లో రూ. 43.8 బిలియన్లకు పడిపోవటం గమనార్హం. అలాగే, అదే నెలలో మందులపై దాదాపు 19 శాతం, ఆరోగ్య మెరుగుదల సేవలపై 66.4 శాతం ఖర్చులు తగ్గాయి.

**గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వ్యత్యాసం**

గ్రామీణ ప్రాంతాలలో.. రూ. 8 వేల లోపు నెలవారీ ఆదాయం కలిగిన కుటుంబాలు ఆరోగ్య సంరక్షణ కోసం రూ. 304 వెచ్చించాయి. రూ.80 వేల కంటే ఎక్కువ నెలవారీ ఆదాయం కలిగిన కుటుంబాలు రూ.447 ఖర్చు చేశాయి. ఇక పట్టణ ప్రాంతాలలో ఇది వరుసగా రూ.344, రూ. 1275 గా ఉండటం గమనార్హం.

ఇక రాష్ట్రాలవారీగా చూసుకుంటే.. ఆరోగ్య సంరక్షణ వ్యయంలో వ్యత్యాసం గణనీయంగా ఉన్నది. గతేడాది నవంబర్‌లో హర్యానాలోని కుటుంబాలు సగటున రూ.873 లు ఖర్చు చేశాయి. ఇది జాతీయ సగటు కంటే 2.4 రెట్లు అధికం. అలాగే, ఇతర రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల(యూటీ)తో పోల్చుకున్నా ఇదే ఎక్కువ. ఈశాన్య రాష్ట్రం అసోంలో ఇది మిగత రాష్ట్రాలు, యూటీలతో పోల్చుకుంటే అతి తక్కువ రూ.223గా ఉన్నది. అయితే, ప్రపంచ ప్రమాణాలతో పోల్చుకుంటే మాత్రం భారత్‌లో ఆరోగ్య సంరక్షణపై ప్రభుత్వం చేసే ఖర్చు తక్కువగానే ఉన్నట్టు పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఫలితంగా దేశంలోని ప్రజలు తమ జేబుల నుంచి ఖర్చు చేయటం, ప్రయివేటు ఆస్పత్రులపై ఆధారపడటం వంటి పరిస్థితులు ఏర్పాడ్డాయని నిపుణులు, విశ్లేషకులు వెల్లడించారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం

### అప్రూవర్‌గా మారిన అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రా రెడ్డి

- సిబిఐ స్పెషల్ కోర్టులో ఈడి పిటిషన్

**నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో**

ఢిల్లీ మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ స్కాంలో సౌత్ గ్రూప్ నుంచి కీలక పాత్ర పోశించినట్లు ఆరోపలు ఎదుర్కొంటున్న ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్, అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రా రెడ్డి అప్రూవర్ గా మారారు. ఈ మేరకు గురువారం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడి) అధికారులు రౌస్ అవెన్యూలోని సిబిఐ స్పెషల్ కోర్టులో వెల్లడించారు. ఈ కేసులో ఎమ్మెల్సీ కవిత మాజీ ఆడిటర్ గోరంట్ల బుచ్చిబాబు సైతం ఇదివరకే అప్రూవర్ గా మారారు. దీంతో ఢిల్లీ మద్యం కుంభకోణంలో సౌత్ గ్రూప్ చుట్టూ ఎన్ ఈడి ఉచ్చు మరింత బిగిస్తోంది. హైదరాబాద్ లిక్కర్ వ్యాపారి అరుణ్ రామచంద్ర పిళ్లై ఇచ్చిన వాగ్మూలంతో ముఖ్యంగా బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత తీరుపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఇప్పటి వరకు ఈ కేసులో కవితను సాక్షిగా పేర్కొన్న దర్యాప్తు సంస్థ... ఇటీవల దాఖలు చేసిన 4వ చార్జ్ షీట్ లో కవితతో నిందితులకు ఉన్న సంబంధాలను వెల్లడించింది. కాగా, లిక్కర్ కేసులో ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ కింద గతేడాది నవంబర్ 11న శరత్ చంద్రా రెడ్డి ని ఈడి అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి శరత్ చంద్రా రెడ్డి తీహార్ జైళ్లో ఉన్నారు. ఇటీవల తన భార్య అనారోగ్యం కారణంగా షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ ను మంజూరు చేసింది.

**శరత్ చంద్రా రెడ్డియే కీలకం**

సౌత్ గ్రూప్ నుంచి హవాలా రూపంలో దారిమళ్లించిన రూ. 100 కోట్ల వెనక శరత్ చంద్రా రెడ్డి కీలక పాత్ర పోశించినట్లు కేంద్ర దర్యాప్తు సంస్థలు సిబిఐ, ఈడిలు ఆరోపిస్తున్నాయి. మొత్తం రూ.100 కోట్లలో రూ.64 కోట్లను శరత్ తన భార్య కనికా రెడ్డి సహాయంతో చార్టెడ్ ఫ్లయిట్ ద్వారా గోవా ఎన్నికలకు మళ్లించినట్లు ఈడీ పేర్కొంది. ముఖ్యంగా ఎల్ 1, పలు లిక్కర్ జోన్లను దక్కించుకునేందుకు శరత్ చంద్రా రెడ్డి కంపెనీల నుంచి నిధులు మళ్లించినట్లు ఆరోపిస్తోంది. మల్టీపుల్ బ్యాంక్ అకౌంట్లు, డబ్బుల ట్రాన్స్ క్షన్స్ కోసం కొన్ని కంపెనీలను ఎంగేజ్ చేసినట్లు గత చార్జ్ షీట్లలో ప్రస్తావించింది. అంతే కాకుండా కవితతో కలిసి శరత్ చంద్రా రెడ్డి ఢిల్లీ, హైదరాబాద్ హెూటల్స్ లో జరిగిన సమావేశాల్లో పాల్గొన్నట్లు పేర్కొంది. ఆప్ నేత విజయ్ నాయర్ తో పలు మార్లు ఈ చర్చలు జరిగిన తర్వాతే శరత్ చంద్రా రెడ్డి ట్రాన్స్ క్షన్స్ చేసినట్లు కోర్టుకు తెలిపింది. ఈ స్కాం వివరాలను శరత్ చంద్రా రెడ్డి పాయింట్ టూ పాయింట్ దర్యాప్తు సంస్థలకు వివరిస్తే... ఎమ్మెల్సీ కవితకు కష్టాలు వచ్చే పరిస్థితి ఉంది. కేవలం తాము బినామీని మాత్రమే అని ఇటీవల పిళ్లై ఇచ్చిన స్టేట్మెంట్, కవిత తరపున సౌత్ గ్రూప్ కు ప్రతినిధిగా వ్యవహరించానని బుచ్చిబాబు, గ్రూప్ సభ్యుల ఆదేశాల మేరకే డబ్బుల ట్రాన్స్ క్షన్ చేసినట్లు శరత్ చంద్ర రెడ్డి లు స్టేట్మెంట్లు ఇచ్చారు. అయితే ప్రస్తుతం గోరంట బుచ్చిబాబు, శరత్ చంద్రా రెడ్డిలు అప్రూవర్లుగా మారిన నేపథ్యంలో... అసలు ఈ స్కాంలో సౌత్ గ్రూప్ నుంచి కీలక పాత్ర పోశించిన వారి పేరు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఇందులో శరత్ చంద్రా రెడ్డి, బుచ్చిబాబు, పిళ్లై, అభిషేక్ బోయినపల్లి, ఇతర నిందితుల పాత్ర తేలనుంది.

## న్యూరల్ క్వాంటం ప్రాసెసర్..ఓఎల్ఇడి టీవీని విడుదల చేసిన శామ్‌సంగ్

**నవతెలంగాణ- హైదరాబాద్ :** గత 17 ఏళ్లుగా వరుసగా గ్లోబల్ నంబర్ వన్ టీవీ బ్రాండ్‌గా కొనసాగుతున్న శామ్‌సంగ్, నేడు భారతదేశంలో తన ఓఎల్ఇడి టీవీ శ్రేణిని న్యూరల్ క్వాంటం ప్రాసెసర్ 4కెతో విడుదల చేసినట్లు ప్రకటించింది, ఇది డీప్ బ్లాక్స్, క్లీన్ వైట్స్ మరియు లైఫ్లీ వర్ణాలను అందిస్తుంది. శామ్‌సంగ్ ఓఎల్ఇడి టీవీ శ్రేణిలో అన్ని మోడళ్లు భారతదేశంలోనే తయారవుతున్నాయి. శామ్‌సంగ్ ఓఎల్ఇడి టీవీ శ్రేణి శ్రేణి ఎస్95సి మరియు ఎస్90సి అనే రెండు సిరీస్‌లను కలిగి ఉంటుంది. రెండు సిరీస్‌లు 77-అంగుళాలు, 65-అంగుళాలు మరియు 55-అంగుళాలలో మూడు పరిమాణాలలో రూ.169,990 ధర నుంచి ప్రారంభమవుతాయి. ఓఎల్ఇడి టీవీ శ్రేణి నేటి నుంచి భారతదేశంలోని ప్రముఖ రిటైల్ స్టోర్‌లలో మరియు Samsung.comలో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటుంది.

## అవగాహన కోసం టఫీస్ క్యాంపెయిన్ను ప్రారంభించిన సిప్లా

**నవతెలంగాణ- హైదరాబాద్ :** ఇది ప్రపంచ ఆస్తమా అవగాహన మాసం. ఈ సందర్భంగా ప్రముఖ మెడికేర్ సంస్థ అయినటువంటి సిప్లా... తన సాధారణ పేషెంట్, పబ్లిక్ అవగాహన కార్యక్రమంలో భాగంగా - టఫీస్ ను ప్రారంభించింది. చిన్నారుల్లో, ముఖ్యంగా ఆస్తమాతో ఇబ్బంది పడుతున్న వారిలో శ్వాసకోస సంరక్షణను మెరుగు పరచడంపై మరింత అవగాహనను అందించేందుకు సిద్ధమైంది. ఈసందర్భంగా టఫీస్ క్యాంపెయిన్ ద్వారా చిన్నారుల్లో ఆస్తమా గురించి తెలుసుకోవాల్సిన అవగాహనపై హైదరాబాద్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ అండ్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ హరీష్ రాచూరి మాట్లాడుతూ... చిన్నారుల్లో ఆస్తమా అనేది పిల్లలకు, కుటుంబానికి ఎంతో వేదనను కలిగిస్తుందన్నారు. ఇది దీర్ఘకాలిక వ్యాధి అన్నారు. ఆస్తమాను తగ్గించుకునేందుకు వ్యాధిని నియంత్రణలో పెట్టుకోవాలన్నారు. అలాగే ఇంటెన్సివ్ మేనేజ్ మెంట్ ట్రీట్ మెంట్ కూడా చాలా అవసరమన్నారు. ప్రారంభంలో రోగ నిర్ధారణ, సరైన చికిత్స వ్యాధి తీవ్రతను తగ్గించడంలో సహాయపడుతుందన్నారు. హైదరాబాద్ పీడియాట్రిక్ అలర్జీ అండ్ ఆస్తమా డాక్టర్ స్ఫూర్తి రెడ్డి చిత్త మాట్లాడుతూ... తల్లిదండ్రులు, సంరక్షకులు తమ పిల్లలను ట్రీట్ చేస్తున్న డాక్టరుతో ఎప్పటికప్పుడు మాట్లాడాలన్నారు. వారు చిన్నారులకు అత్యుత్తమ చికిత్సా విధానాన్ని అందిస్తున్నారని, వారికి ఈ విషయంలో అపారమైన పరిజ్ఞానం ఉందని తల్లిదండ్రులు నమ్మాలన్నారు. పిల్లల జీవితాలపై ఉబ్బసం ప్రభావం గురించి అవగాహన పెంచడం, వ్యాధి గురించి అపోహలను తొలగించడం చాలా కీలకమని తెలిపారు.

## కొత్త సెక్యూరిటీ సెంటర్‌ను ప్రారంభించిన వాట్సప్

**నవతెలంగాణ- హైదరాబాద్ :** నేడు, వాట్సప్ కొత్త గ్లోబల్ సెక్యూరిటీ సెంటర్‌ను ప్రారంభిస్తోంది. స్పామర్‌లు మరియు అవాంఛిత పరిచయాల నుంచి తమను తాము రక్షించుకునే విధానాలను మరింత తెలుసుకునేందుకు ఇది వినియోగదారులకు వన్-స్టాప్ షాప్‌గా పనిచేస్తుంది. వినియోగదారులు తమ భద్రతపై నియంత్రణను పొందేందుకు వీలు కల్పించే వివిధ భద్రతా చర్యలు మరియు అంతర్నిర్మిత ఉత్పత్తి లక్షణాలపై అవగాహన కల్పించడానికి వాట్సప్ ఈ పేజీని సృష్టించింది. అలాగే మనం సరళంగా అమలు చేసేందుకు ఉపయోగించే 'తెర వెనుక' సాంకేతికతపై మరింత సమాచారం, నమ్మకమైన, ప్రైవేట్ మరియు సురక్షితమైన సేవను ఇది అందిస్తుంది. ఇంగ్లీష్ మరియు 10 భారతీయ భాషలలో (హిందీ, పంజాబీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, బెంగాలీ, మరాఠీ, ఉర్దూ మరియు గుజరాతీ) సెక్యూరిటీ సెంటర్ సేవలు అందుబాటులో ఉంటాయి. మీరు ఇక్కడ వాట్సప్ భద్రతా కేంద్రాన్ని సందర్శించవచు.
https://www.whatsapp.com/security

# సూడాన్ సంక్షోభానికి పసికందుల బలి

### ఆకలిలో అలమటించి 60 మంది చిన్నారుల మృతి

- ఖార్తూమ్‌లో హృదయవిదారక దృశ్యాలు



**ఖార్తూమ్:** సూడాన్‌లో సైన్యం, పారామిలటరీ బలగాల మధ్య జరుగుతున్న ఆధిపత్యపోరు ప్రజలను కల్లోలంలోకి నెట్టేస్తోంది. రాజధాని నగరమైన ఖార్తూమ్‌లోని ఒక అనాథ శరణాలయానికి సంబంధించి వెలుగులోకి వచ్చిన దృశ్యాలు ఇప్పుడు విశ్వమానవాళిని కంటతడి పెట్టిస్తున్నాయి. పాలు తాగే వయసులో ఉన్న పసి మొగ్గలు పాలు, సరైన ఆహారం, కనీస వైద్యం అందక ఆకలితో అలమటించి అసువులు బాసారు. ఈ ఒక్క అనాథశరణాలయంలోనే ఆరు వారాల్లో దాదాపు 60 మంది పైగా పసిబిడ్డలు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 26 మంది గత రెండు రోజుల్లోనే తనువు చాలించారు. తగిన ఆహారం లభించకపోవడం, జ్వరం చిన్నారుల మరణాలకు కారణంగా తెలుస్తోంది. కొన్ని దృశ్యాల్లో అయితే చంటి బిడ్డలను ఖననం చేసేందుకు తెల్లటి వస్త్రాల్లో చుట్టి ఉంచారు. ఒక గదిలో నేలపైనే పదుల సంఖ్యలో పసి పిల్లలు ఏడుస్తూ కనిపించారు. పాలుకు బదులుగా ఒక మహిళ రెండు జగ్గుల నీరు తీసుకెళ్లి పసి కందులకు తాగించడం హృదయాన్ని ద్రవింపచేస్తోంది. ఈ కథనాల నేపథ్యంలో సూడాన్ పరిస్థితులపై ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవు తుండటంతో యునిసెఫ్, రెడ్‌క్రాస్ సంస్థలు రంగంలోకి దిగాయి. స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థలతో కలిసి అనాథ పిల్లలకు ఆహారం, మందులు, ఇతర అత్యవసరాలను సరఫరా చేస్తున్నాయి. 1.36 కోట్ల మంది చిన్నారులకు మానవతా సాయం అవసరమని యునిసెఫ్ ప్రకటించింది. సూడాన్ ప్రస్తుతం సైన్యం, పారామిలిటరీ బలగాల మధ్య ఆధిపత్య పోరుతో కల్లోలి తంగా మారింది. స్థానికంగా భారీ స్థాయిలో ఘర్షణలు, దాడులు నిత్యకృత్యంగా మారాయి. లక్షలాది మంది ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఇతర ప్రాంతాలకు బతుకుజీవుడా అంటూ వలసలు పోతున్నారు. ఇప్పటివరకు 16.5 లక్షల మంది ప్రజలు స్వస్థలాలను వీడి వలసెళ్లారు. వేలాది మంది దేశాన్ని కూడా వీడి వెళ్లిపోతున్నారు. ఘర్షణ ల కారణంగా ఇప్పటి వరకు 900 మంది చనిపోయి వుంటారని సూడాన్ డాక్టర్స్ సిండికేట్ సంస్థ వెల్లడించింది. వీరిలో 200 మంది చిన్నారులే ఉన్నారు. వాస్తవానికి మృతుల సంఖ్య ఇంకా భారీగానే ఉంటుందని భావిస్తున్నారు.

## రాజస్థాన్‌లో ఉచిత విద్యుత్ అమలు

**జైపూర్:** రాజస్థాన్‌లో ఉచిత విద్యుత్ పథకం గురువారం నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం నెలకు 100 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగానికి ఎలాంటి బిల్లు వసూలు చేయరు. ప్రజలందరికీ ఉపయోగపడే ఈ పథకం గురువారం నుంచి అమల్లోకి వచ్చిందని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. నెలకు 100 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగిస్తే ఒక్క పైసా కూడా వసూలు చేయబోమని సీఎం అశోక్ గెహ్లాట్ వివరించారు. రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి గురువారం నుంచి ప్రజలకు ఉచిత విద్యుత్ ఇస్తామని సంచలన ప్రకటన చేశారు. ఈ ఏడాది డిసెంబరు నెలలో రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలలు జరగనున్నాయి.

# మణిపూర్ ఘర్షణలపై జ్యుడిషియల్ విచారణ

### కేంద్ర హోంమంత్రి అమిత్ షా

- హింసాకాండ కేసులపై సిబిఐ దర్యాప్తు



**ఇంఫాల్ / న్యూఢిల్లీ :** మణిపూర్‌లో కొనసాగుతున్న ఘర్షణలపై హైకోర్టు రిటైర్డ్ ప్రధానన్యాయమూర్తి అధ్యక్షతన జ్యుడిషియల్ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ మేరకు ఇంఫాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇరు గ్రూపులు శాంతి, సంయమనం పాటించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో వదంతులు వ్యాప్తి చెందే వీలుందని, ప్రజలు వాటిని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. మణిపూర్‌లో జరిగిన హింసాకాండను 'ఆదివాసీ జాతుల మధ్య హింస'గా అమిత్ షా పేర్కొన్నారు. హింసాకాండకు దారితీసిన కారణాలు ఏమిటీ? దీనికి బాధ్యులు ఎవరు? అనేది విచారణ కమిషన్ కేంద్ర ప్రభుత్వం తరుపున నివేదిస్తుందని తెలిపారు.

**ఆదివాసీ గ్రూపులకు బెదిరింపులు**

అతివాద సంస్థల కార్యాకలాపాలను రద్దు చేస్తూ కుదుర్చుకున్న సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ (సూ) ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కుకి సాయుధ గ్రూపులను కేంద్ర హోంమంత్రి అమిత్ షా హెచ్చరించారు. 2008లో రెండు ఆదివాసీ కుకి గ్రూపులైన యునైటెడ్ పీపుల్స్ ఫ్రంట్ (యుపిఎఫ్), కుకి నేషనల్ ఆర్గనైజేషన్ (కెఎన్‌ఒ) మధ్య ఈ 'సూ' ఒప్పందం కుదిరింది. కెఎన్‌ఒ అనేది 24 సాయుధ గ్రూపుల ఐక్య వేదిక. ఈ రెండు గ్రూపుల్లో 2200 మంది సాయుధ కేడర్లు ఉన్నారు. 'సూ' ఒప్పందం ప్రకారం ఇరు గ్రూపులకు చెందిన సాయుధులు తమ ఆయుధాలను నిర్దేశిత శిబిరాల్లో అప్పగించాల్సి వుంటుంది. గత మే నెల 3న మొదలైన ఘర్షణల్లో మేయితేయా గ్రూప్స్‌పై కుకి గ్రూపులు ఈ ఆయుధాలను వినియోగించినట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో అమిత్ షా హెచ్చరికలు జారీ చేశారు. 'సూ గ్రూపులను కఠినంగా హెచ్చరిస్తున్నాం. ఒప్పందానికి సంబంధించి ఎటువంటి ఉల్లంఘనలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటాం. ఒప్పంద నిబంధనల అమలుపై నిశితంగా పర్యవేక్షిస్తాం' అని ఆయన చెప్పారు. ఆరాంబాయి తెంగ్గోల్, మేయితేయా లీపున్ వంటి మేయితేయా గ్రూపులు పోలీసు ఆయుధాగారాల నుంచి ఆయుధాలను లూటీ చేసి గిరిజన ప్రజలపై దాడులు చేస్తున్నట్లు కుకి గ్రూపులు ఆరోపిస్తున్నాయి. గత మే నెల 3 తర్వాత సుమారు 1429 ఆయుధాలను లూటీ చేసినట్లు ఆ గ్రూపులు పేర్కొన్నాయి. ఈ ఆయుధాలన్నిటిని పోలీసులకు అప్పగించాలని సాయుధ గ్రూపులను గురువారం నాడు అమిత్ షా కోరారు. ఆయుధాలను అప్పగించకపోతే ఈ నెల 2వ తేదీ శుక్రవారం నుంచే కూంబింగ్ ఆపరేషన్‌ను పోలీసులు చేపడుతారని తెలిపారు. ఆయుధాలున్నవారిపై కఠిన చర్యలు ఉంటాయని షా బెదిరించారు.

**సిబిఐతో దర్యాప్తు**

మణిపూర్‌లో హింసాకాండకు సంబంధించి ఇప్పటి వరకు నమోదైన కేసులన్నింటిలో నుంచి ఐదు కేసులను ఎంపిక చేసుకొని వాటిని ఒకే జనరల్ 'కుట్ర' కేసుగా నమోదు చేసి కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) దర్యాప్తు చేస్తుందని అమిత్ షా తెలిపారు. అలాగే మణిపూర్ గవర్నరు అనుసూయ ఉయికె నేతృత్వంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, పౌర సమాజ గ్రూపులకు చెందిన వారితో ఒక శాంతి కమిటీని కూడా ఏర్పాటు చేస్తామని షా చెప్పారు. వివిధ రక్షణ ఏజెన్సీలకు సంబంధించిన బలగాలు మణిపూర్‌లో శాంతిస్థాపనకు పనిచేస్తున్నాయని, వాటిని అన్నిటిని కలిపి కేంద్ర పోలీసు రిజర్వు బలగాలు (సిఆర్‌పిఎఫ్) రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ కులదీప్ సింగ్ నేతృత్వంలో నడిచేలా ఒకే కమాండ్ కిందకు తక్షణమే తీసుకొస్తామని తెలిపారు. మణిపూర్‌లో హింసాకాండ ప్రారంభమైన తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి భద్రతా సలహాదారుగా కులదీప్ సింగ్ ఇదివరకే నియమితులయ్యారు.

**కోర్టు తీర్పును తప్పుగా అర్థం చేసుకున్నందునే...**

మణిపూర్‌లో గత ఆరేళ్లుగా అశాంతియుత వాతావరణమే నెలకొని ఉందని షా తెలిపారు. ఇటీవల కోర్టు ఇచ్చిన ఒక తీర్పును తప్పుగా అర్థం చేసుకోవడం, ఇతర అనుమానాల కారణంగా ప్రస్తుతం హింసకు దారితీసినట్టుగా ఆయన చెప్పారు. మేయితేయిలను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చేందుకు వీలుగా నాలుగు వారాల్లోగా ప్రతిపాదనలు పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మణిపూర్ హైకోర్టు ఈ ఏడాది మార్చి 27న ఆదేశించింది. ఇప్పటికే షెడూల్డ్ తెగలుగా ఉంటున్న 34 తెగలు హైకోర్టు తీర్పును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. రాష్ట్ర జనాభాలో 34 శాతంగా ఉన్న ఈ 34 తెగలు అత్యధికం కొండప్రాంత జిల్లాల్లోనే ఉంటున్నాయి. ఛురచందాపూర్‌లో మే 3న వీరికి సంఘీభావంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఇక అప్పటి నుంచి మణిపూర్‌లో హింసాకాండ కొనసాగుతూనేవుంది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ కర్ఫ్యూ కొనసాగుతోంది.

**సరిహద్దులో 80 కిలోమీటర్ల వరకు కంచె**

కాగా మణిపూర్ - మయన్మార్ సరిహద్దులో 10 కిలోమీటర్ల వరకు కంచె ఏర్పాటు చేశామని, దీనిని త్వరలోనే 80 కిలోమీటర్ల వరకు పొడిగిస్తామని అమిత్ షా చెప్పారు. మయన్మార్ నుంచి అక్రమ వలసల గురించి విలేకర్లు ప్రశ్నించగా..సరిహద్ద ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు బయోమెట్రిక్, ఐరిస్ స్కాన్, వేలుముద్రలు తీసుకొని నిశితంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. భారత్-మయన్మార్ మధ్య ఫ్రీ మూవ్‌మెంట్ (వీసాలు అవసరం లేకుండా) ఒప్పందం ఉంది. కొండ ప్రాంతాల్లో ఒక వ్యక్తికి రూ.2 వేలు ధరతో హెలికాప్టర్ సర్వీసులు ప్రారంభిస్తామని, రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో ప్రయాణించేందుకు, విమానశ్రయాలకు వెళ్లేందుకు ఈ సర్వీసులు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. అయితే కొండ ప్రాంతాల నుంచి ఇంఫాల్‌లో తమ ప్రాణాలకు రక్షణ ఉండదని, పొరుగు నున్న ఐజ్వాల్, గౌహతికి హెలికాప్టర్ సర్వీసులు నడపాలని కొండ ప్రాంత ఆదివాసీలు డిమాండ్ చేస్తున్నారు. కాగా మణిపూర్ ప్రస్తుత డిజిపి పి డౌంజెల్‌ను తొలగించి ఆయన స్థానంలో సీనియర్ ఐపిఎస్ అధికారి రాజీవ్ సింగ్‌ను డిజిపిగా నియమించారు. డౌంజెల్‌ను ఒఎస్‌డి (హోం)కు బదిలీ చేశారు.